# వెలుతురు

తెలుగు దిన పత్రిక






## బడుగు బలహీన వర్గాల నేత, ఎంపి డాక్టర్ మల్లు రవి పుట్టిన రోజు ను ఘనంగా సన్మానం చేసిన బీసీ, గౌడ సంఘం నాయకులు



**హైదరాబాద్ వెలుతురు జూలై 14:**
నాగర్ కర్నూల్ పార్ల మెంటు సభ్యులు కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్, బడుగు బలహీన వర్గాల నేత, నిరంతరం పేదల అభ్యున్నతి కోసం కృషి చేసే గొప్ప వ్యక్తిత్వం కలిగిన లీడర్,అందరిని సమదృష్టితో చూసే నాయకుడు అన్నా అంటే నేనున్న అంటూ హక్కున చేర్చుకునే అన్న డాక్టర్ మల్లు రవి గారి పుట్టిన రోజు సందర్భంగా ఆయన ఇంటి వద్ద ఘనంగా సన్మానం చేసిన బీసీ కుల సంఘాల రాష్ట్ర కన్వీనర్ బాలగొని బాల్ రాజ్ గౌడ్ బీసీ సమాఖ్య రాష్ట్ర అద్యక్షులు ఎస్ దుర్గయ్య గౌడ్,గౌడ వృత్తి విద్యార్థుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఐలి వెంకన్న గౌడ్,గౌడజనహక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎల్లకట్టే విజయ్ కుమార్ గౌడ్,బీసీ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బైరు శేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలగోని వెంకన్న గౌడ్, సాదిక్ తదితర నాయకులు పాల్గొన్నారు

## కవితపై వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నా

**- ఆమె మండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలి**

**- మండలి చైర్మన్ గుత్తాకు తీన్మార్ మల్లన్న వినతిపత్రం**



**హైదరాబాద్,జూలై14( వెలుతురు):**
బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సమర్థించుకున్నారు. 2017 తెలుగు మహాసభల సందర్భంగా అప్పటి కేసీఆర్ ప్రభుత్వం ఒక పుస్తకం ప్రచురించిందని.. ఆ పుస్తకానికి ముందుమాట రాసింది కేసీఆరేనని గుర్తుచేశారు. ఆ పుస్తకంలో 'మంచం పొత్తు – కంచం పొత్తు' అని ఉంటుందని చెప్పుకొచ్చారు . తెలుగు వ్యాకరణ భాషపై తనకు పట్టు– ఉందని ఉద్ఘాటించారు తీన్మార్ మల్లన్న. ఏ పదాలు వాడాలి, ఏ పదం వాడకూడదనేది తనకు తెలుసునని నొక్కిచెప్పారు. 'కంచం పొత్తు – మంచం పొత్తు' అంటే బీసీల భాషలో వియ్యం పొత్తు అనే అర్థం వస్తోందని గుర్తుచేశారు. వాళ్ల భాషలో 'మంచం పొత్తు' అంటే ఏంటో తనకు తెలియదని విమర్శించారు. సోమవారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని తీన్మార్ మల్లన్న కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. బీసీల ఉద్యమాన్ని ఆపాలనే కవిత కుట్ర చేస్తున్నారని తీన్మార్ మల్లన్న ధ్వజమెత్తారు. దొరసానికి బీసీల భాష ఏం తెలుసని కవితని పరోక్షంగా విమర్శించారు. కవిత, ఆమె ప్రేరేపిత గుండాలు చేసిన అరాచకంపై శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి ఫిర్యాదు చేశానని తెలిపారు. కవిత మండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కవితపై విచారణ చేస్తామని గుత్తా సుఖేందర్‌రెడ్డి తనకు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కవిత బీసీ వాదంపై దాడి చేస్తోందని ఆక్షేపించారు. కవితకి అధికారం పోయినా అహంకారం తగ్గడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా కవిత చిల్లర పనులు మానుకోవాలని హితవు పలికారు. బీసీల రిజర్వేషన్లు తగ్గించింది కేసీఆర్ కాదా అని తీన్మార్ మల్లన్న ప్రశ్నల వర్షం కురిపించారు.

## రామోజీ ఫిల్మ్‌సిటీలో 'శ్రీమద్భాగవతం చిత్రీకరణ

**- ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్**






**హైదరాబాద్, జూలై14(వెలుతురు):**
రామాయణం, మహాభారతం మన జీవితాల్లో భాగమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో 'శ్రీమద్భాగవతం–పార్ట్1' చిత్రీకరణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. సాగర్ పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ దీన్ని రూపొందిస్తోంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో శ్రీమద్భాగవతం చిత్రీకరణ రాష్ట్రానికి గర్వకారణం. రామోజీరావు ఫిల్మ్‌సిటీ–ని అద్భుతంగా నిర్మించారు. నేను యూనివర్సల్ స్టూడియో చూడలేదు. రామోజీ ఫిల్మ్‌సిటీ–.. దేశంలోనే ప్రత్యేకమైన స్టూడియో. ఇది తెలంగాణలో ఉందని చెప్పేందుకు గర్విస్తున్నా. శ్రీమద్భాగవతం సినిమా తీయాలన్న ఆలోచన వచ్చినందుకు మూవీ టీమ్‌ను అభినందిస్తున్నా. నలభయేళ్ల క్రితం రామాయణం సీరియల్ అందరికీ చేరువైంది. కొవిడ్ సమయంలో మళ్లీ ఆ సీరియన్‌ను టెలికాస్ట్ చేస్తే ప్రపంచ రికార్డు సృష్టించింది. 2035లోపు తెలంగాణను 1 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దాలని మేం సంకల్పించాం. 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీగా ఉండేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. దీనికోసం 2047 విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేసుకుంటు–న్నాం. ఇందులో సినీ రంగానికి ప్రత్యేక చాప్టర్ ఉంటు–ంది. నాడు రామానంద్ సాగర్ తీసిన రామాయణం సీరియల్ ఎంత పాపులర్ అయిందో.. 'శ్రీమద్భాగవతం పార్ట్–1' కూడా అంత హిట్ అవ్వాలని కోరుకుంటున్నట్లు రేవంత్‌రెడ్డి అన్నారు.

# కల్లుగీత వృత్తిపైన చేస్తున్న దుష్ప్రచారంలో కుట్ర దాగుంది...

- **దుష్ప్రచార కుట్ర వెనుక దాగివున్న నిజా నిజాలను బట్టబయలు చేయాలి..**
- **సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి...**
- **తెలంగాణ గౌడ కల్లు గీత సంఘాల నేతల డిమాండ్**

**హైదరాబాద్ వెలుతురు జూలై 14:**

గతకొద్ది రోజులుగా కల్లుగీత వృత్తిపైనా జరుగుతున్న దుష్ప్రచారంలో కుట్ర దాగుందని, ఈ దుష్ప్రచార కుట్ర వెనక దాగి ఉన్న నిజానిజాలను బట్టబయలు చేయాలని, సిట్టింగ్ జడ్జి చేత జరిగిన పరిణామాలపై విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని తెలంగాణ గౌడ కల్లు గీత సంఘాల నేతలు డిమాండ్ చేశారు. సోమవారం రోజున హైదరాబాద్ లోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల



నేతలు, హక్కుల పోరాట సమితి నేతలు, ఐక్యవేదిక నేతలు , ఇతర గౌడ సంఘాల బాధ్యులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూకట్ పల్లిలో జరిగిన సంఘటను ఆసరా చేసుకుని మొత్తం గ్రేటర్ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలోని కల్లు దుకాణాలను దౌర్జన్యంగా%ొ%దుర్మార్గంగా మూసివేయాలని పోలీసులు, ఎక్సైజ్ అధికారులు తరచూ ఇబ్బందులు పాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. కల్లుగీతాభివృద్ధిపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఎండగట్టడానికి గౌడ సంఘ నేతలు అంతా ఐక్యంగా ముందు కొనసాగుతామని చెప్పారు. మీడియా సమావేశంలో తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాల్ రాజ్ గౌడ్, గౌడ కల్లుగీత వృత్తిదారుల సంఘం %+ఖఃూ% రాష్ట్ర అధ్యక్షులు అయిలి వెంకన్న గౌడ్, గౌడజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యెలికట్టే విజయ్ కుమార్ గౌడ్, గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల యనారాయణ గౌడ్, గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంగ సదానందం గౌడ్, బీసీ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు సూగూరి దుర్గయ్య గౌడ్, బీసీ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరు శేఖర్, కల్లుగీత వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్ళ శ్రీశైలం గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోద వెంకటేష్ గౌడ్, పోతగాని ఐలన్ గౌడ్, బబ్బూరి బిక్షపతి గౌడ్ ,గ్రేటర్ హైదరాబాద్ గౌడ సంఘం నాయకులు కొత్త నవీన్ గౌడ్, వివిధ కల్లుగీత సొసైటీల అద్యక్షులు పాల్గొన్నారు.



# షోషకాహార తెలంగాణ నిర్మాణమే లక్ష్యం

**- సమిష్టి కృషితోనే పౌష్టిక తెలంగాణ సాధ్యం**

**- అంగన్వాడీ సేవలను మరింత మెరుగు పరుస్తాం**

**- మహిళా శిశు సంక్షేమ శాఖ సమావేశంలో మంత్రి సీతక్క**



**హైదరాబాద్,జులై14( వెలుతురు):**
షోషకాహార తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం మిషన్ మోడ్‌లో పనిచేస్తుందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. శక్తివంతమైన, ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణంలో అందరూ పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. సమిష్టి కృషితోనే పౌష్టిక తెలంగాణ సాధ్య పడుతుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు దేశానికే ఆదర్శంగా తెలంగాణ అంగన్వాడీ కేంద్రాలను తీర్చి దిద్దుతామని వెల్లడించారు. తెలంగాణ రైజింగ్ –2047 డాక్యుమెంట్ కు అనుగుణంగా అంగన్వాడీ సేవలను మరింత మెరుగు పరుస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడి సేవల బలోపేతం, చిన్నారుల్లో పోషకాహార మెరుగుదల, మహిళా స్వయం సహాయక బృందాల భాగస్వామ్యం వంటి అంశాలపై రాష్ట్రస్థాయి సమావేశం బేగంపేటలోని టూరిజం ప్లాజా వేదికగా సోమవారం నాడు ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి మంత్రి సీతక్క అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో పోషకారంపై పనిచేస్తున్న నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్, సీఎఫ్‌టిఆర్ఐ (మైసూర్), ఎయిమ్స్, ఇక్రిసాట్, యూనిసెఫ్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రథం, ఆంధ్ర మహిళా సభ, హర్మన్, బాల రక్షభారతి వంటి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పోషకాహారం అందించడం లో లైన్ డిపార్ట్ మెంట్లు–గా వ్యవహరిస్తున్న పలు సంక్షేమ శాఖలు, సివిల్ స్లపైస్, విద్యా శాఖ, టీజీ ఫుడ్స్, సెర్ప్, ఐ అండ్ పీఆర్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొని తమ విలువైన అభిప్రాయలు తెలియ చేశారు. వారి అభిప్రాయలను, అనుభవాలను, ఆలోచనలను ఆసక్తిగా విన్న మంత్రి సీతక్క వారి సూచనలతో తెలంగాణ పోషకాహార ప్రణాళిక రూపొందిస్తామని ప్రకటించారు. అంగన్వాడీ లబ్ధిదారులకు రోజుకు 200 మిల్లీ లీటర్ల విజయ పాలు, కిశోర బాలికలకు పోషకాలతో కూడిన పల్లీ, తృణ ధాన్య పట్టీలు, వారానికి రెండు సార్లు ఎగ్ బిర్యానీ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..పోషకాహార తెలంగాణ నిర్మాణం దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో భాగస్వామ్య పక్షాలతో సమావేశం నిర్వహించినట్లు– వెల్లడించారు. నిపుణుల అభిప్రాయాలను, అనుభవాల ఆదారంగా పోషణ తెలంగాణ కోసం కార్యాచరణను రూపొందించి, అమలు చేస్తామని తెలిపారు. తెలంగాణ లో అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను వివరించారు. ప్రజా ప్రభుత్వంలో అంగన్వాడీ కేంద్రాల సేవల్లో తీసుకొచ్చిన మార్పులను వివరించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అంగన్వాడీల్లో ఎన్నో పోషకాలున్న కోడిగుడ్డు సరఫరాను నిలిపి వేయగా..తెలంగాణలో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, కౌమార బాలికలకు పోషకాహారం అందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు– చెప్పారు. నిపుణుల సలహ మేరకు అన్ని వయసుల వారికి పౌష్టికాహారం అందించే అంశం పరిశీలనలో ఉందన్నారు. అన్ని రంగాల్లో ముందజలో ఉన్న తెలంగాణలో పోషకార లోపంతో పిల్లలు భాదపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను అధిగమించేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టినట్లు– వెల్లడించారు.పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు– తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు, మహిళా స్వయం సహయక బృందాల సహకారాన్ని తీసుకుంటామన్నారు. అంగన్వాడీలపై తల్లిదండ్రుల్లో నమ్మకాన్ని




పెంచేలా సేవల నాణ్యత పెంచుతున్నామని చెప్పారు. అమ్మ ఒడి నుంచి చిన్నారులు అంగన్వాడి బడి లో చేరేలా ప్రోత్సహించాలని కోరారు. అంగన్వాడీల్లో ఆహారంతో పాటు– అక్షరం, ఆరోగ్యం లభిస్తుందని పేరెంట్స్ కు తెలియ జెప్పాలని సూచించారు. ఇక నిర్మాణ సౌకర్యం లేని ప్రాంతాల్లో మొబైల్ అంగన్వాడీలను ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. నాక్, జె ఎన్‌టీయూ వంటి సంస్థలు మోడల్స్ సిద్ధం చేస్తున్నట్లు– తెలిపారు. హైదరాబాద్ లో వలస కూలీల పిల్లలకు పౌష్టికాహారం అందించేలా మొబైల్ అంగన్వాడీలు నిర్వహిస్తామన్నారు. వారానికి కనీసం రెండు సార్లు అయా ప్రాంతాల్లో పోషకాహారన్ని అందిస్తామని తెలిపారు. ఇక అంగన్వాడీ కేంద్రాలను దత్తత తీసుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ఆసక్తిని తెలిపిన నేపథ్యంలో అవసరమైన ప్రోత్సాహక చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణానికి ఆరోగ్యవంతమైన చిన్నారులే కీలకమన్నారు. అందుకే అంగన్వాడి కేంద్రాల సేవలపై పూర్తి దృష్టి సారించాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. అంగన్వాడి సిబ్బంది స్పష్టమైన లక్ష్యంతో పనిచేస్తే ఫలితాలు మెరుగ్గా వస్తాయని పేర్కొన్నారు. మంత్రి సీతక్క ప్రత్యేకంగా పోషన్ వాటిక కార్యక్రమం కింద నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ ద్వారా ఆరు రకాల కూరగాయల విత్తనాలతో కూడిన సీడ్స్ కిట్‌ను మంత్రి సీతక్క ఆవిష్కరించారు. మొదటి విడతలో 4,500 అంగన్వాడి కేంద్రాలకు ఈ విత్తనాల కిట్లు పంపిణీ చేయనున్నట్లు– పేర్కొన్నారు. వీటిలో పాలకూర, తోటకూర, మెంతికూర, టమాట, వంకాయ, బెండకాయ విత్తనాలు ఉన్నాయి. అంగన్వాడీ కేంద్రాల్లో వీటిని పెంచి లబ్దిదారులకు వండి పెట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంగన్ వాడీ సేవల బలోపేతం కోసం ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి సమావేశంలో మంత్రి సీతక్క తో పాటు– మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ జీ. సృజన, తెలంగాణ ఫుడ్ ఎంపీ చంద్రశేఖర్ రెడ్డి, ఐ అండ్ పీఆర్ అడిషనల్ డైరెక్టర్ డీ ఎస్ జగన్, ఇతర శాఖల ఉన్నతాధికారులు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిదులు పాల్గొన్నారు.

# కృష్ణా, గోదావరి జలాల్లో వాటాకు పట్టు

**- 16న జరిగే సమావేశంపై కసరత్తు**

**హైదరాబాద్,జులై14( వెలుతురు):**
కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకోవాలని, న్యాయపరంగా రావాల్సిన నీటి వాటాల సాధనకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నిర్ణయించారు. కృష్ణాపై తెలంగాణలో ఉన్న ప్రాజెక్టులకు వెంటనే క్లియరెన్స్ ఇవ్వాలని, నీటి కేటాయింపులతో పాటు– ప్రాజెక్టుల నిర్మాణానికి



ఆర్థిక సాయం అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరనున్నారు. కృష్ణాతో పాటు– గోదావరి జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను పరిరక్షించుకోవటంతో పాటు–, ఇంతకాలం జరిగిన అన్యాయానికి శాశ్వతమైన పరిష్కారాలను సాధించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆయన సూచనలతో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర జల వనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్ కు లేఖ రాశారు. ఈనెల 16న ఢిల్లీలో కేంద్ర జల శక్తి మంత్రితో సమావేశమై తెలంగాణ నీటి వాటాల సాధనతో పాటు–, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులు, నీటి కేటాయింపులు, కొత్త ప్రాజెక్టులకు పట్టుబట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు ప్రభుత్వం ఓ ప్రకటన విడుదల చేసింది. 'కృష్ణా నదీ జలాల వినియోగంలో ఇంతకాలం తెలంగాణకు తీరని ద్రోహం జరిగింది. గడిచిన పదేండ్లలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం కృష్ణా జలాల్లో న్యాయపరంగా రావాల్సిన నీటి కోటా సాధించటంలో దారుణంగా విఫలమైంది. తెలంగాణకు 299 టీ–ఎంసీలు మాత్రమే నీటి వాటాకు అంగీకరించి ఏపీకి 512 టీ–ఎంసీలు కట్టబెట్టింది. శ్రీశైలం ఎగువన ఏపీ అక్రమంగా నిర్మించుకున్న ప్రాజెక్టులన్నింటికీ వంత పాడి, కృష్ణా నీళ్లను ఏపీ యధేచ్ఛగా మళ్లించుకుంటే మౌనం వహించింది. ఉమ్మడి రాష్ట్రంలో కృష్ణాపై నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు ఇవ్వకుండా అసంపూర్తిగా వదిలేసింది. అటు– గోదావరిపై తుమ్మిడిహెట్టిపై చేపట్టిన ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్టును రూ.11 వేల కోట్లు– ఖర్చు చేసిన తర్వాత పక్కనబెట్టింది. దానికి బదులు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి రూ. లక్ష కోట్లకు పైగా ప్రజాధనం దుర్వినియోగం చేసిందని ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆహారభద్రతకు ప్రభుత్వం కృషి

**- కొత్త రేషన్ కార్డుల పంపిణీ సిఎం ట్వీట్**

**హైదరాబాద్,జూలై14( వెలుతురు):**
తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సూర్యాపేట జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమైంది. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందించాలని లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకుంది. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర ట్వీట్ చేశారు. సన్నబియయంయం పంపిణీతో తెలంగాణ పల్లెల్లోని రేషన్ షాపుల వద్ద సందడి సంతరించుకుంది. కొత్త రేషన్ కార్డుల కోసంపేదవాడి పదేళ్ల ఎదురు చూపులు నేడు ఫలించబోతున్నాయి. రాష్ట్రంలో 5.61 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు, 3.10 కోట్ల మందికి ఆహార భద్రత, ఒక్కొక్కరికి ఆరు కేజీల ఉచిత సన్నబియ్యం. ఇదీ పేదల సంక్షేమం పట్ల మా వజ్ర సంకల్పం అని పేర్కొన్నారు. అలాగే ఉజ్వల తెలంగాణ భవితే లక్ష్యంగా రాష్ట్ర పునర్ నిర్మాణం కోసం తమ ప్రభుత్వం చేస్తోన్న యజ్ఞం దిగ్విజయం అయ్యేలా ఆశీర్వదించమని ఉజ్జయిని మహంకాళిని మనసారా కోరుకున్నంట్లు మరో ట్వీట్‌లో సీఎం పేర్కొన్నారు.

# వెలుతురు

తెలుగు దిన పత్రిక



## పీఎం విశ్వకర్మ విశ్వకర్మ యువజన కింద ధ్రువీకరణ పత్రాల పంపిణీ

**ఆదిలాబాద్ వెలుతురు జూలై 14:**
ప్రధానమంత్రి విశ్వకర్మ వృత్తి నైపుణ్యం పొందిన వారికి సోమవారం రోజున ఆదిలాబాద్ లో ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమాజంలో ఉన్న

## తెలంగాణ హైకోర్టు సిజెగా జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్

- కొలీజియ సిఫార్సులతో రాష్ట్రపతి ముర్ము ఉత్తర్వులు



**న్యూఢిల్లీ,జులై14( వెలుతురు):**
తెలంగాణ రాష్ట్ర హైకోర్టుకు కొత్త ప్రధాన న్యాయమూర్తిని కేంద్ర ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం త్రిపుర హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా సేవలందిస్తున్న జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్‌ను తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేశారు. కొలిజియం

## విద్వేష పూరిత ప్రసంగాల కట్టడికి చర్యలు

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీం ఆదేశం



**న్యూఢిల్లీ,జులై14( వెలుతురు):**
విద్వేషపూరిత ప్రసంగాల కట్టడికి తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. భావ ప్రకటనా స్వేచ్ఛకు భంగం వాటిల్లకుండా చూడాలని కూడా స్పష్టం చేసింది. భావ ప్రకటనా స్వేచ్ఛకు భంగం






# పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు

**నల్గొండ,జులై14( వెలుతురు):**
బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వ లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. పేదవాడికి సన్న బియ్యం ఇచ్చి.. గుక్కెడు ముద్ద పెట్టాలని ఆలోచన సైతం గత ప్రభుత్వంలోని పెద్దలు చేయలేదని మండిపడ్డారు. సోమవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. అలాగే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆయన.. రూ. 34. 20 కోట్ల విలువైన పనులు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాతో కాంగ్రెస్ పార్టీకి విడదీయరాని బంధం ఉందని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి అన్నారు. రేషన్ కార్డు పేదవాడి ఆత్మగౌరవం గుర్తింపు అన్నారు. ఆకలి తీర్చే ఆయుధమని తెలిపారు. తెలంగాణలో మొత్తం 95. 56 లక్షల మంది తెలంగాణలో కొత్తగా 3. 58 లక్షల రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నట్లు- వివరించారు. కొత్త రేషన్ కార్డుల ద్వారా 11.3 లక్షల మందికి లబ్ధి చేకూరతుందన్నారు. రేషన్ కార్డులు అందుకున్నారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి విపులీకరించారు. నల్గొండ చరిత్రే.. తెలంగాణ చరిత్ర అని కొనియాడారు. జిల్లా అభివృద్ధి అంతా కాంగ్రెస్ హయాంలోనే జరిగిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో రేషన్ షాపులు తెరవలేదని.. బెల్ట్ షాపులు తెరిచారంటూ వ్యంగ్యంగా అన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తుంటే.. ఓర్వ లేక తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయంటూ మండిపడ్డారు. రైతు పండించిన పంటను కొనుగోలు చేస్తున్నామని.. రైతుకు బోనస్ సైతం ఇస్తున్నామని చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టుల వల్లే నేడు నల్గొండ జిల్లాకు నీళ్లు వస్తున్నాయని గుర్తు చేశారు. పోరాట యోధులను




## ఉమ్మడి మెదక్ జిల్లా పార్టీ స్థంస్థగత పునఃనిర్మాణం పై తుది కసరత్తు

- గ్రామ శాఖ, మండల శాఖ, జిల్లా కార్యవర్గం అనుబంధ సంఘాల నియామకంపై విడివిడిగా సమావేశాలు
- మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పోస్టుల భర్తీ త్వరితగతిన పూర్తి చేయాలి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలి
- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం కల్పించాలి
- ఉమ్మడి మెదక్ జిల్లా నియోజకవర్గాల వారి ముఖ్య నేతల సమీక్షా సమావేశంలో పీసీసీ మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్

## గోవా గవర్నర్‌గా అశోకగజపతి రాజు

- కొత్తగా ముగ్గురు గవర్నర్ల నియామకం
- ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్రపతి ముర్ము
- ముగిసిన హర్యానా గవర్నర్ దత్తాత్రేయ పదవీకాలం



**న్యూఢిల్లీ,జూలై14( వెలుతురు):**
రాష్ట్రపతి ద్రౌపదీముర్ము మూడు రాష్ట్రాలకు నూతన గవర్నర్లను నియమించారు. గోవా గవర్నర్‌గా తెదేపా సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు నియమితులయ్యారు. హరియాణా గవర్నర్‌గా ప్రొఫెసర్ ఆషిమ్‌కుమార్ ఘోష్, లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తాను

## పదవుల కోసం ఎప్పుడూ వెంపర్లాడలేదు

- వచ్చిన పదవిని బాధ్యతగా నిర్వహించా
- గవర్నర్‌గా సిఫార్సు చేయడంపై బాబుకు థ్యాంక్స్
- కేంద్రమాజీమంత్రి అశోక్ గజపతి రాజు

**విజయనగరం,జులై14( వెలుతురు):**
తానెప్పుడూ పదవుల కోసం వెంపర్లాడలేదని తెదేపా సీనియర్ నేత, కేంద్రమాజీ మంత్రి అశోక్ గజపతిరాజు అన్నారు. అయితే ఏ పదవి తీసుకున్నా బాధ్యతగా పనిచేశానని అన్నారు. గవర్నర్‌గా తన పేరును సిఫార్సు చేసిన సిఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. గోవా గవర్నర్‌గా నియమితులైనట్లు వార్తల నేపథ్యంలో ఆయన



## వెన్నాడుతున్న కెసిఆర్ పాలనా వైఫల్యాలు

- ఎపి ప్రాజెక్టులను పట్టించుకోకుండా ఇప్పుడు విమర్శలు
- వ్యవసాయారంగాన్ని అభివృద్ధి చేయడం కాంగ్రెస్ లక్ష్యం
- పాలేర్ రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేసిన భట్టి,పొంగులేటి

**ఖమ్మం,జూలై14( వెలుతురు):**
కేసీఆర్ పాలనలో చేసిన తప్పిదాలకు నేడు తమ ప్రభుత్వం మూల్యం చెల్లిస్తోందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గతంలో శ్రీశైలంపైన ఏపీ ప్రభుత్వం ప్రాజెక్ట్‌లు కడుతుంటే అడ్డుకోకుండా కేసీఆర్ ప్రభుత్వం సహకరించిందని మండిపడ్డారు. ఆనాడు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్‌ల

## అశోకగజపతిరాజుకు చంద్రబాబు శుభాకాంక్షలు

- గవర్నర్‌గా నియమించినందుకు రాష్ట్రపతి, ప్రధానిలకు కృతజ్ఞతలు



## ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం ముఖ్యం

- విభేదాలను వివాదాలుగా మార్చకూడదు
- చైనా విదేశాంగశాఖ మంత్రి వాంగ్ యీతో జైశంకర్ భేటీ



**బీజింగ్,జులై14( వెలుతురు):**
దూరదృష్టితో ఆలోచించి ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని భారత విదేశాంగశాఖ మంత్రి జై శంకర్




## పేర్ని నాని వ్యాఖ్యలు దుర్మార్గం

- రాష్ట్రం కోసం కష్టపడుతున్న బాబును కించపరుస్తారా
- రాష్ట్రాన్ని గంజాయినుంచి విముక్తం చేస్తున్నం
- అరకు కాఫీకి అంతర్జాతీయ ఖ్యాతికి కృషి
- మీడియా సమావేశంలో హోంమంత్రి అనిత వెల్లడి

# జలవివాదంపై కేంద్రం చొరవ

- ఇరు రాష్ట్రాల సిఎంలతో 16న పాటిల్ భేటీ
- చంద్రబాబు,రేవంత్ రెడ్డిలకు ఆహ్వానం
- నేడు ఢిల్లీ వెళ్లనున్న ఎపి సిఎం చంద్రబాబు



**న్యూఢిల్లీ/అమరావతి,జులై14( వెలుతురు):**
ఇరు తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న జల వివాదంపై చర్చకు తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీకి కేంద్రం ఏర్పాట్లు చేసింది. ఈ నెల 16న దిల్లీలో కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం కావాలని కేంద్రం కోరింది. ఈ మేరకు వీరిద్దరిని ఆహ్వానిస్తూ కేంద్ర జల్‌శక్తి శాఖ సర్క్యులర్ విడుదల చేసింది. ఈ భేటీకి హాజరయ్యేందుకు ఇద్దరు సీఎంలకు వీలవుతుందో లేదో తెలపాలని పేర్కొంది. మరోవైపు కృష్ణా, గోదావరి వాటాల సాధనకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. కృష్ణాపై రాష్ట్రంలోని ప్రాజెక్టులకు క్లియరెన్స్ ఇవ్వాలని, నీటి కేటాయింపులు, ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయాలని కేంద్రాన్ని సీఎం కోరనున్నారు. చంద్రబాబు బనకచర్ల ప్రతిపాదనలతో గోదావరి జలాలపై రచ్చ సాగుతోంది. ఈ క్రమంలో కేంద్రం ఈ భేటీ ఏర్పాటుచేయడం గమనార్హం. అయితే రేవంత్ ఢిల్లీ వెళతారా లేదా అన్నది ఇంకా తెలియాల్సి ఉంది. ఇకపోతే ఏపీ సీఎం చంద్రబాబు మంగళవారం దిల్లీ వెళ్లనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆయన అక్కడికి చేరుకోనున్నారు. కేంద్రమంత్రులు అమిత్‌షా, అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్‌తో సమావేశం కానున్నారు. ఈనెల 17న రాత్రి 9 గంటలకు

వెలుతురు ఎడిటోరియల్
https://epaper.velthuru.com

# సంపాదకీయం.. అప్పులు చేసిన వారికి శిక్షలు లేవా ?

గత పాలకుల ధోరణి కారణంగా ..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అప్పులకుప్పగా మారింది. విభజన వల్ల జరిగిందిదే. రెండు కుటుంబాలు బాగు పడ్డాయి. రాష్ట్రాలు మాత్రం నీరసించాయి. ఈ అప్పులకు వడ్డీలు కట్టలేక మళ్లీ మళ్లీ అప్పులు చేస్తున్నారు. అప్పులు చేసి అభివృద్ది చేస్తున్నామని చెప్పిన కెసిఆర్,జగన్ ఇద్దరూ రాష్ట్రాల ను దివాళా తీయించారు. దీనికి కేంద్రంలోని బిజెపి కూడా ఓ కారణం. అప్పులకుప్పగా రాష్ట్రాలు మారుతున్నా చోద్యం చూసిన మోడీ ప్రభుత్వం..ఇప్పుడు నీతి వాక్యాలు పలుకుతోంది. తెలంగాణలో అయితే బిజెపి నేతలకు వేరే పనేమి లేనట్లుగా విమర్శలతో కాలయాపన చేస్తున్నారు. కేంద్రంలో అంతా బ్రహ్మాండంగా చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూ కాలం గడిపేస్తున్నారు. అప్పులు చేయకుండా రాష్ట్రాలను కట్టడి చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారు. ఇలా పాలకులు ఇష్టానుసారం అప్పులు చేసి వెళితే దాని బాధ్యత ఎవరిదన్న చర్చ చేయాలి. జీతాలు సకాలంలో ఇవ్వలేక, అభివృద్ది పనులు చేపట్టలేక, ఉన్నది ఉచితంగా దోచిపెడుతూ తామేదో ఘనకార్యం చేసామనుకుంటున్న కెసిఆర్, జగన్‌లు కళ్లు తెరిపించాలి. అసవరమైతే అందుకు వారిని బాధ్యతులను చేయాలి. చేసిన అప్పులకు శిక్షలు పడేలా చేయాలి. ఇకముందు రాజకీయ పార్టీలు, నేతలు ఇలా బాధ్యతా రహితంగా వ్యవహరించకుండా కట్టడి చేయాలి. ఇప్పటికైనా పథకాల కోసం కొత్తగా డబ్బుల వేట మొదలు పెట్టడం, అప్పులు చేయడం సరైనపని కాదని పాలకులు గుర్తించాలి. ఉన్న అప్పులను తీర్చడమెలా అన్నది పక్కన పెట్టి కొత్త అప్పులు చేయడమెలా అన్నదానిపైనా పాలకులు దృష్టి పెట్టడం దారుణం కాక మరోటి కాదు. పాలన అంటే పంచిపెట్టడం కాదని గుర్తించాలి. నగదు బదిలీలతో ప్రజలను మచ్చిక చేసుకుని ఓటు బ్యాంకు రాజకీయాలు చేసే పద్దతులు ఇకనుంచి పోవాలి. మరీ ముఖ్యంగా దుబారా పథకాలపై సమిక్షించాలి. ఇకపోతే వీరు చేసిన అప్పులకు తోడు మరిన్ని అప్పులు చేస్తున్నారే తప్ప ఉభయ తెలుగు రాష్ట్రాల సిఎంలు పద్దతి మార్చుకోవడం లేదు. వడ్డీలు కట్టలేక పోతున్నామని ఇద్దరు సిఎంలు అంటున్నారే తప్ప ఖర్చులు తగ్గించుకోవడం లేదు. ఏ రకంగా ఆదాయం పెంచుదామా, ఎలా ప్రజల నడ్డి విరుద్దామా అన్న ఆలోచనలే తప్ప..దుబారా పథకాలకు కళ్లెం వేయడం లేదు. సన్నబియ్యం అంటే కిలో రూపాయి బియ్యం, పెన్షన్లలో బోగస్ లబ్దిదారులను ఏరివేసే కార్యక్రమం చేయడం లేదు. ఇకపోతే విభజన వల్ల రెండు తెలుగు రాష్ట్రాలను కోలుకోకుండా చేసిన ఘనత కెసిఆర్, జగన్‌లకే దక్కుతుంది. ఈ ఇద్దరి కారణంగా విభజన లక్ష్యం వెనక్కి పోయింది. ఇద్దరూ గోబెల్స్‌ను మించి అభివృద్ది పేరుతో అతిగా ప్రచారం చేశారు. ఇప్పుడేమో వాటిని మరచిపోయేలా ప్రజల్లో మళ్లీ సానుభూతి పొందేలా ఎదురుదాడి విమర్శలకు దిగుతున్నారు. సిగ్గూ ఎగ్గూ లేకుండా చేస్తున్న విమర్శలు చూస్తే మతిపోతుంది. ఇటు కెటిఆర్, హరీష్ రావు, కవితలు, అటు జగన్ ఆయన పరివారం అబద్దాల మూటలతో ప్రజలను వంచించే పనిలో పడ్డారు. ఎపిలో కనీసం 14.70 లక్షల కోట్లు అప్పుపెట్టి పోయారు జగన్ మహాశయులు. తెలంగాణలో కూడా ఏడులక్షల కోట్లను అప్పుగా పెట్టి పోయారు కెసిఆర్. ఇద్దరూ ఇద్దరే అన్నట్లుగా పాలన సాగించారు. అప్పులనుచి ఇప్పటి కిప్పుడు బయటపడడం సాధ్యం కాదు. రైతుభరోసా విషయంలో ఇప్పుడిప్పుడే తెలంగాణ ప్రభుత్వం సరైన అడుగులు వేస్తోంది. అర్హులకే ఇవ్వడంతో పాటు, గతంలో అప్పనంగా రైతుబంధు సాయం పొందిన వారి జాబితాను సిద్దం చేస్తోంది. దాదాపు 25వేల కోట్లు వృధా అయినట్లు చెబుతున్నారు. ఇలాంటి దుబారాకు సంబంధించి నిక్కచ్చిగా వ్యవహరిం చాల్సిందే. ఎందుకంటే ఆస్తుల మాట ఎలా ఉన్నా ఏటేటా రాష్ట్రాల్లో అప్పుల మూట పెరుగుతోంది. కొత్త కొత్త పథకాలతో ప్రజలకు దోచిపెడుతూ దానకర్ణుడిలా గొప్పలు చేసామని తెలుగు వల్లభులు కెసిఆర్, జగన్‌లు చాటుకున్నారు. చేతికి ఎముక లేదన్నట్లుగా పథకాలతో ఖజానాను ఊడ్చేసారు. ఇదంతా అభివృద్దిగా చూపుతూ..దేశమంతా ఇదే పాటించాలన్న డిమాండ్‌ను పెట్టారు. కిలో రూపాయి బియ్యం పక్కదారి పడుతున్నా.. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, ఎపి సిఎం చంద్రబాబులకు పట్టడం లేదు. ఎన్ని రేషన్ కార్డులు ఉన్నాయి..ఎంతమంది పేదలు ఉన్నారు..ఎంతమంది కిలో బియ్యం వాడుతు న్నారన్నది గమనించడం లేదు. బియ్యం పక్కదారి పట్టి అమ్ముకుంటున్నా పట్టించుకోవడం లేదు. రూపాయికే కిలో బియ్యం అన్నది అర్థం లేని పథకంగా ఇప్పటికే గుర్తించాల్సింది. అయినా దానిని సమిక్షించడం లేదు. ఇలాంటి పథకాలు గుదిబండగా మారుతున్నాయి. ఓ రకంగా చెప్పాలంటే దళారీలకు దందాలు చేసే పథకంగా మారింది. ఉచిత విద్యుత్ కూడా ఇప్పుడు ఆందోళనలకు కారణం అవుతోంది. నిజానికి రైతులకు ఎంత ఉచిత విద్యుత్ అవసరమో లెక్కలేదు. ఎవరికి ఎంత పొలం ఉంది..వారికి ఎంత విద్యుత్ అసవరం.. వారు ఏ పంటలు పండిస్తున్నారో లెక్కలు తీయాలి. ఉచిత విద్యుత్ పొందుతున్న వారిలో ఎందరు పంటలు పండిస్తున్నారు.. ఏ పంటలు పండిస్తున్నారు..అన్న లెక్కలు కూడా లేవు. కొందరు ఇతరత్రా పనులకు ఉచిత విద్యుత్‌ను ఉపయోగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. నిజానికి ఉచిత విద్యుత్‌ను కూడా లెక్కగట్టి ఇవ్వాలి. ఏ పంట పండిస్తారో చూడాలి. ప్రజలు పన్నుల రూపంలో కట్టిన డబ్బులతో విద్యుత్ కొని ఇస్తున్న ప్పుడు దానికి లెక్కా పత్రం ఉండాలి. ప్రజలను ఆదుకోవడం వేరు..ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం పథకాలను అమలు చేయడం వేరన్న పద్దతిలో పాలన సాగాలి. రైతుభరోసా కావచ్చు...ఇతర పథకాలు కావచ్చు..దుబారాను అరికట్టాలి. దూరదృష్టి లేకుండా పథకాల పేరుతో దుబారా చేస్తే నష్టపోయేది రాష్ట్రం.. ప్రజలే అని గుర్తించాలి. ముఖ్యంగా ఉభయ తెలుగు రాష్ట్ర సిఎంలు దీనిపై పాఠాలు నేర్చుకోవాలి. ఇబ్బడి ముబ్బడిగా పోటీపడి కొనసాగించిన ఉచిత పథకాలను రద్దు చేయాలి. రైతుబంధు, రైతు రుణమాఫీలు, ఉచిత గొర్రెల పథకం, దళితబంధు వంటి పథకాల ద్వారా లక్షల కోట్లు దుర్వినియోగం అయ్యాయి. విపక్షాలు కూడా విమర్శలు మాని ఈ పథకాలపై చర్చించి దుబారాను అరికట్టడానికి సహకరించాలి. మంచి సూచనలు ఇవ్వాలి. లేకుంటే వారు కూడా ఇందుకు బాధ్యులు కాగలరు. ఒక్కో పథకంలో ఎంతమంది పేదలు, అందులో అర్హులు ఉన్నారో లెక్కగట్టాలి. ప్రచారార్భాటాలు కాకుండా ప్రజలు తమంతగా తాము బాగు పడ్డామని చెప్పగలిగినప్పుడే సుపరిపాలన అందించిన వారం అవుతాం.ప్రజలకునేరుగా డబ్బులు పందేరం అన్నది వారిని సోమరులను తయారు చేసే ప్రయత్నం మాత్రమే కాగలదు. ఎసి గదుల్లో కూర్చుని నిర్ణయాలు చేయడం..అవి ప్రజలకు చేరుతున్నాయో లేదో గమనించక పోవడం సరికాదు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే విధంగా చేసేందుకు అవసరమైన కఠిన నిర్ణయాలు తీసుకుంటే మంచిది. అంతేగానీ కులాలు,మతాలు పేరుతో విభజించి పథకాలు అమలు చేయడం సరికాదు. బొక్కసం వెక్కిరించేలా చేయడం వల్ల..అప్పులు చేయడం వల్ల భవిష్యత్ తరానికి కోలుకోలేని దెబ్బ తగలగదని గుర్తించాలి.

## తెలంగాణ పట్ల వివక్షను మానండి

**- వినతిపత్రాలపై దృష్టి పెట్టడిం**

**- బిజెపి నేతలకు వేణుగోపాలాచారి సూచన**



**ఆదిలాబాద్,జూలై14( వెలుతురు):** బిజెపి నేతలు ఇక్కడి పాలనపై విమర్శలు మాని కేంద్రం నుంచి సాయం అందించే పనులు చేయాలని కేంద్రమాజీ మంత్రి, కాంగ్రెస్ నేత డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి అన్నారు. రాజకీయాలకు ఇది సమయం కాదని బిజెపి నేతలు గుర్తించాలని అన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పథకాల గురించి వారు పోరాడితే మంచిదని అన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలో దీనిపై దృష్టి పెట్టాలని అన్నారు. కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన నిధులపై స్పష్టమైన హామీని ఇవ్వడం ద్వారా ప్రజల్లో పేరు సంపాదించుకోవాలని అన్నారు. అనేక పథకాలకు సంబంధించి సిఎం రేవంత్ రెడ్డి పలుమార్లు కలసి వినతి పత్రాలు సమర్పించినా వాటిపై చర్యలు లేవన్నారు. ఖాజీపేట రైల్ కోచ్ ఫ్యాక్టరీ,ఐటిఐఆర్ బయ్యారం ఉక్కు తదితర హామీల విషయంలో కేంద్రం మాట తప్పిందని అన్నారు. కేంద్రం నీతి ఆయోగ్ ఏర్పాటు చేసినప్పుడు చేసిన ప్రకటనలకు తాజాగా అనుసరిస్తున్న విధానాలకు పొంతన లేకుండా ఉందన్నారు. ఇప్పటికే సిఎం, మంత్రులు పలుమార్లు ఢిల్లీలో ప్రధానిని, కేంద్రమంత్రులను కలిసి వినతిపత్రాలు ఇచ్చారని అన్నారు. అవన్నీ సాధించాలని సూచించారు. నిధుల విడుదలలో తెలంగాణకు అన్యాయం జరుగుతోందన్నారు. బిజెపి ఎంపిలు కూడా తప్పుదోవ పట్టించడం తగదన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమని వారు గుర్తించాలన్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు సత్వరమే విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్రం తెలంగాణపై చిన్నచూపు చూస్తోందని విమర్శించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులను ఇప్పటికైనా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాలకు కేంద్రం సహకరిస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని సూచించారు.

## పూజలు సక్రమంగా జరిపించడం లేదు

**- రంగంలో భవిష్యవాణి మాతంగి స్వర్ణలత**

**హైదరాబాద్,జూలై14( వెలుతురు):**




సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి బోనాల జాతరలో ప్రధాన ఘట్టమైన రంగం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. ఈ ఏడాది వర్షాలు తప్పకుండా కురుస్తాయని, పాడి పంటలు సమృద్ధిగా పండుతాయని చెప్పారు. రాబోయే రోజుల్లో మహమ్మారి వెంటాడుతుందని, అగ్నిప్రమాదాలు కూడా సంభవిస్తాయని తెలిపారు. జాగ్రత్తగా ఉండాలని భక్తులను హెచ్చరించారు. రాష్ట్రాన్ని, దేశాన్ని కాపాడే భారం తనదని చెప్పారు. బాలబాలికలను మీరు విచ్చలవిడిగా వదిలేస్తున్నారని, కానీ నేను కడుపులో పెట్టుకుని కాచుకుంటున్నాని చెప్పారు. కాలం తీరితే ఎవరు ఏది అనుభవించాలో అది అనుభవిస్తారని, తాను అడ్డురానని పేర్కొన్నారు. 'బోనాల జాతరకు సంతోషంగా సాకలు పోసి బాగా చేశారు. ప్రతీసారి చేసినట్టే ఈ సారి కూడా పొరపాటు చేశారు. ప్రతి సంవత్సరం చెబుతునా.. నా బిడ్డలను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటాను. నా పూజలు అన్ని సక్రమంగా జరిపించాలి. వేల రాసులు నేను రప్పించుకుంటున్న. నాకు రక్తం బలి ఇవ్వడం లేదు. మీరు మాత్రం ఆరగిస్తారు. నాకు మాత్రం ఇవ్వడం లేదు.. నాకు సరిగ్గా పూజలు చెయ్యకపోతే రక్తం కక్కుకొని చస్తారు. నాకు పూజలు సరిగ్గా జరిపించడం లేదు.. అందుకే మరణాలు పెరుగుతున్నాయి. నేను అస్సలు ఆ విషయంలో అడ్డుపడను. నాకు రక్తం బలి కావాలి. నన్ను కొలిచే వారికి నేను ఎప్పుడు తోడుగా నిలబడుతాను. రాబోయే రోజుల్లో మహమ్మారి వస్తుంది. ప్రజలు జాగ్రత్త ఉండాలి. అగ్ని ప్రమాదాలు బాగా జరుగుతాయి. ఈ సంవత్సరం కూడా వర్షాలు బాగా కురుస్తాయి. ఐదు వారాలు పాటు– నాకు పూజలు, సాక పోసి ఆనంద పరచాలి. నాకు రక్తం చూపించండి లేకపోతే అల్లకల్లోలం జరుగుతుంది. నా రూపాన్ని పెట్టడానికి కూడా అడ్డుపడుతున్నారు.' అని మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు.

## ప్రజల్లో ఆదరణ కోల్పోయిన పార్టీలు

**ఆ ఇద్దరినీ ప్రజలు ఆదరించడం కష్టమే**

**హైదరాబాద్,జూలై14( వెలుతురు):**



ప్రజల్లో ఆదరణ కోల్పోతున్నా..ఎదురుదాడి విమర్శలతో పాతకాపులు మళ్లీ బయలుదేరారు. రాష్ట్రాలను అప్పులకుప్పగా మార్చి, కుటుంబ సక్షేమమే ప్రజల సంక్షేమంగా మార్చిన నేతలు మళ్లీ ప్రజల్లో ఆదరణ కోసం నానా తంటాలు పడుతున్నారు. తెలుగు రాష్ట్రాలను ఒకప్పుడు నిరంకుశంగా ఏలిన జగన్, కెటిఆర్‌లు సుద్దులు చెబుతున్నారు. అటు అధికారం లేక, ఇటు విపక్షంగా రాణించలేక, మిగతా విపక్షాలతో కలవలేక విసిరివేయబడ్డ వీరు ఉనికి కోసం నానా తంటాలు పడక తప్పడం లేదు. వీరి చరిత్ర చూస్తే మరోమారు వీరికి ప్రజలు అధికారం కట్టబెడతారన్న నమ్మకం మాత్రం లేదు. జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలనుకుని నానా హడావిడి చేసిన కెసిఆర్ ఇప్పుడు ఒంటరి అయ్యాడనే చెప్పాలి. విపక్ష పార్టీలు కూడా కెసిఆర్‌తో కలవాలని కానీ లేదా కలుపుకోవాలని కూడా కోరుకోవడం లేదు. ఈ కోవలోజగన్ కూడా ఉన్నారు. బిఆర్ఎస్ ఏర్పాటు తరవాత అడపాదడపా మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో మాత్రం కెసిఆర్ కొంత హడావిడి చేశారు. కెసిఆర్ గతంలో కలసి చర్చించిన విపక్ష నేతలంతా ఇప్పుడు కెసిఆర్ వైపు చూడడం లేదు. వారంతా కాంగ్రెస్‌కు దగ్గరగా కూటమిలో ఉన్నారు. అలా కొందరు అధికార బిజెపికి దగ్గరగా కూడా వున్నారు. మొత్తానికి ప్రజలతో పాటు, ఇతర పార్టీలు కూడా కెసిఆ÷–ను, జగన్‌లను దూరం పెట్టారు. నితీశ్ కుమార్ వ్యూహాత్మకంగా బిజెపికి దగ్గరయి ఎన్‌డిఎలో భాగస్వామి అయ్యారు. జగన్, కెసిఆర్‌లను బిజెపి కోవర్టులుగా మిగతా పార్టీల నేతలు భావిస్తున్నారు. అందుకే బిజెపికి వ్యతిరేక కూటమిలో వీరికి స్థానం దక్కడంలేదు. ఈ క్రమంలో జాతీయ పార్టీని ఏర్పాటు చేసి జాతీయ రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషించాలనుకున్న కేసీఆర్ అధికారం పోవడంతో పాటు, ఉన్న నేతలంతా జారుకోవడంతో ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఏకాకి అయ్యారు. కేవలం ఫామ్‌హౌజ్‌కు పరిమితం అయ్యారు. ప్రజల్లోకి వచ్చి పోరాటాలు చేసే ప్రయత్నాలు కూడా చేయడం లేదు. ఆయన బాధ్యతలను ఇప్పుడు కొడుకు కెటిఆర్, అల్లుడు హరీష్, కూతురు కవితలు మోస్తున్నారు. తన నాయకత్వం కోసం దేశమంతా ఎదురుచూస్తోందని తెలంగాణ ప్రజలను నమ్మించే ప్రయత్నాలను గతంలో ముమ్మరం చేసినప్పుడు కూడా కెసిఆర్‌ను ప్రజలు నమ్మలేదు, రైతులు, రైతు నాయకుల పేరిట ఆ మధ్య ఉత్తరాదికి చెందిన కొంతమందిని సొంత ఖర్చులతో రప్పించుకొని అతిథి మర్యాదలు చేసి వారంతా తన నాయకత్వాన్ని కోరుకుంటున్నారని ప్రకటించారు. కాలం చెల్లిన కొందరు నేతలు వచ్చి కెసిఆర్‌ను కలిశారు. ఇప్పుడిదంతా చూస్తుంటే కెసిఆర్ భావి ప్రధాని కాబోతున్నారన్న హడావిడి చేశారు. కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యింది. కర్ణాటకలో కుమారస్వామికి బలం లేదని మొన్నటి ఎన్నికల్లో ప్రజలు తేల్చేశారు. దీంతో ఆయన ఉనికి కోసం బిజెపి పంచన చేరి కేంద్రమంత్రి అయ్యారు. కేసీఆర్ నాయక త్వాన్ని అంగీకరించి ,ఆయన నాయకత్వంలో ప్రతిపక్షాలను ఏకం చేయడానికి జరిగిన ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. కెసిఆర్ దేశానికి ప్రధానమంత్రి ఎందుకు కాకూడదని బిఆర్ఎస్ నేతలు ఊరూరా ప్రచారం చేసి బొకకబోర్లా పడ్డారు. కెసిఆర్ రంగు తెలియడంతో ఎన్నికలకు ముందే కమ్యూనిస్టులు కూడా జారుకున్నారు. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమంటే.. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా జాతీయ స్థాయిలో కూడా కమ్యూనిస్టులు పూర్తిగా బలహీనపడ్డారు. బెంగాల్లో కూడా ఎక్కడా పెద్దగా ప్రభావం లేదు. ఒకప్పుడు కమ్యూనిస్టులకు పెట్టని కోటగా ఉన్న పశ్చిమబెంగాల్లో ఇప్పుడు ఆ పార్టీ ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఈ తొమ్మిదేళ్లలో కేసీఆర్‌కు ఎంతో మంది ఆప్తులను, ఉద్యమనేతలను దూరం పెట్టారు. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీతో పోల్చితే ప్రతిపక్షాలన్నీ ఆర్థికంగా బలహీనంగా ఉన్నాయి.ఉచిత విద్యుత్, ఉచిత మంచినీరు వంటి నినాదాలతో దేశ ప్రజలు అందరినీ తన వైపు తిప్పుకో గలనని కేసీఆర్ నమ్మారు. అందుకే అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అన్న నినాదం లేవనెత్తారు. దేశవ్యాప్తంగా రైతులకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామని తాను చేసిన ప్రకటనకు విశేష స్పందన వచ్చిందని ప్రచారం చేయించుకున్నారు. మొత్తంగా మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో జీరోతో డరౌట్ అయ్యారు. ఇప్పుడు మరోమారు తెలంగాణ సెంటిమెంట్‌తో ప్రజలను నమ్మించ వచ్చని అనుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో సెంటిమెంట్ ఇక ఏ మాత్రం పనికిరాదని కెసిఆర్ గ్రహించలేక పోయారు. కెసిఆర్ పాలనలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు పెద్దగా నేరవేర లేదనే అభిప్రాయం చాలా మందిలో బలపడింది. అందుకే కెసిఆర్‌ను ఓడించారు. ఎపిలోనూ జగన్ స్వయంకృతంతో దెబ్బతిన్నారు. వైకాపా అధినేత, ఎపి మాజీ సిఎం మారోమారు ప్రజలతో మమేకం కావాలని చూస్తున్నారు. రైతులకు పరామర్శల పేరుతో అలజడి సృష్టిస్తున్నారు. ప్రజల ప్రాణాలు పోతున్నా పట్టించుకోవడం లేదు. రాజకీయం చేయడం ద్వారా పబ్బం గడుపుకుని , మళ్లీ ప్రజల్లో సానుభూతి కోసం యత్నిస్తున్నారు. ఈ క్రమంలో తనతో పాటు, పార్టీ నేతలు అనవసర రాద్దాంతం చేస్తూ దుమ్మెత్తి పోయడం అలవాటుగా చేసుకున్నారు. గతంలో పాదయాత్రతో నేనున్నాను...నేను విన్నాను అని నమ్మబలికి నట్టేట ముంచినందుకు ..ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు. మీరు వినలేదని గుర్తించామని ప్రజలు చెప్పారు. పక్కనే ఉన్న అమరావతి రైతులు ఐదేళ్లుగా ఆందోళనలు చేసినా ఏ ఒక్కనాడూ పలకిరించిన పాపాన పోలేదు. రాష్ట్రంలో రాక్షస రాజ్యం నడిపిస్తూ దోపిడీలు చేస్తున్నా మిన్నాకున్నారు. ఈ క్రమంలో అధికారం పోవడంతో జ్ఞానోదయం అయిన జగన్ ఇప్పుడు మళ్లీ ప్రజలకు చేరువ కావాలని చూస్తున్నారు. ప్రజలతో మమేకం అయ్యేందుకు సిద్ధమవుతున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి తర్వాత పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో సమావేశమైన ఆయన పార్టీ ఓటమి సంబంధించి నేతలకు భరోసాను కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలకు మంచి చేశామని, కానీ ఎందుకో ఓడిపోయామంటూ వెల్లడించారు. ప్రజల్లో ఉంటూ ప్రజలకు మంచి చేసే ప్రయత్నం చేయడం ద్వారా మళ్ళీ అధికారాన్ని దక్కించుకుంటామన్న భరోసాను కల్పించారు. ఆ ప్రకాశం, పల్నాడు, చిత్తేరు. పులివెందులలోనూ జగన్ పర్యటించారు. మొన్నటి వరకు తాడేపల్లి చుట్టూ ముళ్ల కంచెలను నిర్మించారు. ఎవరు కూడా చూడడానికి కూడా రాకుండా చేసుకున్నారు. అధికారం పోవడంతో ఇక ప్రజల అవసరం తెలిసి వచ్చినట్లు ఉంది. ప్రతిరోజు ప్రజలను కలిసేందుకు జగన్ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకమైన ఏర్పాట్లను చేయించారు. అదికారంలో ఉండగా వివిధ కేసుల్లో ఇరుక్కున్న వారిని న్యాయపరమైన, ఆర్థిక పరమైన సహకారాన్ని అందించేందుకు అనుగుణంగా చర్యలు తీసుకునేలా హామీ ఇస్తున్నారు. ఈ ఇద్దరూ రాజకీయంగా కోలుకోవడం ఇప్పుడు కష్టమనే చెప్పాలి.

**(ఆధ్యాత్మిక చింతన )**

## పశుపక్ష్యాదులను చూసి నేర్చుకోవాలి !

**తిరుమల,జూలై14( వెలుతురు):**



అన్ని జన్మలకన్నా మానవ జన్మ ఉత్కృష్టమైనదంటారు. మాట్లాడగలగడం వల్లనే అలా అని ఉంటారు. మిగతా జంతుజాలంతో పోలిస్తే మనావుడికి మాట్లాడడం, ఆలోచించడం వంటి ఉన్నత లక్షణాలు ఉన్నాయి. పశు పక్ష్యాదుల్లోనూ ఎన్నో ప్రత్యేకతలున్నాయి. సాటి ప్రాణికి సాయపడటం, ఆపదలో ఆదుకోవడం, అండగా నిలబడటం, ఆసరా కావడం లాంటివి చూడవచ్చు. కొన్ని సమయాల్లో పశుపక్ష్యాదుల్లో జన్మతః వచ్చే లక్షణాలు అరుదైనవిగా చూస్తాం. మనిషితో పోలిస్తే అవి ఎంతగా పరిణతితో ఉంటాయన్నది గమనించవచ్చు. ఒక కాకి మరణిస్తే ఎన్నో కాకులు చుట్టూ చేరతాయి. ఒక చీమ చనిపోతే మరో చీమ మోసుకుపోతుంది. ఒక పక్షి పెట్టిన గుడ్డును మరో పక్షి పొదిగి పిల్లల్ని చేస్తుంది. అలా చేసినందుకు అవి ఏ ప్రతిఫలాన్నీ ఆశించవు. కానీ బుద్ధిజీవి అనిపించుకున్న మానవుడు అలాంటి సేవలు చెయ్యాలంటే ప్రత్యేకంగా అలవాటు చేసుకోవాలి. లేదా ఇతరులెవరైనా ప్రేరణ కలిగించాలి. ఈ రెండూ కాకపోతే ఆ పని చెయ్యడం వల్ల కొంత ప్రతిఫలమైనా ఉండాలి. ఇది ఎంతవరకు సమంజసమో ఎవరికి వారే ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఉత్కృష్టమైంది అనిపించుకున్న మానవజన్మ కలిగినందుకు అందరికీ ఉపయుక్తమై పనులు చెయ్యడానికి శ్రద్ధ చూపాలి. దీన్ని బాధ్యతాయుత ఆధ్యాత్మికత అంటారు. అప్పుడే మన జన్మకు సార్థకత ఉంటుంది. స్వార్థం లేకుండా సమాజం కోసం పాటుపడాలి.

(మొదటి పేజీ తరువాయి..)

## తెలంగాణ హైకోర్టు సిజెగా జస్టిస్ ఆపరేష్ కుమార్ సింగ్

చేసిన సిఫార్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించడంతో ఈ బదిలీ అమలులోకి వచ్చింది. సోమవారం విడుదల చేసిన కేంద్ర నోటిఫికేషన్ ప్రకారం నాలుగు రాష్ట్రాల హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల బదిలీలు జరిగాయి. అందులో భాగంగా త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్‌ను తెలంగాణ హైకోర్టుకు నియమించారు. జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్‌కు ఇది ఒక కీలక బాధ్యత. 2023 ఏప్రిల్ 11న ఆయన త్రిపుర హైకోర్టు సీఎంజేగా నియమితులయ్యారు. ఆయనకు పుట్టిన కోర్టుగా జార్ఖండ్ హైకోర్టు గుర్తింపు ఉంది. న్యాయరంగంలో ఆయనకు ఉన్న అనుభవం, తీర్పుల్లో ఆయన చూపిన నిష్పక్షపాతత, న్యాయశాస్త్రంపై గల లోతైన అవగాహన తెలంగాణ న్యాయవ్యవస్థకు తోడ్పాటు-ను అందించనుందని న్యాయవర్గాలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.

## విద్వేష పూరిత ప్రసంగాల కట్టడికి చర్యలు

కలగకుండా.. విద్వేషపూరిత ప్రసంగాలను నిలువరించే మార్గాలపై సలహాలు, సూచనలు ఇవ్వాలని రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు కోరింది.వాక్ స్వాతంత్ర్య విలువను పౌరులు తెలుసుకోవాలని, ఇలాంటి వ్యవహారాల్లో సంయమనం పాటించాలని అత్యున్నత న్యాయస్థానం సూచించింది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ శర్మిష్ఠా పనోలీపై ఫిర్యాదు చేసిన వజహత్ ఖాన్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీం ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. విద్వేష ప్రసంగాలు చేసే వారికి అవి ఎంత అసభ్యకరంగా, అనుచితంగా ఉంటున్నాయో ఎందుకు అర్థం కావట్లేదని పేర్కొంది. ఇలాంటి వ్యాఖ్యలను షేర్ చేయకుండా కొన్ని కట్టడి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపింది.. ప్రజలు కూడా ఇలాంటి వాటిని షేర్ చేయకుండా సంయమనం పాటించాలని తెలిపింది. మేం ఇక్కడ సెన్సార్‌షిప్ గురించి మాట్లాడట్లేదు. కానీ, ప్రజలు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది. సామాజిక మాధ్యమాల్లో ఈ విభజన ధోరణిని అడ్డుకోవాల్సిందేనని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఇలాంటి కేసుల్లో ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలని ఎవరూ కోరుకోరు. కానీ, భావ ప్రకటనా స్వేచ్ఛపై బాధ్యతాయుత ఆంక్షలు సరైనవే. వాక్ స్వాతంత్ర్యం, భావ వ్యక్తీకరణ విలువలను ప్రజలు అర్థం చేసుకోవాలని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.

## వెన్నాడుతున్న కెసిఆర్ పాలనా వైఫల్యాలు

నిర్మాణానికి వ్యతిరేకంగా పోరాటాలు చేశామని గుర్తుచేశారు. ఆనాడు కేసీఆర్, హరీష్‌రావు, కేటీ-ఆర్ తప్పులు చేసి వాటిని ఇప్పుడు తమపై రుద్దాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని అన్నారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసి కాపాడుకుంటామని భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం, కరెంట్, ప్రాజెక్టులు అని అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయం, రైతులకు అండగా నిలిచిందని చెప్పారు. సోమవారం ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్ నుంచి సాగర్ నీటిని డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విడుదల చేశారు. జిల్లాలో 2.50లక్షల ఎకరాలకు పాలేరు రిజర్వాయర్ నుంచి 1500 క్యూసెక్కుల సాగు నీటిని రెండో జోనుకు మంత్రులు విడుదల చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ఇవాళ సాగర్ రెండో జోన్‌కు సాగునీరు విడుదల చేశామని తెలిపారు.గత కేసీఆర్ ప్రభుత్వ నిర్ణయాలు తెలంగాణ రాష్ట్రానికి భారంగా మారాయని ఆరోపించారు. రైతులు పండించిన పంటకు పెట్టు-బడిగా రైతు భరోసా, రూ.9 వేల కోట్లు-ఇచ్చామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంలో సన్నవడ్లకు బోనస్ ఇచ్చామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేదని భట్టి విక్రమార్కమండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే.. వ్యవసాయం, కరెంటు-, ప్రాజెక్టులు అని అన్నారు. ఎపి ప్రభుత్వం ప్రాజెక్టులు కడుతుంటే..మాజీ సిఎం కెసిఆర్ పట్టించుకోలేదని విమర్శించారు. ఆనాడు తప్పిదాలు చేసిందంటే కెసిఆర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు అని తెలియజేశారు. తప్పులు చేసిన బిఆర్ఎస్ నేతలు ఇప్పుడు తమపై దుష్ప్రచారం చేస్తున్నారని భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టు-కుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉద్ఘాటించారు. 2,55,324 లక్షల ఎకరాలకు సాగునీటిని విడుదల చేశామని తెలిపారు. గత ఏడాది కనీవినీ ఎరుగని వరదల కారణంగా సాగర్ మెయిన్ కెనాల్ పూర్తిగా కొట్టు-కుపోయిందని.. దానిని పునరుద్ధరించామని తెలిపారు. నాగార్జున సాగర్ ఆయకట్టుకు పూర్తి స్థాయిలో సాగునీరు విడుదల చేస్తామని స్పష్టం చేశారు. కృష్ణా బేసిన్‌లో వచ్చే నీటితో మొదటి పంటకు ఎలాంటి ఢోకా లేదని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వరుణ దేవుడి అండ ఉందని.. ఇది శుభసూచకమని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పచేసినా.. తమ ప్రభుత్వంలో రైతులకు అండగా నిలబడ్డామని నొక్కిచెప్పారు. తొమ్మిది రోజుల్లో రూ. 9 వేల కోట్లు అన్నదాతల ఖాతాలో వేశామని స్పష్టం చేశారు. రైతును రాజు చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉద్ఘాటించారు. ప్రస్తుతం 400 క్యూసెక్కుల నీరు విడుదల చేశామని అన్నారు. రాబోయే 5 రోజుల్లో పూర్తిస్థాయి ఆయకట్టుకు నీరువిడుదల చేస్తామని తెలియజేశారు. ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా రైతు పథకాలు అమలు చేస్తున్నామని, రైతుభరోసా రైతులకు ఎకరాలకు రూ.12 వేలు అందించామని, రైతుల ఖాతాల్లో 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు- జమ చేశామని చెప్పారు. సన్న ధాన్యానికి క్వింటాళ్లకు రూ. 500 బోనస్ ఇస్తున్నామని, రాబోయే రోజుల్లో మిగిలిన పంటలకు కూడా బోనస్ ఇస్తామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

## ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం ముఖ్యం

చైనాకు సూచించారు. విభేదాలు ఎప్పుడూ వివాదాలుగా మారకూడదని, అలాగే పోటీ-.. సంఘర్షణగా మారకూడదని జై శంకర్ అన్నారు. చైనా పర్యటనలో ఉన్న ఆయన.. ఆ దేశ విదేశాంగశాఖ మంత్రి వాంగ్ యీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. టియాంజిన్ వేదికగా మంగళవారం నుంచి రెండు రోజుల పాటు జరగనున్న షాంఘై సహకార సంస్థ సదస్సులో కీలక నిర్ణయాలు తీసుకోవాలని, మంచి ఫలితాలు రావాలని కోరుకున్నట్లు చెప్పారు. ఇరుదేశాల విదేశాంగశాఖ మంత్రుల సమావేశంలో జైశంకర్ మాట్లాడుతూ.. భారత్, చైనా మధ్య స్థిరమైన సంబంధాలు ప్రపంచానికే మేలు చేస్తాయని తెలిపారు. మంగళవారం జరగనున్న ఎస్‌సీవో సమావేశంలో ముఖ్యంగా తీవ్రవాదం, వేర్పాటువాదం, ఉగ్రవాదం అనే అంశాలపై చర్చించాల్సిన అవసరం ఉందని జైశంకర్ పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని అణిచివేయాలన్న కృతనిశ్చయంతో భారత్ ఉందని పునరుద్ఘాటించారు. విదేశాంగశాఖ మంత్రిగా ఇరుదేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయాల్సిన బాధ్యత వాంగ్ యీ పైనా ఉందని జైశంకర్ తెలిపారు. నిర్మాణాత్మకమైన, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఎస్‌సీవోలో చర్చలు సాగుతాయని ఆశిస్తున్నట్టు చెప్పారు. అక్టోబర్ 2024లో ఇరుదేశాల నేతల సమావేశం జరిగిన తర్వాత నుంచి ఇరుదేశాల మధ్య సంబంధాలు సానుకూల దిశలో ముందుకు సాగుతున్నాయి. బాధ్యతాయుతంగా మన రెండు దేశాలు దానిని కొనసాగించాలి. ఇటీ-వల కాలంలో పలు అంతర్జాతీయ వేదికల్లో కలిసేందుకు, వ్యూహాత్మక చర్చలు జరిపేందుకు అవకాశం లభించింది. ఇలా క్రమం తప్పకుండా సమావేశాలు ఏర్పాటు- చేసుకొని పరస్పరం చర్చించుకుంటే రెండు దేశాలకూ మేలు జరుగుతుందని భారత్ ఆశిస్తోంది. భారత్, చైనా మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి ఈ ఏడాదితో 75 ఏళ్లు పూర్తవుతుంది. ఐదేళ్ల విరామం తర్వాత ప్రఖ్యాత మానసరోవర్ యాత్ర పునఃప్రారంభమైనందుకు సంతోషంగా ఉంది. ఈ విషయంలో చైనాకు కృతజ్ఞతలు చెబుతున్నాని అన్నారు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ద్వైపాక్షిక సంబంధాల విషయంలో గత 9 నెలల్లో కీలక పురోగతి సాధించాం. సరిహద్దు వెంబడి ఘర్షణ వాతావరణం లేకుండా చర్యలు తీసుకున్నాం. ద్వైపాక్షిక సంబంధాలు సజావుగా సాగుతున్నాయనడానికి ఇదే నిదర్శనం. ఉద్రిక్తతలను తగ్గించడంతో సహా సరిహద్దుకు సంబంధించిన ఇతర అంశాలను పరిష్కరించాల్సిన అవసరం ఉంది. అర్థికంగా రెండు బలమైన దేశాలు కలిసి ముందుకు వెళ్తే.. త్వరితగతిన అభివృద్ధి సాధించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.

## అశోకగజపతిరాజుకు చంద్రబాబు శుభాకాంక్షలు

**అమరావతి,జూలై14( వెలుతురు):**

గోవా గవర్నర్‌గా నియమితులైన తెదేపా సీనియర్ నేత అశోక్ గజపతిరాజుకు ఏపీ సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. గవర్నర్‌గా ఆయన నియామకం ఏపీ ప్రజలకు గర్వకారణమన్నారు. గవర్నర్‌గా అశోక్‌ను నియమించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము , ప్రధాని మోదీకి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. అశోక్‌గజపతి విజయవంతంగా పదవీకాలం పూర్తి చేసుకోవాలని ఆకాంక్షించారు. అలాగే అశోక్ గజపతిరాజుకు మంత్రి లోకేశ్ అభినందనలు తెలిపారు. ఆయనకు ఈ గౌరవాన్ని అందించిన రాష్ట్రపతి, ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు. నిజాయతీ, నిబద్ధతతో గవర్నర్ పదవికి అశోక్ గజపతి వన్నె తెస్తారని విశ్వసిస్తున్నట్లు లోకేశ్ పేర్కొన్నారు. స్పీకర్ అయన్నపాత్రుడు కూడా అశోక్ గజపతికి శుభాకాంక్షలు తెలిపారు. గవర్నర్‌గా తన విధుల నిర్వహణలో అశోక్ గజపతి రాజు విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నానని అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

## ఉమ్మడి మెదక్ జిల్లా పార్టీ స్థంస్థగత పునఃనిర్మాణం పై తుది కసరత్తు

**హైదరాబాద్ వెలుతురు జూలై 14:**

ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం పై గాంధీ భవన్ లో పీసీసీ జిల్లా ఇంచార్జి పొన్నం ప్రభాకర్ కీలక సమావేశం నిర్వహించారు. సమావేశంలో సిద్ధిపేట, సంగారెడ్డి, మెదక్ జిల్లా డీసీసీ అధ్యక్షులు, పార్లమెంట్ ఇంచార్జి లు, నియోజకవర్గ ఇంచార్జీలు, జనరల్ సెక్రెటరీలు, అబ్జర్వర్లతో పాల్గొన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఉన్న 10 అసెంబ్లీ నియోజకవర్గాల ముఖ్య నేతలు ,మండల అధ్యక్షుల రేసులో ఉన్న ఆశావహులు, జిల్లా కార్యవర్గం ఆశావహులు, అనుబంధ సంఘాల ఆశావాహులతో మంత్రి పొన్నం ప్రభాకర్ దిశా నిర్దేశం చేశారు. పార్టీలో కష్టపడిన వారికే పదవులు వస్తాయని తెలిపారు. ముందు నుండి పార్టీలో యాక్టివ్ గా ఉన్న వారికి మండల అధ్యక్షుల రేసులో అవకాశాలు వస్తాయని తెలిపారు. ఎఐసిసి తెలంగాణ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో ఈనెల 15 లోపు సంస్థాగత నిర్మాణం పూర్తి చేసేలా తుది కసరత్తు నిర్వహించారు. అందులో బాగంగా గ్రామ శాఖ అధ్యక్షుల నుండి వార్డు, బ్లాక్ అధ్యక్షులు, మండల శాఖ అధ్యక్షులు,జిల్లా కార్యవర్గం, అనుబంధ సంఘాల



నియామకం పూర్తి చేసేలా ముఖ్య నేతలతో దిశా నిర్దేశం చేశారు. నియోజకవర్గ ఇంచార్జీలు ఇచ్చిన షార్ట్ లిస్ట్ పై కసరత్తు పూర్తి చేసి పీసీసీ , ఎఐసిసి ఇంచార్జి లకు పంపించనున్నారు. మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు నామినేటెడ్ పోస్టులు త్వరలోనే పూర్తి అయ్యేలా కసరత్తు జరుగుతుందని పార్టీ కోసం పని చేసిన వారందరికీ అవకాశాలు వస్తాయని వెల్లడించారు. నామినేటెడ్ పోస్టుల్లో బాగంగా చాలా మండలాల్లో మార్కెట్ కమిటీలు, పట్టణ అభివృద్ధి కమిటీలు, దేవాలయ కమిటీలు, తదితర పెండింగ్లో ఉన్న వాటిపై ఈ నెలాఖరు లోపు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని ప్రతి గ్రామగ్రామాన కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేలా నేతలు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం చారిత్రాత్మకంగా తీసుకున్న నిర్ణయం బీసీ లకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పిందని దీని ద్వారా కొత్త నాయకత్వానికి కూడా అవకాశాలు వస్తాయని వెల్లడించారు. సర్పంచ్, ఎంపీటీసీ , జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల కోసం ఇప్పటి నుండే పని చేయాలని ప్రభుత్వం వచ్చిన 18 నెలల్లోనే ఎన్నో పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వంలో సంక్షేమం ,అభివృద్ధి ముందుకు పోతుందని రైతులకు 2 లక్షల రైతు రుణమాఫీ ,రైతు భరోసా , సన్న బియ్యం పంపిణీ, సన్న వడ్ల కి 500 బోనస్ , కొత్త రేషన్ కార్డులు పంపిణీ ,60 వేల ఉద్యోగాలు భర్తీ ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కి గ్యాస్,ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఆరోగ్య శ్రీ 5-10 లక్షలకు పెంపు ,కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పథకాలు ఇలా ఎన్నో పథకాలు తీసుకొచ్చిందని వీటికి గ్రామాల్లో విస్తృత ప్రచారం కల్పించాలని ఆదేశించారు. కింది స్థాయిలో నేతలు ప్రభుత్వం, పార్టీ సమన్వయం చేసుకొని పని చేస్తేనే పార్టీ బలోపేతం అవుతుందని దిశా నిర్దేశం చేశారు. సమీక్షా సమావేశం లో మూడు జిల్లా డిసిసి అధ్యక్షులు , తుంకుంట నర్సారెడ్ , ఆంజనేయులు గౌడ్,పార్లమెంట్ ఇంచార్జి ఉపాధ్యక్షులు బండి రమేష్ , నవాబ్ ముజాహిద్ ఆలం ఖాన్ ,జనరల్ సెక్రెటరీలు జగదీశ్వర్ గౌడ్ , ధరా సింగ్ , ఉప్పల్ శ్రీనివాస్ గుప్త,నందిమల్ల యాదయ్య, చనగాని దయాకర్ ,అసదుద్దీన్ , అబ్జర్వర్లు మెట్టు సాయి కుమార్ ,పవన్ మల్లాది తదితరులు పాల్గొన్నారు..

# పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు

అందించిన గడ్డ నల్గొండ అని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పిన తమ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. అయితే తమ ప్రభుత్వం రైతు భరోసా ఎగ్గొట్టిందంటూ దుష్ప్రచారం చేశారని ప్రతిపక్షాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ కేవలం తొమ్మిది రోజుల్లోనే రైతులకు రైతు భరోసా నగదు అందించామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని తెలిపారు. 18 నెలల్లో మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రవేశపెట్టి మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి రూ. 6, 500 కోట్లు ఖర్చు అయిందని వివరించారు. తమ ప్రభుత్వం కొలువు తీరి రెండేళ్లు పూర్తయ్యే సరికి 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం.. ఆయన హయాంలోనే కూలేశ్వరం అయ్యిందని ఎద్దేవా చేశారు. కూలేశ్వరం ప్రాజెక్టు దగ్గరే వారిని ఉరి తీసినా తప్పు లేదన్నారు. ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా? అంటూ బీఆర్ఎస్ నేతలకు ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. మూడు అడుగులున్న స్థానిక నేత ఎగిరెగిరి పడుతున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లు అవకాశం ఇచ్చినా తుంగతుర్తికి నీళ్లు ఎందుకు తేలేదంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని సీఎం సూటిగా ప్రశ్నించారు. తుంగతుర్తికి నీరు తేవడమంటే.. గ్లాస్‌లో సోడా పోసినట్లు కాదంటూ బీఆర్ఎస్ నేతకు ఈ సందర్భంగా చురకలంటించారు. దొర ముందు చేతులు కట్టుకుని గ్లాస్‌లో సోడా పోయడమే నీకు తెలుసంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిపై మండిపడ్డారు. సొంత మండలానికి ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీస్‌లే కాదు.. పోలీస్ స్టేషన్ సైతం తెచ్చుకోలేని ఘనత బీఆర్ఎస్ నేతలదంటూ వ్యంగ్యంగా అన్నారు. . నాడు గంజికి లేని మూడు అడుగుల నాయకుడు.. నేడు బెంజి కార్లలో తిరుగు తున్నారంటూ జగదీశ్వర్ రెడ్డిపై వ్యంగ్య బాణాన్ని సీఎం రేవంత్ రెడ్డి సంధించారు. పదేళ్లు అధికారంలో ఉన్నా పేదలకు రేషన్ కార్డు, సన్నబియ్యం ఇవ్వాలనే ఆలోచన బీఆర్ఎస్ నేతలకు రాలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 3.10 కోట్ల మందికి సన్న బియ్యం పంపిణీ చేశామని.. రేషన్ దుకాణాల వద్ద జనాలు బారులు తీరుతున్నారన్నారు. పంటలకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ఇచ్చామని.. వ్యవసాయం దండగ కాదు.. పండగలా చేశామన్నారు. దేశం తలెత్తుకునేలా వరి ధాన్యం ఉత్పత్తి చేస్తున్నామని చెప్పారు. రైతు రాజు అయినప్పుడే ఇందిరమ్మ ఆత్మశాంతిస్తుందని ఆసక్తిక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం సహాయక సంఘాలను పట్టించుకోలేదు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత స్వయం సహాయక సంఘాలకు పెట్రోల్ బంకులు అప్పగించాం. ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, సోలార్ పవర్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. మూడు అగుడుల వ్యక్తి నన్ను అడ్డుకుంటానని అంటున్నాడు. గ్లాసులో సోడా పోసినంత ఈజీ కాదు.. గోదావరి నీళ్లు తేవడం. ఒక్కసారి అడ్డుకుని చూడు, మా దామన్న చూసుకుంటాడని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ తదతరులు పాల్గొన్నారు.

## గోవా గవర్నర్‌గా అశోకగజపతి రాజు

నియమించారు. హర్యానా గవర్నర్‌గా ఉన్న బండారు దత్తాత్రేయ పదవీకాలం ముగియడంతో ఆయన స్థానంలో ప్రొఫెసర్ ఆషిమ్‌కుమార్ ఘోష్ నియమితులయ్యారు. అలాగే తెలుగు రాష్ట్రానికి చెందిన గజపతి రాజు గోవా గవర్నర్‌గా నియమితులు కావడం విశేషం. ఈ మేరకు రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు హరియాణా గవర్నర్‌గా పనిచేసిన బండారు దత్తాత్రేయ పదవీకాలం ముగిసింది. అలాగే మహారాష్ట్ర గవర్నర్‌గా పనిచేసిన విద్యాసాగర్ రావు పదవీకాలం కూడా గతంలోనే ముగిసింది. ఆయనకు మళ్లీ పొడగింపు ఇవ్వలేదు. ఇప్పుడు దత్తాత్రేయకు కూడా పొడగింపు లేదని స్పష్టమయ్యింది. ఇకపోతే విజయనగరం జిల్లా ప్రజలకు, రాష్ట్ర రాజకీయ వర్గాలకు పరిచయం అక్కర్లేని పేరు పూసపాటి అశోక్ గజపతిరాజు. విజయనగర సంస్థానాధీశుల వారసుడే అయినప్పటికీ రాచరికపు పోకడలకు దూరంగా ఉంటూ నిరాడంబర ప్రజానాయకుడిగా అశోకగజపతి రాజు గుర్తింపు పొందారు. నీతి, నిజాయతీలకు నిలువుటద్దంగా నిలిచారు. నమ్మిన సిద్ధాంతాలకు తుది దాకా కట్టుబడే నైజం అశోక్ సొంతం. విజయనగరం మహారాజు అయిన డాక్టర్ పీవీజీ రాజు కుమారుడైన అశోక్ గజపతి రాజు జిల్లా ప్రజలకు రాజుగారిగా చిరపరిచితులు. జిల్లా తెదేపా శ్రేణులు ఆయనను పెద్దాయనగా గౌరవించి ఆ పేరుతోనే సంభోదిస్తుంటాయి. అశోక్ గజపతిరాజు 1951 జూన్ 26న జన్మించారు. గ్వాలియర్‌లోని సింధియా, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, విశాఖలోని ప్రభుత్వ కృష్ణా కళాశాలలో చదువుకున్నారు. పుట్టింది రాజవంశంలోనే అయినా సామ్యవాద భావాలను చిన్నప్పటి నుంచే పుణికి పుచ్చుకున్నారు. విద్యార్థి దశలో కూడా ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నారు. ప్రత్యేకాంధ్ర ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రభుత్వ దమనకాండను నిరసిస్తూ ప్రత్యక్ష రాజకీయ అరంగేట్రానికి తెరతీశారు. జయప్రకాశ్ నారాయణ, జార్జ్ ఫెర్నాండెజ్, చంద్రశేఖర్ వంటి సోషలిస్టు నాయకుల ఉపన్యాసాలకు ఎక్కువగా అశోక్ ప్రభావితమయ్యారు. 1978లో మొట్టమొదటిసారిగా జనతా పార్టీ తరఫున విజయనగరం అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసిన అశోక్ గజపతిరాజు.. 1982లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చేరారు. నాటి నుంచి ఆ పార్టీలో కీలక సభ్యుడిగా కొనసాగారు. ఆ పార్టీ నుంచి ఆరుసార్లు ఎమ్మెల్యేగా.. ఒకసారి ఎంపీగా విజయం సాధించారు. 1983, 1985, 1989, 1994, 1999, 2009లో తెదేపా తరఫున గెలిచారు. 2014లో అదే పార్టీ నుంచి లోక్‌సభకు పోటీ- చేసి జయకేతనం ఎగురవేశారు. 2014లో కేంద్ర ప్రభుత్వంలో పౌరవిమానయానశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం మంజూరు విషయంలో కీలకంగా వ్యవహరించారు. అశోక్ సతీమణి సునీలా గజపతిరాజు విజయనగరం మున్సిపల్ ఛైర్మన్‌గా సేవలందించారు. అశోక్ గజపతిరాజుకు అదితి గజపతిరాజు, విద్యా గజపతిరాజు కుమార్తెలు. అదితి గజపతిరాజు ఇప్పుడు టిడిపి తరఫున ఎమ్మెల్యేగా ఉన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబు హయాంలో ఎక్సైజ్, వాణిజ్య, ఆర్థిక, రెవెన్యూ, శాసనసభా వ్యవహారాల శాఖల మంత్రిగా సేవలందించారు. ప్రస్తుతం తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఆయన కొనసాగుతున్నారు. 2024 ఎన్నికల్లో అశోక్‌గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజు విజయనగరం ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ముక్కుసూటి తనం వల్ల అప్పుడప్పుడూ ఇబ్బందులు ఎదురవుతున్నా ఆయన తన వైఖరిని మార్చుకోలేదు. అశోక్ గజపతిరాజుకు క్రీడలంటే చాలా ఇష్టం. ఒక దఫా ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కూడా పని చేశారు. ఆయన తన పనులను తానే చేసుకోవడానికి ఎక్కువగా ఇష్టపడుతుంటారు. రోజూ ఉదయం తన కారును తానే తుడుచుకుంటారు. మొక్కలకు నీళ్లు పెట్టడం ఆయన దినచర్యల్లో ఒక భాగం. చివరకు తన పాదరక్షలను కూడా తానే శుభ్రం చేసుకుంటారు. పాదాభివందనాలకు ఆయన ఆమడదూరంలో ఉంటారు. పొగడ్తలను సహించరు. ఇకపోతే ఎన్‌డిఎలో టిడిపి కీలక భాగస్వామి కావడంతో అశోకగజపతికి గవర్నర్ పదవి దక్కింది. చంద్రబాబు కీలకంగా వ్యవహరించి తన నమ్మిన బంటుకు గవర్నర్ పదవి ఇప్పించుకున్నారు.

### పదవుల కోసం ఎప్పుడూ వెంపర్లాడలేదు

స్పందించారు. అవకాశాల కోసం తానెప్పుడూ పరుగెత్తలేదని అశోక్ గజపతిరాజు అన్నారు. అవకాశాలు వచ్చినప్పుడు బాధ్యతగా స్వీకరించానని చెప్పారు. గవర్నర్‌గా తన పేరును సీఎం చంద్రబాబు సిఫార్సు చేయడం ఆనందంగా ఉందన్నారు. గోవా గవర్నర్‌గా అశోక్ గజపతిని నియమిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విజయనగరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నియామకంతో తెలుగువారి గౌరవాన్ని మరింత పెంచే బాధ్యత నాపై ఉంది. ఓటమితో నిరుత్సాహ పడనక్కర్లేదు.. దాని నుంచి పాఠాలు నేర్చుకుని మరింత ఉన్నతంగా ముందుకు వెళ్లొచ్చు. గోవా అంటే ప్రియ మిత్రుడు మనోహర్ పారికర్ గుర్తొస్తారు. కోరుకొండ సైనిక్ స్కూల్‌లో అమ్మాయిలకూ చదివే అవకాశం కల్పించాలని ఆయన రక్షణ మంత్రిగా ఉన్నప్పుడు కోరాను. దేశానికి సేవ చేసే అవకాశం మరోసారి లభించడం ఆనందంగా ఉందని అన్నారు. అభినందనలు తెలుపుతున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలని అశోక్ గజపతిరాజు అన్నారు. తను ఏ పదవి చేపట్టినా బాధ్యతాయుతంగా,నిస్వార్థంగా పనిచేస్తానని అన్నారు.

# జలవివాదంపై కేంద్రం చొరవ

తిరిగి విజయవాడకు చంద్రబాబు చేరుకోనున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు రెండు రోజులు ఢిల్లీలో పర్యటించనున్నారు. మంగళ, బుధవారాల్లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురు కేంద్ర మంత్రులతో సీఎం చంద్రబాబు భేటీ- కానున్నారు. రాష్ట్ర ప్రాజెక్టులు, నిధులపై కేంద్ర మంత్రులతో సీఎం చర్చించనున్నారు. మాజీ ప్రధాని పీవీ సంస్మరణ సభ, సీఐఐ బిజినెస్ మీట్‌లో చంద్రబాబు పాల్గొననున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మంత్రులు అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్, మన్సుఖ్ మాండవీయ, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ తదితరులతో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో భేటీ కానున్నారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటికి అవసరమైన నిధులు, పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా వేర్వేరు అంశాలపై సీఎం కేంద్ర మంత్రులతో చర్చించ నున్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన పనుల గురించి కూడా ఆయా మంత్రిత్వ శాఖతో సీఎం చర్చలు చేయనున్నారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం 4.30కు ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం లైబ్రరీలో జరుగనున్న మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సంస్మరణ కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించనున్నారు. బుధవారం కేంద్ర కార్మిక ఉపాధి కల్పనా మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం కానున్నారు. నార్త్ బ్లాక్‌లో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ఆర్థిక శాఖామంత్రి నిర్మలా



సీతారామన్‌తో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా భేటీ- కానున్నారు. ఎల్లుండి సాయంత్రం భారత పరిశ్రమల సమాఖ్య నిర్వహించే బిజినెస్ కాన్ఫరెన్స్‌కు ముఖ్యమంత్రి హాజరు కానున్నారు. ఇదిలావుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో 8 మంది మంత్రులు, అధికారుల బృందం ఈ నెల 26న సింగపూర్ పర్యటనకు వెళ్లనుంది. ఈనెల 30వ తేదీ వరకు ఈ బృందం సింగపూర్ లో పర్యటించనుంది. మంత్రులు లోకేశ్,నారాయణ,టీ-బీ భరత్, ఐఏఎస్ అధికారులు కాటంనేని భాస్కర్, ఎన్. యువరాజ్,కార్తికేయ మిశ్రా,కె. కన్నబాబు,సాయికాంత్ వర్మ ఈ బృందంలో ఉంటారు. పర్యటన ప్రధాన అజెండా రాజధాని నిర్మాణానికి సంబంధించిన అంశాలను అధ్యయనం చేయడమేనని సమాచారం. సింగపూర్ నగర ప్రణాళిక, నగర సుందరీకరణ, ఉద్యానవనాలు, ఓడరేవులు, మౌలిక వసతుల కల్పన, భవిష్యత్తు సాంకేతికతను అందిపుచ్చుకోవడం వంటి విషయాలను బృందం అధ్యయనం చేయనుంది.

## పీఎం విశ్వకర్మ విశ్వకర్మ యువజన కింద ధ్రువీకరణ పత్రాల పంపిణీ

అన్ని వృత్తి లకు చెందిన వారికి ఆర్థికంగా బలోపేతం చేయడానికి వృత్తి నైపుణ్యం ఇచ్చి వారికి సహాయ సహకారాలు అందించడానికి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాటి పెల్లి రాజు, సుభాష్. ఆకుల ప్రవీణ్. కృష్ణ.గంటా సురేష్ నాయకులు కనపర్తి చంద్రకాంత్ గారూ మరియు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## అంతర్జాతీయప్రమాణాలతో విశాఖ పోర్ట్ : కేంద్రమంత్రి


**విశాఖపట్నం,జులై14( వెలుతురు):**

ప్రపంచంలోని 20 అద్భుత నౌకాశ్రయాలలో విశాఖపట్నం పోర్ట్ ఒకటని కేంద్ర షిప్పింగ్ మంత్రి సోనోవాల్ చెప్పారు. విశాఖకు వచ్చిన ఆయన సోమవారం 320 కోట్ల రూపాయలతో చేసిన పోర్ట్ ఆధునీకరణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం కేంద్ర మంత్రి బిమ్స్ టెక్ పేరుతో మ్యారి టైం కాంక్లేవ్ నిర్వహించారు. ఈ సదస్సులో వివిధ దేశాలకు చెందిన నిపుణులు తమ అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ సదస్సులో అంతర్జాతీయ వాటర్ వేస్, మారి-టైమ్ ట్రేడ్ కి సంబంధించి అర్థవంతమైన చర్చ జరిగింది. ఈ సందర్భంలో మారి -టైం ట్రాన్స్ పోర్ట్ అగ్రిమెంట్ జరిగింది. ఈ కాంక్లేవ్ కు ఆరు దేశాల నుండి 26 మంది సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగం ఎదుర్కొంటున్న అనేక సవాళ్ల గురించి చర్చించారు.

## కొడుకుల నుండి ప్రాణహాని ఉంది రక్షణ కల్పించండి

### - పోలీసులను వేడుకున్న ఓ వృద్ధ తల్లి భద్రమ్మ

**వెలుతురు హిమాయత్‌నగర్ జూలై 14:**



కన్న కొడుకుల నుండి ప్రాణహాని రక్షణ కల్పించాలంటూ ఓ వృద్ధ తల్లి పోలీసులను వేడుకుంది. సోమవారం బషీర్ బాగ్ దేశోద్దారక భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మల్కాజ్ గిరికి చెందిన భద్రమ్మ(67) తన గోడును వెళ్లబోసుకుంది. తన భర్త కష్టపడి సంపాదించిన ఆస్తిని తన కొడుకులు అనిల్, వినయ్ లు అక్రమంగా ఆక్రమించుకొని తనను రోడ్డుపాలు చేశారని కన్నీరు పెట్టుకుంది. తన కూతురు చేరదీయకపోతే అడుక్కొని బ్రతకాల్సిన పరిస్థితి వచ్చేదని ఆవేదన వ్యక్తం చేసింది. రూ.3 కోట్ల విలువ చేసే ఆస్తిని కాజేయలని నకిలీ పత్రాలను సృష్టించారని భద్రమ్మ తెలిపింది. దీనిపై మల్కాజ్ గిరి పోలీస్ స్టేషన్ లో తన కొడుకులపై ఫోర్జరీ కేసు నమోదు చేసినప్పటికీ ఇంతవరకు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించింది. తనను ఎలాగైనా అంతమొందించి ఆస్తిని కాజేయలని చూస్తున్నారని వాపోయింది. పోలీసులు తన కొడుకులకు సహకరిస్తున్నారని, మల్కాజిగిరి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ మా ఫిర్యాదు పై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. తన కొడుకులు అనిల్, వినయ్ లపై చర్యలు తీసుకొని తనకు రక్షణ కల్పించాలని భద్రమ్మ పోలీసులను వేడుకుంది.

### డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు ఉద్దేశించిన

## దోస్త్ దరఖాస్తు గడువు పొడిగించాలి

**- ఉన్నత విద్యా మండలి చైర్మన్, దోస్త్ కన్వీనర్ బాలకిష్టా రెడ్డి ని కలిసి విజ్ఞప్తి చేసిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు జూలై 14:**

ఎంసెట్ కౌన్సిలింగ్ ను దృష్టిలో పెట్టుకొని డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు ఉద్దేశించిన దోస్త్ దరఖాస్తు గడువును పొడిగించాలని కోరుతూ ఈరోజు ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ఉన్నత విద్యా మండలి చైర్మన్, దోస్త్ కన్వీనర్ బాలకిష్ట రెడ్డి గారినీ తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ తో కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ ఆగస్టు మొదటి వారం వరకు ఎంసెట్ చివరి కౌన్సెలింగ్ ప్రవేశాలకు అవకాశం ఉందని ఎవరికైనా ఎంసెట్లో సీటు దక్కని వారు,గతంలో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోలేకపోయిన వారు డిగ్రీ చదువుకునే అవకాశం కోల్పోతారని వారు ఒక సంవత్సరం విద్యా సంవత్సరం నష్టపోయే ప్రమాదం ఉందని కనుక విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని గడువు పొడగించాలని వినతిపత్రంలో జాజుల కోరారు.ద

### తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు

## అద్దం పట్టేలా బోనాలు

**- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...**



**కూకట్ పల్లి జూలై 14 వెలుతురు:**

ఉజ్జయిని అమ్మవారి కటాక్షం తోనే తెలంగాణ సస్యశ్యామలంగా ఉందని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. బోనాల ఉత్సవాలు పురస్కరించుకుని సికింద్రాబాద్ లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా ఆయన భక్తిశ్రద్ధలతో దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ అమ్మవారి దయతో వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలందరూ సుభిక్షంగా జీవించాలని, బోనాల పండుగను నగర ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో, అష్టఐశ్వర్యాలతో వర్ధిల్లాల్లని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు విశాల్ సుధాం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, అరుణ్ గౌడ్, బాల, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### డా. మల్లు రవి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన..

### - సత్యం శ్రీరంగం.



**కూకట్ పల్లి జూలై 14 వెలుతురు:**

కాంగ్రెస్ పార్టీలో నిబద్ధత కలిగిన నాయకుడు ప్రతి క్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యలు పరిష్కరించే నాయకుడు డా. మల్లు రవి అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు, టీపీసీసీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి జన్మదినం సందర్భంగా సోమవారం వారి నివాసంలో సత్యం శ్రీరంగం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్ఛాన్ని అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుని దీవెనలు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత జీవన విధానానికి గీతా ఎంతో ఉపయోగపడుతుంది

**భగవద్గీత మరణ గీత కాదు ఇది జీవన గీత - గీత చదివి రాత మార్చుకో భగవద్గీత మత గ్రంథం కాదు**



**హైదరాబాద్ వెలుతురు జూలై 14:**

శ్రీ కృష్ణం వందే జగద్గురుం ఫౌండేషన్, గీతా ఫౌండేషన్ మరియు నక్క వెంకటమ్మ, నక్క యాదగిరి స్వామి యాదవ్ ,ఎడ్యుకేషనల్ స్పోర్ట్స్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో త్యాగరాయ గానసభలో శ్రీ రామకృష్ణ చంద్రమౌళి,ప్రముఖ కవి, విశ్లేషకులు అధ్యక్షతన జరిగిన శ్రీ మద్భగవద్గీత సంపూర్ణ పారాయణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భగవద్గీత ఒక మత గ్రంథం కాదని మానవాళికి జీవనవిధానం చెప్పిన మనోవికాస గ్రంథమని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిపూర్వ కేంద్ర మంత్రి వర్యులు సముద్రాల వేణుగోపాలా చారి పాల్గొని పరాయి దేశం మన సంస్కృతి సంప్రదాయాలను కొనియాడుతుంటే మనం మాత్రం మన భారతీయ సంస్కృతిని రోజు రోజుకి ఈనంగా అవుతుందని వారు అన్నారు భారతీయ సంస్కృతిని దశ దిశలో వ్యాపింప చేయాలని అన్నారు భగవద్గీత ప్రతి ఒక్కరు చదవాలి ప్రతి ఇంట్లో ఉండాలని వారు కోరారు ఇటువంటి కార్యక్రమాలకు పిల్లలని తీసుకు వచ్చి వారిలో ఆసక్తి పెంచాలని అన్నారు. సభా సమన్వయ కర్త , గీతా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పి.బడే సాబ్ మాట్లాడుతూ గీతా పారాయణం కార్యక్రమాన్ని ఒక యజ్ఞంలా తలపెట్టామని ప్రతి నెల రెండవ ఆదివారం నాడు ఉంటుందని చెపుతూ , దీనికి ప్రైవేట్ సంస్థల ప్రోత్సాహం తో పాటు ప్రభుత్వ సహాయ సహకారాలు కోరుతున్నామని , అందుకు ప్రభుత్వంతో సన్నిహిత సంబంధాలు ఉన్న వేణుగోపాల చారి చొరవ తీసుకోవాలని సభా ముఖంగా కోరారు. ఈ కార్యక్రమంలో సంపూర్ణ గీతా పారాయణం చేసిన గీతాచార్యులు తాడూరు విశ్వేశ్వర్,ఆర్మీ శ్రీనివాస్, జి శ్రీనివాస్ యాదవ్, గంటా మనోహర్ రెడ్డి,ఆర్ద్ర చంద్ర ప్రకాష్ రెడ్డి అతిధులుగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో కవి సమ్మేళన నిర్వహణ రాధ కుసుమ, కుసుమ ధర్మన్న కళా పీఠం వ్యవస్థాపక అధ్యక్షురాలు నిర్వహించారు. నాలుగు గంటల పాటు జరిగిన గీతా పారాయణలో పెద్ద ఎత్తున సభ్యులు పాగొన్నారు.

## గొప్ప సేవాభావం కలిగిన వ్యక్తి కీర్తిశేషులు వేమూరి కనకదుర్గ

**తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్. సాగరపు ప్రసాద్**

**హైదరాబాద్, వెలుతురు జూలై 14:**





గొప్ప సేవాభావం కలిగిన వ్యక్తి వేమూరి కనకదుర్గ అని తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ డా " సాగరపు ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం ఏబీఎన్ ఆంధ్రజ్యోతి డైరెక్టర్ దివంగత కీర్తిశేషులు శ్రీమతి వేమూరి కనకదుర్గ గారి 67 జయంతి వేడుకలను జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనాధ ఆశ్రమంలో కేక్ కట్ చేసి,పండ్లు , సీట్స్,బ్రేడ్ పంపిణి కార్యక్రమం తెలంగాణ జేఏసీ చైర్మన్ డా "సాగరపు ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రజ్యోతి సంస్థల డైరెక్టర్‌గా కనకదుర్గ గారు సంస్థ అభివృద్ధికి, ఉద్యోగుల సంక్షేమానికి ఎనలేని కృషి చేశారని అన్నారు. ఉద్యోగులను ఉద్యోగుల్లా కాకుండా సొంత బిడ్డల్లా ఆమె చూసుకునేవారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీజేఏసీ నేతలు రాజశేఖర్ రెడ్డి,గురునాదం, లింగన్న,వెంకటేష్, వీరు, ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, పాతూరి సునీల్, ధ్వరాకేష్,లింగమ్మ, సైదమ్మ, రాములమ్మ, శ్యామ్ సుందర్, అజయ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం చుట్టుప్రక్కల పరిసర ప్రాంతాల్లో 108 చెట్లు నాటిన నాయకులు



**తుర్కయంజాల్ వెలుతురు జూలై 14:**

సోమవారం రోజున తుర్కయంజాల్ మున్సిపల్ యంజాల్ గ్రామంలోని శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం చుట్టుముట్టు మరియు పరిసర ప్రాంతాల్లో 108 చెట్ల వరకు నాటడం జరిగినది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ క్యాబ్ వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య యాంజల్ మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి అలాగే యంజల్ సొసైటీ బ్యాంక్ వైస్ చైర్మన్ గారైన కొత్త రామ్ రెడ్డి కౌన్సిలర్ కొత్త కురుమ మంగమ్మ శివకుమార్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాడిచెట్టు అశోక్ గౌడ్ ఏంజెల్ మున్సిపల్ బిజెపి మాజీ అధ్యక్షులు తుళ్ల నరసింహా గౌడ్ రాష్ట్ర బిజెపి ఓబీసీ కార్యవర్గ సభ్యులు శ్రావణ్ కుమార్ గౌడ్ యంజాల్ గౌడ సంఘం అధ్యక్షులు గౌని రాజు గౌడ్ యంజాల్ గౌడ సంఘ మాజీ అధ్యక్షులు మారవుని వెంకటేష్ గౌడ్ వీరస్వామి గౌడ్ నరేందర్ గౌడ్ అశోక్ గౌడ్ మరియన్న సంజీవరెడ్డి వంశీ గౌడ్ ఈ యొక్క కార్యక్రమంలో మహిళలు చాలామంది మరియు మున్సిపల్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## మహిళా పేషెంట్ పట్ల అసభ్య ప్రవర్తన

**- వార్డుబాయ్‌ను చితకబాది పోలీసులకు అప్పగింత**




**హైదరాబాద్,జూలై14( వెలుతురు):**

హైదరాబాద్ విద్యానగర్ లోని ఆంధ్ర మహిళా సభ ఆసుపత్రిలో దారుణం వెలుగుచూసింది. ఓ వార్డ్ బాయ్ మహిళా పేషెంట్ పై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. చికిత్స కోసం వచ్చిన ఓ మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. అసభ్య ప్రవర్తనతో మహిళా పేషంట్ కేకలు వేసింది. మహిళా పేషంట్ అరుపులతో సిబ్బంది అప్రమత్తమయ్యారు. అక్కడే ఉన్న బాధితురాలి కుటుంబ సభ్యులు వార్డ్ బాయ్ ని చితకబాదారు. అనంతరం నల్లకుంట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు- తెలిపారు. అసభ్యంగా ప్రవర్తించిన వార్డుబాయ్ ని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

## భీమన్న పండగ వేడుకలను ఘనంగా జరుపుకున్న ముదిరాజ్ కులస్తులు

### వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు జూలై 14:**

ఆదిలాబాద్ లో భీమన్న పండగ వేడుకలను ముదిరాజ్ కులస్తులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని గాంధీ పార్క్ లో గల భీమన్న ఆలయంలో పండగ సందడి కనిపించింది. వేడుకల్లో ఎమ్మెల్యే పాయల్ శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఆయనకు నిర్వాహకులు సాదరంగా స్వాగతం పలికారు. ఆలయాన్ని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యేతో పాటు అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ మేరకు ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తామన్నారు. భీమన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు బిజెపి నాయకులు పాల్గొన్నారు









## మండల ప్రభుత్వ కార్యాలయాలను ఒకే దగ్గర ఏర్పాటు చేయండి

### ప్రజావాణిలో కలెక్టర్ కి బిజెపి కొత్తపల్లి మండల శాఖ వినతి...

**కరీంనగర్ వెలుతురు జూలై 14:**

కొత్తపల్లి మండలంలోని మండల ప్రభుత్వ కార్యాలయాల ను ఒకటే చోట ఏర్పాటు చేయాలని కోరుతూ మండల అధ్యక్షులు కుంట తిరుపతి ఆధ్వర్యంలో సోమవారం రోజున ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. కొత్తపల్లి మండలంలో ప్రధానమైన తాహసిల్దార్, మండల పరిషత్ , మండలఅగ్రికల్చర్ ఆఫీసర్, మండల విద్యాధికారి, కార్యాలయాలు ఒక్క దగ్గర కాకుండా వేరు వేరు ప్రాంతాలలో ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ తెలిపారు. కొన్ని మండలంలోని వేరువేరు ప్రాంతాల్లో ఉంటే మరికొన్ని కరీంనగర్ పట్టణంలో ఉన్నాయని పేర్కొన్నారు. తాసిల్దార్ కార్యాలయం పద్మ నగర్ లో, అగ్రికల్చర్ ఆఫీసర్ కార్యాలయం కారా?నా గడ్డలో, అలాగే మండల పరిషత్ కార్యాలయం సప్తగిరి కాలనీలో ఉండడం వలన ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని , కొందరు కార్యాలయాల చిరునామాల విషయంలో కన్ఫ్యూజ్ అవుతున్నారని తెలిపారు.



ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, మండల ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఒకే ప్రాంతంలో ఏదో ఒకచోట ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఉంచాలని భారతీయ జనతా పార్టీ కొత్తపల్లి మండల నాయకులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అలాగే కరీంనగర్ పట్టణానికి కుత వేటు దూరంలో ఉండే మండల గ్రామాల యొక్క సబ్ రిజిస్టర్ ఆఫీసు గంగాధరలో ఉండడం కూడా సమస్యగా ఇబ్బందికరంగా మారిందని తెలిపారు. జిల్లా కేంద్రానికి దగ్గర ఉన్న తమ మండల ప్రజలను , రిజిస్ట్రేషన్ కోసం 20 కిలోమీటర్ల దూరంలో ఉండే గంగాధరకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందని , దీన్ని కూడా మార్పు చేసి కరీంనగర్ సబ్ రిజిస్టర్ పరిధిలోకి కొత్తపల్లి మండలంలోని గ్రామాలను కూడా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కుంట తిరుపతి, నాయకులు జవ్వాజి రమేష్, కడార్ల రతన్ కుమార్ ,కోమటిరెడ్డి అంజన్ కుమార్ ,వేముల అనిల్ కుమార్ ,బోనాల నరేష్ ,పొర్తి అనిల్, కడారి శ్రీనివాస్, బైరెడ్డి వంశీ, ఇల్లెందుల ఆనంద్, మెరుగు మల్లేశం, ఆరె నరేష్, చిన్నబోయిన శ్రీనివాస్, సంపత్ చారి తదితరులు పాల్గొన్నారు



# నిమిష ప్రియ కేసులో చేతులెత్తేసిన కేంద్రం

- ఉరిశిక్ష ఆపేందుకు చేయగలిగిందేమీ లేదు
- సుప్రీంకు వివరించిన కేంద్ర ప్రభుత్వం
- బ్లడ్మనీ ఆప్షన్‌పైనే ఆశలు పెట్టుకున్న కుటుంబం





**న్యూఢిల్లీ,జులై14( వెలుతురు):**
కేరళకు చెందిన నర్స్ నిమిష ప్రియకు యెమెన్‌లో పడిన మరణశిక్ష విషయంలో అన్ని దారులు మూసుకుపోయాయని కేంద్రం సుప్రీంకు తెలియచేసింది. ఉరిశిక్ష అమలుకు ఇంకా రెండురోజుల సమయమే ఉన్నందున, ఆ శిక్షను ఆపేందుకు ఇప్పుడు భారత్ వద్ద పెద్దగా మార్గాలేమీ లేవని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. ఇక మిగిలింది బ్లడ్ మనీ ఆప్షనే. అయితే అది ప్రైవేటు- సంప్రదింపు అని ఇప్పటికే ప్రభుత్వం స్పష్టం చేసింది. హూతీల పాలనలో ఉన్న యెమెన్ చట్టాల ప్రకారం.. నేరం రుజువైన తర్వాత కూడా దోషిని బాధిత కుటుంబం క్షమిస్తే శిక్ష తప్పుతుంది. ఆ కుటుంబం బ్లడ్‌మనీకి అంగీకరిస్తే అది సాధ్యమవుతుంది. ఈ విషయంలో నిమిష కుటుంబం.. బాధిత కుటుంబంతో సంప్రదింపులు కొనసాగిస్తోందని 'ది సేవ్ నిమిషప్రియ ఆర్గనైజేషన్' సుప్రీంకోర్టుకు వెల్లడించింది. చెప్పుకోదగ్గ స్థాయిలో ధనాన్ని సేకరించింది. అయితే ఈ విషయంపై చర్చించేందుకు ఆ కుటుంబం, హూతీ యంత్రాంగం నిరాకరిస్తోంది. ఈ వ్యవహారం తమ గౌరవానికి సంబంధించినదిగా వారు చెప్తున్నారు. ఆ మొత్తం పెరిగితే.. వారి అభిప్రాయం మారుతుందో లేదో తెలియదు. ఇప్పటికైతే ఆ చర్చలు నిలిచిపోయాయని అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి కోర్టులో వెల్లడించారు. జులై 16న యెమెన్‌లో ఉరిశిక్ష ఎదుర్కొంటున్న కేరళ నర్సు నిమిష ప్రియ పిటిషన్ సుప్రీంకోర్టులో సోమవారం విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా హత్య కేసులో మరణశిక్ష ఎదుర్కొంటున్న నిమిషను కాపాడేందుకు భారత ప్రభుత్వం వద్ద ఉన్న అవకాశాలు అతితక్కువని కేంద్రం తరపున భారత అటార్నీ జనరల్ సుప్రీం ధర్మాసనానికి నివేదించారు. ప్రియ ఉరిశిక్ష ఉత్తర్వును నిలిపివేయడానికి భారత ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. అయితే, బ్లడ్ మనీ సెటిల్‌మెంట్ మాత్రమే నిమిషను కాపాడగలిగే ఏకైక మార్గం అని ఏజీఐ వెంకటరమణి సుప్రీంకోర్టుకు తెలియజేశారు. నిమిష ప్రియను ఉరిశిక్ష నుంచి దౌత్యపరమైన చర్చల ద్వారా రక్షించేలా భారత ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ.. ఆమె తరపు న్యాయవాది సుప్రీంకోర్టులో 10వ తేదీన అత్యవసర పిటిషన్ దాఖలు చేశారు. సోమవారం జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్ పై విచారణ జరిపింది. కేంద్రం తరపున భారత అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి తన వాదనలు వినిపించారు. జులై 16న కేరళ నర్సు మరణశిక్షను ఆపేందుకు లేదా వాయిదా వేయించేందుకు భారత ప్రభుత్వం వద్ద మిగిలి ఉన్న అవకాశాలు అతి తక్కువని తెలిపారు. భారత్-యెమెన్‌ల మధ్య దౌత్యపరంగా సత్సంబంధాలు లేకపోవడమూ ఒక కారణమని అన్నారు. నిమిష తరపు న్యాయవాది వాదనలు విన్న తర్వాత సుప్రీంకోర్టు ఈ కేసు తదుపరి విచారణను జులై 18కి వాయిదా వేసింది. కేసు స్థితి గురించి ఇరువర్గాల తదుపరి విచారణలో కోర్టుకు తెలియజేయవచ్చని బెంచ్ తన ఉత్తర్వులో పేర్కొంది. ఈ సందర్భంగా జస్టిస్ సందీప్ మెహతా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ లోగా ఆమె ప్రాణాలు కోల్పోతే అది అత్యంత విచారకరమని అన్నారు. అయితే, ఇప్పటికే కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ నిమిషను ప్రధాని కాపాడాలని కోరుతూ విదేశాంగశాఖ మంత్రి జై జైశంకర్‌కు లేఖ రాశారు. కేరళకు చెందిన నిమిష ప్రియ నర్సు కోర్సు పూర్తి చేసి 2008లో యెమెన్‌లో ఉద్యోగంలో చేరింది. 2011లో ఆమెకు థామస్ అనే వ్యక్తితో వివాహమైంది. ఆ తర్వాత ఇద్దరూ కలిసి క్లినిక్ తెరవాలనుకున్నారు. యెమెన్‌లో ఇతర దేశస్థులు సొంతంగా వ్యాపారం చేయడం కుదరదు. అందుకని స్థానికుడైన తలాల్ అదిబ్ మెహదితో కలిసి అల్‌అమన్ మెడికల్ కౌన్సిల్ సెంటర్‌ను మొదలుపెట్టారు. అయితే, 2014లో నిమిష భర్త, కూతురు ఆర్థిక కారణాల కారణంగా ఇండియాకు తిరిగొచ్చేశారు. నిమిష మాత్రం యెమెన్ అంతర్యుద్ధంలో చిక్కుకుని ఇంటికి తిరిగిరాలేక పోయింది. ఆ తర్వాత నుంచి మెహది ఆమె పాస్ పోర్టు, డబ్బు లాక్కుని చిత్రహింసలకు గురిచేశాడు. దీంతో 2016లో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయినా ఫలితం దక్కకపోవడంతో.. 2017లో ఓ రోజున తన పాస్పోర్టు తీసుకునేందుకు మెహదీకి మత్తుమందు ఇచ్చింది. దురదృష్టవశాత్తూ డోసు ఎక్కువై మెహదీ చనిపోవడంతో అతడి మృతదేహాన్ని వాటర్ ట్యాంకులో పడేసి సౌదీకి పారిపోయేందుకు ప్రయత్నిస్తూ పోలీసులకు పట్టు-బడింది. గత ఏడాది నిమిష తల్లి ప్రేమకుమారి యెమెన్ వెళ్లారు. తనకున్న పరిచయాల ఆధారంగా బ్లడ్‌మనీ ఇచ్చి, తన కుమార్తెను కాపాడుకునేందుకు ప్రయత్నాలు చేశారు. ప్రియ కుటుంబం మిలియన్ డాలర్లు (రూ.8.6 కోట్లు)ను బాధిత కుటుంబానికి ఇచ్చేందుకు సిద్ధమైంది. దీనిపై అటువైపు నుంచి స్పందన రాలేదని బాబుజాన్ అనే యాక్టివిస్ట్ ఓ ఆంగ్ల పత్రికకు వెల్లడించారు.

## చంద్రమౌళీశ్వరుడికి పుష్పాభిషేకం



**వెలుతురు నారాయణఖేడ్ జులై 14 :**
నారాయణఖేడ్ వెంకటాపూర్ చౌరస్తాలో గల శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో సోమవారం చంద్రమౌళీశ్వరుడికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అభిషేకం, మహాహారతి నిర్వహించగా మహిళలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులు చంద్రమౌళీశ్వరుడికి పుష్పార్చన,హనుమాన్ చాలీసా,గీతా పారాయణం,లలితా సహస్ర నామావళి కార్యక్రమాలు కొనసాగించారు.కాగా ప్రతి సోమవారం భక్త మార్కండే ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు పద్మశాలి కుల బాంధవుల ఆధ్వర్యంలో,భక్తుల సమక్షంలో వైభవంగా నిర్వహిస్తున్నారు.కార్యక్రమంలో భాగంగా ఆదివారం సాయంత్రం శ్రీ భక్త మార్కండేయ ఆలయం వద్ద అట్టహాసంగా భజన కార్యక్రమం నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం సత్తేగామా గ్రామ పద్మశాలి కుల బాంధవుల ఆధ్వర్యంలో అన్నదాన ప్రసాద కార్యక్రమం చేపట్టారు.ఇట్టి కార్యక్రమంలో భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూర్య (సీతక్క)ను మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్పర్సన్, కమిషన్ సభ్యులు



**హైదరాబాద్ వెలుతురు జూలై 14:**
సచివాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ఛాంబర్ లో మంత్రి ధనసరి అనసూర్య (సీతక్క)ను మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డి, కమిషన్ సభ్యులు వచన్ కుమార్, సరిత, చందన, వందన , అపర్ణ . కమిషన్ మూడు నెలల కాలాన్ని పూర్తి చేసుకున్న నేపథ్యంలో తొలి మూడు నెలల నివేదికను మంత్రి సీతక్కకు సమర్పించిన కమిషన్ సభ్యులు గత మూడు నెలల కాలంలో బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చేపట్టిన కార్యకలాపాలు, జిల్లాల్లో కలెక్టర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశాలు, బాలల హక్కుల పరిరక్షణ కోసం చేపట్టిన చర్యలు, క్షేత్రస్థాయి పర్యటనలు, యూనిసెఫ్ నుంచి తీసుకున్న శిక్షణ, స్వచ్ఛంద సంస్థలతో సంప్రదింపులు, బాలల హక్కుల పరిరక్షణ కోసం చేపట్టిన ప్రచార కార్యక్రమాలు, జిల్లా పర్యటనలు, శిశు విహార్ సందర్శన, ఇందిరా మహిళా శక్తి మిషన్ వర్క్ షాప్, ఇటుక బట్టీల్లో పనిచేస్తున్న వలస కూలీ పిల్లల కి భరోసా కార్యక్రమాలు, బాల్యవివాహాల నివారణకై అవగాహన కార్యక్రమాలు, చేపట్టిన బాల అదాలత్ లు, బాల మేళాలు, అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాలు, బాల కార్మిక వ్యతిరేక దినోత్సవ సందర్భంగా చార్మినార్లో నిర్వహించిన కార్యక్రమాలు, అంగన్వాడి కేంద్రాల సందర్శన వంటి వివరాలతో కూడిన నివేదికను మంత్రి ధనసరి అనసూర్య (సీతక్క) కు సమర్పించిన కమిషన్ సభ్యులు నివేదిక చూసిన మంత్రి చైర్పర్సన్ గారిని మరియు కమిషన్ సభ్యులను అభినందించారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేయాలని కమిషన్ కు సూచించిన మంత్రి ధనసరి అనసూర్య (సీతక్క).


## అత్తింటి వేధింపులకు వివాహిత బలి

- వేధింపులు తట్టుకోలేక డెంటిస్టు ఆత్మహత్య

**హన్మకొండ,జులై14( వెలుతురు):**
అత్తింటి వేధింపులకు ఓ అబల బలయ్యింది. డాక్టర్ అయినా ఆమె ఆత్మహత్యకు పాల్పడింది. వేధింపులు భరించలేక ఓ దంత వైద్యురాలు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన సోమవారం హనుమకొండ జిల్లా హసన్‌పర్తిలో చోటుచేసుకుంది.అయితే, ప్రత్యూష ఒంటిపై గాయాలు ఉండటంతో ఆమె తల్లిదండ్రులు హసన్‌పర్తి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రత్యూషది ఆత్మహత్య కాదని.. భర్త, అత్తమామలు చిత్రహింసలకు గురిచేసి చంపి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని ఆరోపించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సృజన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ములుగు జిల్లా కమలాపూర్ మండలం మంగపేటకు చెందిన వైద్యుడు సృజన్‌తో వరంగల్‌కు చెందిన డెంటిస్ట్ ప్రత్యూషకు 2017లో వివాహమైంది. పెళ్లి సమయంలో వరుడికి రూ.30లక్షల కట్నం, 30 తులాల బంగారం, ఖరీదైన కారు ఇచ్చారు. వీరికి ఇద్దరు కుమార్తెలు. కొంతకాలం హైదరాబాద్‌లో ఉన్న ఈ కుటుంబం.. గతేడాది హసన్‌పర్తిలోని కాకతీయ వింటేజ్ విల్లాస్‌లో స్థిరపడింది.కొన్నాళ్ల క్రితం సృజన్‌కు హనుమకొండకు చెందిన ఓ యువతితో వివాహేతర సంబంధం ఏర్పడింది. దీంతో తన కుటుంబాన్ని నిర్లక్ష్యం చేయడమేకాకుండా భార్య ప్రత్యూషను మానసికంగా, శారీరకంగా వేధించడం మొదలుపెట్టాడు. అత్తమామలు కూడా వారి కుమారుడికే మద్దతుగా నిలుస్తూ కోడల్ని వేధించారు. దీంతో మనస్తాపానికి గురైన ప్రత్యూష ఆదివారం భర్త ఇంట్లో ఉండగానే ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన భర్త, స్థానికులు ఆమెను ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధరించారు.

## నేషనల్ హెరాల్డ్ కేసులో తీర్పు రిజర్వ్

**న్యూఢిల్లీ,జులై14( వెలుతురు):**





నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసులో కాంగ్రెస్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, తదితరులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రాసిక్యూషన్ కంప్లయింట్‌ను పరిగణనలోకి తీసుకునే అంశంపై రౌస్ అవెన్యూ కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. జూలై 29న దీనిపై తీర్పు వెలువరించనుంది.

## పేర్ని నాని వ్యాఖ్యలు దుర్మార్గం

**అమరావతి,జూలై14( వెలుతురు):**
ఏపీ సీఎం చంద్రబాబుపై మాజీ మంత్రి పేర్ని నాని చేసిన వ్యాఖ్యలపై హోంమంత్రి అనిత ఘాటుగా స్పందించారు. రాష్ట్రానికి బ్రాండ్ ఇమేజ్‌ను తీసుకురావడానికి రోజూ 18 గంటలు కష్టపడుతున్న వ్యక్తిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తున్నారంటూ ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకరికి ఆదర్శంగా ఉండాలి కానీ.. ఇలాంటి పదాలు మాట్లాడకూడదని హితవుపలికారు. ఇకపోతే గతంలో ఏపీ ఓ గంజాయి హబ్‌గా ఉండేదని హోంమంత్రి వంగలపూడి అని అన్నారు. సోమవారం నాడు హోంమంత్రి అనిత సచివలయంలో మీడియాతో మాట్లాడుతూ.. ఇతర రాష్ట్రాల్లో ఎక్కడ గంజాయి దొరికినా దాని మూలాలు ఏపీలో ఉన్నాయని చెప్పేవారని.. అయితే గత ఏడాది కాలంగా తాము చేసిన కృషి కారణంగా రాష్ట్రంలో గంజాయిని నియంత్రించగలిగామన్నారు. గతంలో అరకు, పాడేరు ప్రాంతాలు గంజాయి హబ్‌గా ఉండేవని.. ప్రస్తుతం అరకు అంటే కాఫీ గుర్తొచ్చేవిధంగా మార్చివేసినట్లు హోంమంత్రి అనిత తెలిపారు. అరకును కాఫీ బ్రాండ్‌గా తీర్చిదిద్దినట్లు- చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం, ఈగల్ టీమ్ కలిసి పనిచేసి మార్పును తీసుకొచ్చాయని వివరించారు. పార్లమెంట్ వంటి ఉన్నత స్థానాల్లోనూ అరకు కాఫీని ప్రమోట్ చేయగలిగినట్లు వెల్లడించారు. సీఎం చంద్రబాబు ఈగల్ పేరును సూచించారు. ఈగల్ టీ-మ్ సభ్యులు సమర్థంగా పనిచేస్తున్నారు. ప్రత్యేకంగా టీ-మ్‌లు ఏర్పాటు- చేసుకొని గంజాయిపై ఉక్కుపాదం మోపాం అని హోంమంత్రి అనిత వివరించారు. ఈగల్ స్థాపించినప్పటి నుంచి రవికృష్ణను డైరెక్టర్‌గా చేసి వర్క్‌ను ప్రారంభించామన్నారు. వైజాగ్ , విజయవాడ, రాజమండ్రిలో మూడు ఈగల్ టీంలు పర్యవేక్షిస్తున్నాయని తెలిపారు. ఏజెన్సీ నుంచి వచ్చే రూట్లలో సీసీ కెమెరాలు, చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని.. ఈరోజుకు 831 గంజాయి కేసులు నమోదు చేశామని వెల్లడించారు. గత ప్రభుత్వంలో స్కూలు బ్యాగుల్లోకి గంజా ప్యాకెట్‌లు వెళ్లిపోయాయని హోంమంత్రి విమర్శించారు. నాటి నుంచి నేటి వరకు కూడా ఒక యజ్ఞం తరహాలో గంజాయి నిర్మూలనకు పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. ఈగల్ టీంలు రోజుకు ఒక్కచోట అయినా క్లాస్‌లు ఏర్పాటు చేశారన్నారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ అని ఈగల్ టీం ప్రారంభించిందని చెప్పారు. క్వాట్పా యాక్టు ప్రకారం విద్యాసంస్థలకు సమీపంలో 100 మీటర్లు వరకు పొగాకు సంబంధిత వస్తువులు అమ్మకూడదని చెపుతున్నారన్నారు. మెడిసిన్‌లు, వైట్‌నర్, ఇంజక్షన్‌లు వాడుతున్నారని ఆపరేషన్ గరుడలో భాగంగామెడికల్ షాపులపై దాడులు చేశామన్నారు. ప్రిస్క్రిప్షన్‌లు లేకుండా అమ్మకుండా చూడాలని మెడికల్ షాపు యజమానులకు చెప్పామని తెలిపారు. గంజాకంటే వేరే పంటలు పండిస్తే అంతకు మించి డబ్బులొస్తాయని చెప్పి 40 లక్షల ప్రత్యామ్నాయ మొక్కలను పంపిణీ చేశామని వెల్లడించారు. 20 వేల ఎకరాల్లో ఉండే గంజాయిని ఇప్పుడు 90 ఎకరాల్లో కూడా లేకుండా చేశామని... జీరో కల్టివేషన్‌కు తీసుకువచ్చామని చెప్పారు. సిల్వర్ ఓక్‌కు మూడు సంవత్సరాలు పడుతుందన్నారు. వాటి మధ్య ఇంటర్ క్రాప్‌లను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. 2024 నాటికి 68,620 కిలోలు గంజాయిని నాశనం చేశామని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు.

## మద్యం నాణ్యతలో రాజీ పడొద్దు

- బ్రాండెడ్ మద్యాన్నే సరఫరా చేయాలి
- అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు



**అమరావతి,జులై14( వెలుతురు):**
అనుమానాస్పదంగా ఉన్న బ్రాండ్ల విక్రయాలను నిలిపివేయాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. సచివాలయంలో ఆబ్కారీశాఖపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లు, నాణ్యత ఉన్న మద్యం విక్రయాలు మాత్రమే రాష్ట్రంలో జరగాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నాన్ డ్యూటీ- పెయిడ్ లిక్కర్, నాటు- సారా విక్రయాలు జరగకూడదని స్పష్టం చేశారు. నాణ్యతతో కూడిన మద్యం విధానాన్ని పారదర్శకంగా అమలు చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. కొత్త విధానంతో మద్యం అక్రమాలకు చెక్ పెట్టడం వల్ల ప్రభుత్వ ఆదాయం పెరిగిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున నకిలీ బ్రాండ్లు విక్రయాలు రాష్ట్రంలో జరిగాయని, దీంతో ప్రజల ఆరోగ్యం పాడైందని చంద్రబాబు అన్నారు. 2014-19 మధ్య అమలైన మద్యం పాలసీ, గత ప్రభుత్వ హయాంలో అమలైన మద్యం పాలసీ విధానంపై అధ్యయనం చేసి నివేదికను ప్రజల ముందు ఉంచాలని సీఎం అధికారులకు దిశానిర్దేశర చేశారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తోన్న మద్యం పాలసీతో రెవెన్యూ పెరిగిందన్నారు. నూతన మద్యం పాలసీ అమలు తర్వాత గతంతో పోలిస్తే కనీసం రూ.10 నుంచి రూ. 100 వరకు ధరలు తగ్గినట్టు- అధికారులు సీఎంకు వివరించారు. మద్యం ద్వారా దోపిడీ ఉండకూడదనే ఉద్దేశంతో తీసుకున్న నిర్ణయాల వల్ల ప్రతి నెలా కొనుగోలుదారులపై రూ.116 కోట్ల రూపాయల మేర భారం తగ్గుతుందని అధికారులు తెలిపారు. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడుతో పోలిస్తే ఏపీలో విక్రయిస్తున్న 30 ప్రముఖ బ్రాండ్ల మద్యం ధరలు తక్కువగా ఉన్నాయన్నారు. పర్మిట్ రూమ్‌లను అనుమతించే అంశంపై కమిటీ- అధ్యయనం చేసిన అనంతరం నిర్ణయం తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఆబ్కారీ శాఖలో ఆర్టిఫిషియల్ ఇం-టె-లిజెన్స్(ఏఐ) లాంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అమలు చేసి ట్రేస్ అండ్ ట్రాకింగ్ వ్యవస్థను పటిష్ఠంగా అమలు చేయాలని అధికారులకు సీఎం సూచించారు. డిస్టిలరీల నుంచి బేవరేజెస్ కార్పొరేషన్, దుకాణాల వరకు వాహనాల కదలికలపై రియల్ -టైమ్‌లో ట్రాకింగ్ మెకానిజం ఏర్పాటు- చేసుకోవాలన్నారు. జీపీఎస్ పరికరాల ద్వారా మానిటర్ చేయాలని చెప్పారు. ఆన్‌లైన్ నగదు లావాదేవీలను ప్రోత్సహించాలని సీఎం చంద్రబాబు సూచించారు.

## అటవీశాఖలో ఖాళీల భర్తీకి సర్వీస్ కమిషన్ నిర్ణయం

**అమరావతి,జులై14( వెలుతురు):**
రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఏపీపీఎస్సీ గుడ్ న్యూస్ చెప్పింది. అటవీ శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి సోమవారం ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ శాఖలో జనరల్, లిమిటెడ్ రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి 691 పోస్టులకు సంబంధించిన నోటిఫికేషన్ జారీ చేసింది. జులై 16 నుంచి అభ్యర్థులు దరఖాస్తు చేసుకో వచ్చని వివరించింది. ఈ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకునేందుకు ఆగస్టు 5వ తేదీ ఆఖరు అని స్పష్టం చేసింది. మరిన్ని వివరాలు వెబ్‌సైట్‌లో ఉన్నాయని పేర్కొంది.

## బిసి రిజర్వేషన్లకు కేంద్రంపై ఒత్తడి తెండి

- బిజెపి నేతలకు మంత్రి పొన్నం డిమాండ్

**హైదరాబాద్,జులై14( వెలుతురు):**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును కేంద్రం ఎందుకు ఆమోదించడంలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. కేంద్ర నాయకత్వాన్ని ఒప్పించాల్సిన బాధ్యత రాష్ట్ర భాజపా నేతలపై ఉందన్నారు. రాష్ట్రపతితో ఆమోదింపజేసి.. 9వ షెడ్యూల్‌లో చేర్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మంత్రివర్గం లేదా అఖిలపక్షం దిల్లీకి వచ్చేందుకు సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. భారత రాష్ట్ర సమితి, భాజపాలో ఉన్న బీసీ నేతలు వాళ్ల అధిష్ఠానంపై ఒత్తిడి పెంచాలి. బీసీల రిజర్వేషన్లకు అడ్డుపడే పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలి. రిజర్వేషన్లపై భాజపా నేతలు మొసలి కన్నీరు కారుస్తున్నారు. తెలంగాణలో కులగణన చూసిన తర్వాతే కేంద్రం కళ్లు తెరిచింది. రాష్ట్ర ఒత్తిడితోనే కేంద్రం జనగణనతో పాటు కులగణనను ప్రకటించిందని పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## గుండెనొప్పితో విద్యార్థి మృతి

**హనమకొండ,జులై14( వెలుతురు):**
హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం కరుణాపురంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల కళాశాలలో విషాదం చోటు చేసుకుంది. గుండె నొప్పితో ఇంటర్ సెకండియర్ విద్యార్థి మృతి చెందాడు. ఇంటర్ ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న బత్తిని మనితేజ (17) గుండె నొప్పితో మృత్యుఒడికి చేరుకున్నాడు. మణితేజ స్వగ్రామం శాయంపేట మండలం ప్రగతి సింగారంగా తెలిసింది.

## జస్టిస్ గవాయ్‌కు స్వల్ప అస్వస్థత

- ఢిల్లీలోని ఆస్పత్రిలో చేరిక



**న్యూఢిల్లీ,జులై14( వెలుతురు):**
సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. దీంతో వెంటనే అతడిని ఆస్పత్రిలో చేర్చారు. తీవ్ర ఇన్ఫెక్షన్ కారణంగా దిల్లీలోని ఓ ఆస్పత్రిలో చేరినట్లు- అధికారిక వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ఆయన చికిత్సకు స్పందిస్తున్నట్లు తెలిపాయి. ఒకటి,రెండు రోజుల్లో విధులకు హాజరవుతారని పేర్కొన్నాయి. 12న హైదరాబాద్‌లోని నల్సార్ న్యాయ యూనివర్సిటీ-స్నాతకోత్సవంలో జస్టియ్ గవాయ్ పాల్గొన్నారు. ఆ తర్వాతే ఇన్ఫెక్షన్ బారిన పడినట్లు తెలుస్తోంది. అదేరోజు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించిన ' భారత రాజ్యాంగ రూపకల్పనలో అంబేడ్కర్' అనే అంశంపై జస్టిస్ గవాయ్ ప్రసంగం చేశారు. బాబాసాహెబ్ డా.బీఆర్ అంబేడ్కర్ -రాజ్యాంగ సభ- భారత రాజ్యాంగం' పేరిట పోస్టల్ కవర్‌ను విడుదల చేశారు. అక్కడి నుంచి ఢిల్లీ చేరుకున్నారు.

https://epaper.velthuru.com

నల్గొండ వెలుతురు

# సుభాష్ సెంటర్లో రామన్నపేట నియోజకవర్గ సాధన కోసం అఖిలపక్షాల ఆధ్వర్యంలో కరపత్రాల విడుదల..

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 14**

సుభాష్ సెంటర్లో ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి,అఖిలపక్ష పార్టీల నాయకులు యువజన విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థులతో కలిపి నియోజకవర్గ సాధన కోసం కరపత్రాలను విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా హాజరైన అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ 2008లో డీలిమిటేషన్ ఉందని రామన్నపేట నియోజకవర్గం రద్దు చేయడం జరిగింది. అయితే పునర్విభజనలో భాగంగా పాత నియోజకవర్గం అయిన రామన్నపేట ను, మళ్లీ నియోజకవర్గంగా చేయడానికి అన్ని విధాల అవకాశాలు, ఆఫీసులు, కోర్టు లు, డిగ్రీ కాలేజ్ ఉన్నందున మనందరం ఐక్యమత్యంతో, ఉండి మన నియోజకవర్గ ఆకాంక్ష అందరికీ ఉందనే విషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వానికి తెలిసేలా కార్యక్రమాలు రూపొందించి మన నియోజకవర్గాన్ని సాధించుకోవాలని అఖిలపక్ష పార్టీల నాయకులు కోరారు. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షత



ఉద్యమ నాయకులు బొడ్డుపల్లి లింగయ్య వహించగా కరపత్రాలు విడుదల చేసిన వారిలో నాయకులు ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే చాంద్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, డీఎస్పీ జిల్లా అధ్యక్షులు, నల్ల నరేందర్ ,ఉద్యమ నాయకులు బొడ్డుపల్లి లింగయ్య ,బిజెపి మండల మాజీ అధ్యక్షులు పల్లపు దుర్గయ్య.సిపిఐ జిల్లా నాయకులుఎర్ర రమేష్, టిడిపి మండల అధ్యక్షులు ఎండి ఫజల్,వర్తక వ్యాపారుల సంఘం నాయకులు పోతరాజు శంకరయ్య,ఉద్యమ నాయకులు రామన్నపేట మాజీ ఉపసర్పంచ్ గంగాపురం యాదయ్య, పిఆర్పిఎస్ మండల అధ్యక్షులు వర్కాల గోపాల్, ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు నోముల శంకర్,
టిఆర్ఎస్వి నాయకులు,జెట్టి శివప్రసాద్, వివిధ పార్టీల నాయకులు బత్తుల సత్తయ్య, బాలగోని గణేష్, శ్రీ రామోజీ నరసింహ చారి, బందెల అశోక్,బాలగోని నరసింహ, కళ్లెం రామచంద్రం, వీరమల్ల ముత్తయ్య, రాపోలు రమేష్, అమరేందర్ రెడ్డి,ఆకటి శంకర్, ఎర్ర బిక్షపతి, చినపాక రమేష్, కూనూరు కృష్ణ, ఆవుల నరేందర్, వీరమల్ల సత్యనారాయణ, ఎస్ తిరుమలేశ్, బాసాని రాజు, మధు,ఉపేందర్, శివ,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ అవార్డు పొందిన వక్కల వెంకటస్వామికి ఘనంగా సన్మానం



**హనుమకొండ వెలుతురు జూలై 14:**

ఇటీవల డాక్టరేట్ అవార్డు పొందిన నాగేంద్రనగర్ జులైవాడకు చెందిన వక్కల వెంకటస్వామిని హనుమకొండ జిల్లా జులైవాడ లో కాంగ్రెస్ పార్టీ 50 డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ అప్సర్ పాష మరియు కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించినారు ఈ సందర్భంగా సయ్యద్ అప్సర్ మాట్లాడుతూ ఇలాంటి అవార్డులు ఎన్నో అందుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ బషీర్ పొట్ల నితిన్ కుమార్ మహమ్మద్ అబ్దుల్ సలీం మేదర్ శ్రీకాంత్ రాము శరత్ తదితరులు పాల్గొన్నారు 50 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ అప్సర్

# డాక్టరేట్ పొందిన వక్కల వెంకటస్వామికి సన్మానించిన హనుమకొండ జిల్లా కోర్టు ఔట్సోర్సింగ్ కార్మికులు





**హనుమకొండ వెలుతురు జూలై 14:**

హనుమకొండ జిల్లా నారాయణగిరి గ్రామ వాస్తవీడు నాగేంద్ర నాగేంద్ర నగర్ లో నివాసం ఉంటున్న వక్కల వెంకటస్వామి ని వరంగల్ హనుమకొండ జిల్లా కోర్టు ఔట్సోర్సింగ్ హౌస్కీపింగ్ కార్మికులు ఘనంగా సన్మానించినారు.కార్మిక పక్షపాతి, జర్నలిస్టు అయిన వక్కల వెంకటస్వామికి అవార్డు రావడం మా కార్మికులకు సంతోషంగా ఉందని మా కార్మికులకు ఎల్లవేళల అండదండలు అందిస్తూ మా కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ మాకు ధైర్యసాహసాలు నింపుతున్న వక్కల వెంకట స్వామికి డాక్టర్ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో సురేందర్ జి రజిత ఈ సుకన్య బి సుకన్య బి రజిత వసంత మరియు కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న అశోక్ కన్స్ట్రాక్షన్ చైర్మన్ మగ్దుంపూర్ అశోక్



**జహీరాబాద్ వెలుతురు జూలై 14:**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పరిది కోహీర్ మండలంలోని మనియర్ పల్లి గ్రామంలో గత ఏప్రిల్ 14 న జరిగిన అంబెడ్కర్ జయంతి ఉత్సవ వేడుకల్లో నిర్వాహకుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా అశోక్ కన్స్ ట్రాక్షన్ వ్యవస్థపక చైర్మన్ మొగ్దుం పూర్ అశోక్ రాజ్యాంగ నిర్మాత బాబాసాహబ్ అంబెడ్కర్ విగ్రహానికి మెట్లు కట్టించి నివాళులు అర్పించడానికి వచ్చే బాబాసాహెబ్ అభిమానులకు సౌలభ్యం కోసం సొంత ఖర్చులతో చేయిస్తానని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి మనియర్ పల్లి గ్రామంలోని అంబెడ్కర్ విగ్రహానికి ఐఎస్టీయూసీ(ఎఫ్) నియోజకవర్గ అధ్యక్షుడు బ్యాగారి రాజ్ ద్వారా పనులను చేయించి మాటను నిలుపున్నారు. ఈ సందర్భంగా మగ్దుంపూర్ అశోక్ గారికి నిర్వాహకులు, అంబెడ్కర్ సంఘం కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం సొంత నిధులతో మెట్లు కట్టించిన అశోక్ కుమార్ కి బ్యాగారి రాజ్ కుమార్ బృందం శాలువకప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీలర్ బ్యాగారి శ్రీనివాస్, మండల దళిత నాయకులు శ్రీకాంత్ మనియర్ పల్లి, బ్యాగారి బాగయ్య, అంబెడ్కర్ యువజన సంఘం నాయకులు, గ్రామస్తులు, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మతపరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకం: బిజెపి

**నల్లగొండ,జులై14( వెలుతురు):**

మతపరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకం అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు స్పష్టం చేశారు. బిసి రిజర్వేషన్లలో ముస్లింలనుచేర్చడాన్ని అంగీకరించబోమన్నారు. భారత్‌లోనే కాకుండా ఉమ్మడి నల్గొండ జిల్లాలో కుటుంబ పాలన నడుస్తోందని రామచందర్ రావు ఆరోపించారు. కుటుంబ పాలనను పారదోలి మోదీ డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తున్నదని ధీమా వ్యక్తం చేశారు. మొదట యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ వెళ్లారు. అనంతరం ఉమ్మడి నల్గొండ జిల్లాలో పర్యటించారు. బీసీల 42 శాతం రిజర్వేషన్లకు తను వ్యతిరేకం కాదని, మత పరమైన రిజర్వేషన్లకు మాత్రమే వ్యతిరేకమని రామచందర్ రావు అన్నారు.

# అంబుజా సిమెంటు పరిశ్రమ నెలకొల్పాలని చూస్తే సహించేది లేదు

- **అనుమతి కోసం ప్రయత్నిస్తే ఒక్క ఇటుక కూడా పేర్వనివ్వము.**
- **పరిశ్రమ ఏర్పాటు చేయాలని చుస్తే మరో మహా పోరాటం తప్పదు.**
- **సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య.**




**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 14**

అంబుజా ఆదాని సిమెంట్ పరిశ్రమ నెలకొల్పాలని చూస్తే, మరో మహా పోరాటం తప్పదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య అన్నారు. సిపిఎం మండల కార్యాలయంలో జరిగిన గ్రామ శాఖ కార్యదర్శుల సమావేశంలో మాట్లాడుతూ, ఆదాని అంబుజా సిమెంట్ పరిశ్రమ నెలకొల్పవద్దని, ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలంతా ముక్తకంఠంగా వ్యతిరేకించినా పరిశ్రమ ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించకుండా నిర్మాణం పేర్లు మార్చుకుంటూ మరో అనుమతుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారని, అలా చేస్తే ఒక్క ఇటుక కూడా పేర్చనివ్వమని, అన్నారు. ప్రజారోగ్యం దెబ్బతింటుందని భావితరాల భవిష్యత్తు ఇబ్బందిగా మారుతుందని, ప్రజలంతా ఆందోళన చేసి తిప్పి కొట్టిన అంబుజా సిమెంట్ పరిశ్రమ పెట్టాలని చూస్తే పరిసర ప్రాంత ప్రజలు తీవ్ర స్థాయిలో తిరగబడతారని అన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే అంబూజ సిమెంట్ పరిశ్రమను నెలకొల్పమని బహిరంగంగా ప్రకటించేలా, కాలుష్య పరిశ్రమ నెల కోల్పకుండా చూసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికార యంత్రాంగం చొరవ తీసుకోవాలని లేని పక్షంలో ఇతర రాజకీయ పక్షాలను,ప్రజలను కలుపుకొని సిపిఎం పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలకు బహిరంగంగా చెప్పకుండా ఎలాంటి అనుమతులు,ఇవ్వకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు బల్గూరి అంజయ్య,మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు, మండల నాయకులు గొరిగె సోములు,గాదె నరేందర్, నీల అయిలయ్య,నాగటి ఉపేందర్,పులి బిక్షం,తాళ్లపల్లి జితేందర్, గంటెపాక శివకుమార్, మునికుంట్ల లెనిన్,గంగాదేవి అంజయ్య,కన్నెబోయిన యాదయ్య, గుండాల ప్రసాద్, శానకొండ వెంకటేశ్వర్లు,గుణగంటి మల్లేశం, జల్లెల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# చేతబడులు చేస్తున్నారన్న అనుమానంతో ఓ అమాయకుని హత్య

- **హత్య కేసులో ముగ్గురు రిమాండ్...**
- **సైదా నాయక్, జహీరాబాద్ డిఎస్పీ వెల్లడి...**



**జహీరాబాద్ వెలుతురు జూలై 14:**

బాణామతి చేస్తున్నాడానే అనుమానం ఓ వ్యక్తి దారుణ హత్యకు దారితీసిందని, ఈ హత్య కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు



రిమాండ్ కు తరలించామని జహీరాబాద్ డిఎస్పీ సైదా నాయక్ తెలిపారు. ఈ సందర్బంగా వారు సోమవారం మధ్యాహ్నం స్థానిక పోలీస్ స్టేషన్ లో మీడియా సమావేశం నిర్వహించి హత్యకు సంభందించిన వివరాలు వెల్లడించారు. వారు మాట్లాడుతూ.. జహీరాబాద్ పట్టణానికి చెందిన మొహమ్మద్ తాజుద్దీన్ ప్రతి అమావాస్య, పౌర్ణమి లకు బాణామతి (బ్లాక్ మ్యాజిక్) చేస్తున్నాడనే అనుమానం తో అతడిని మొహమ్మద్ హాసన్ పలుమార్లు హెచ్చరించడం జరిగింది. అయితే ఇంకా తాజుద్దీన్ బాణామతి చేయడం ఆప లేదన్న అనుమానం తో మస్జీద్ కు నమాజ్ వెళ్తుండగా అతడిని నిందితులు హాసన్, ముకరం లు మోటార్ సైకిల్ మధ్యలో ఎక్కించుకుని పట్టణంలోని చెన్నారెడ్డి కాలనీ లోని చెరుకు తోటలోకి తీసుకెళ్లి అతడిని అర గంట పాటు చిత్ర వధ చేసి, అనంతరం కమ్మ కత్తి తో రెండు సార్లు తాజుద్దిన్ మెడ పై బలంగా వేటు వేయడం తో తీవ్ర రక్త స్రావం అయి మృతి చెందాడు అని జహీరాబాద్ డిఎస్పీ సైదా వివరించారు. తరువాత శవాన్ని నిందితులు హాసన్, ముకరం, అక్బర్ లు కారులో శవాన్ని తీసుకెళ్లి బావిలో వేయడం జరిగింది. వీరు ముగ్గురు పోలీసులకు లొంగిపోయి జరిగిందంతా చెప్పడం, వారు శవాన్ని వెలికి తీయడం జరిగింది. వీరు ముగ్గురిని కోర్ట్ కి హాజరు పరిచి రిమాండ్ కు తరలించారు. వీరి వద్ద నుండి ఈ హత్య కు వాడిన ఒక కారు, మూడు బైక్ లు, ఒక కమ్మ కత్తి, మూడు సెల్ ఫోన్ లను పోలీసులు స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ఈ మీడియా సమావేశలో జహీరాబాద్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివ లింగం, పట్టణ సబ్-ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్ వారి సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ కాలనిలో రోడ్డు డ్రైనేజ్ కాలువల కోసం విన్నపాలు

- **సానుకూలంగా స్పందించన ఎంపీ సురేష్ కుమార్ షేట్కర్...**
- **స్థానిక ఎమ్మెల్యే మాణిక్ రావు..**
- **మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చంద్రశేఖర్...**







**జహీరాబాద్ వెలుతురు జూలై, 14:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ పరిధిలోని జర్నలిస్ట్ కాలనిలో రోడ్లు డ్రైను కాలువలు ఏర్పాటు చేయాలని ఏపీయూడబ్ల్యూజే జహీరాబాద్ డివిజన్ కన్వీనర్ సిద్దన్న పటేల్, జహీరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మొహమ్మద్ మినాజ్, శ్రీనివాస్ రెడ్డిలు జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కర్, అదేవిధంగా ఎమ్మెల్యే మాణిక్ రావు, మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చంద్రశేఖర్ కు వినతి పత్రాలు అందజేశారు. అంతేకాకుండా కాలనీ ఏర్పాటై మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకు రోడ్డు, డ్రైన్ అంటూ ఏవి లేవు. చిన్నపాటి వర్షం పడితే వీధి అంత బురదమాయంగా మారుతోంది. కావున జర్నలిస్ట్ కాలనిలో నెలుకొన్న పలు సమస్యలను పరిష్కరించి వెంటనే కాలనిలో రోడ్డు, మురికి కాలువ నిర్మించాలని టియుడబ్ల్యూజె జహిరాబాద్ నాయకులు ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం వారు సానుకూలంగా స్పందించి రోడ్డు, కాలువ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో యూనియన్ నాయకులు సత్యనారా యణ రెడ్డి, రాజేష్,బస్వరాజ్ మహబూబ్ గౌరి, శంషోద్దీన్ ఏజాజ్ బాషా, నషీర్, జగదీశ్వర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# చిరు వ్యాపారి బోశెట్టి శ్రీనివాస్ దహన సంస్కారాలకు ఆర్థిక సాయం అందజేసిన గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మి గౌడ్

- **శ్రీనివాస్ పార్థివదేహానికి నివాళులర్పించిన సమ్మయ్య గౌడ్.**



**కేసముద్రం వెలుతురు జూలై 14:**

కేసముద్రం మున్సిపాలిటీ అమీనాపురం గ్రామం హనుమంతరావు కాలనీకి చెందిన బోశెట్టి శ్రీనివాస్ గుండెపోటుతో మృతి చెందారు.ఈ నేపథ్యంలో దహన సంస్కారాలకు ఆ నిరుపేద కుటుంబం ఇబ్బంది పడుతున్నారని స్థానికులు సమ్మయ్య గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన చిలువేరు సమ్మయ్య గౌడ్ బాధితుడి ఇంటికి చేరుకొని శ్రీనివాస్ పార్థివ దేహానికి ఘనంగా నివాళులర్పించారు. బాధితుడి కుటుంబ సభ్యులు మృతుని భార్య నర్సమ్మ, కుమారులు అశోక్,హరి లను ఓదార్చి ధైర్యం చెప్పారు.మృతుడి కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటానని దహన సంస్కారాలకు 5,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలు ఏ కష్టంలో ఉన్న తన దృష్టికి తీసుకువస్తే తన వంతు సాయంగా సహాయం చేస్తానని తెలిపారు. నిరుపేద కుటుంబాల పట్ల చిలువేరు సమ్మయ్య గౌడ్ చూపుతున్న దాతృత్వానికి కాలనీ వాసులు సమ్మిగౌడ్ ను ఈ సందర్భంగా అభినందించారు.. సమ్మిగౌడ్ తో పాటు ఎర్రం శెట్టి అశోక్,ఎండి పాషా,నరేష్,సాంబ, ఇమ్రాన్,సురేష్,పవన్, వెంకట్,మహేష్, గణేష్,రంజిత్, శ్రీకాంత్,రమేష్,శేఖర్, దేవా,హరి సింగ్,సన్నీ, శ్రీకాంత్, నాగరాజు, సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

# అంతంపేట గ్రామ మాజీ సర్పంచ్ జాన్ నాయక్ మృతి

**వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన కంచుకట్ల సంపత్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు**



**గట్టుప్పల్ వెలుతురు జూలై 14:**

నల్గొండ జిల్లా గట్టుప్పల్ మండలం అంతంపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జాను నాయక్ అనారోగ్యంతో ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు స్వర్గస్తులైనారని తెలియజేయుటకు చింతిస్తున్నాము జాను నాయక్ అంతంపేట గ్రామానికి ఎనలేని సేవలు చేసినారని వారి సేవలను కొనియాడుతూ ఆయన మృతి పట్ల కాంగ్రెస్ పార్టీకి తీరని నష్టం జరిగిందని గట్టుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నామనీ జగన్నాథం అన్నారు. అదేవిధంగా మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచుకట్ల సంపత్ జాను నాయక్ కుటుంబాన్ని ఓదారుస్తూ తన సొంత నిధుల నుండి పదివేల రూపాయల 10,000/ఆర్థిక సాయం చేసినారు .ఈ కార్యక్రమంలో వెల్మకన్నె గ్రామానికి చెందిన రావుల పర్వతాలు గట్టుప్పల్ మండలం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు, భీమనపల్లి రాములు నామాపురం గ్రామ ఉపసర్పంచ్ అంతంపేట గ్రామ మాజీ ఎంపీటీసీ శంకర్ నాయక్ మాజీ సర్పంచ్ శేఖర్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు దాసరి ఐలయ్య, చందు వెంకటేశం పాల్గొని పార్థివ దేహం పై పూలమాలలు వేసి వారి పవిత్రఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేశారు వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు పెంచిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ

**జహీరాబాద్ వెలుతురు జూలై 14:**



ఉమ్మడి మెదక్ జిల్లా నియోజకవర్గాల వారిగా గాంధీ భావన్ లో మంత్రి పొన్నాం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ పార్టీ మండల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుల సమావేశంలో మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ ఎ.చంద్రశేఖర్ పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ జెండా మోసిన వారికే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని మరియు ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమా కార్యక్రమాలను ప్రజలందరికీ తెలిసే విధంగా పార్టీని బలోపేతం చేయాలని మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు పెంచిన ఏకైక పార్టీ మన కాంగ్రెస్ పార్టీ అని వారు అన్నారు. అనంతరం మాజీ మంత్రి డాక్టర్ ఏ. చంద్రశేఖర్, జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి పొన్నాం ప్రభాకర్ ను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవ రెడ్డి, ఫిషరీస్ ఫెడరేషన్ కార్పొరేషన్ ఛైర్మెన్ మెట్టు.సాయి కుమార్, మండల అధ్యక్షులు హన్మంత్ రావ్ పాటిల్, రామ లింగారెడ్డి, మాక్సూద్ అహ్మద్, పట్టణ అధ్యక్షులు కండేం నర్సింలు, కాంగ్రెస్ నాయకులు హుగ్గేలి రాములు, ముర్జల్, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాయచోటి రోడ్డు ప్రమాదంపై సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి

### - క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం

**అమరావతి జూలై 14 వెలుతురు :**
అన్నమయ్య జిల్లాలో రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పుల్లంపేట మండలం రెడ్డిచెరువు కట్టపై మామిడి లోడుతో వెళ్తున్న లారీ బోల్తాపడి 9 మంది మృత్యువాత పడటంపై విచారం వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో 9 మంది చనిపోయారని, గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందిస్తున్నామని అధికారులు సీఎంకు తెలిపారు. రాజంపేట నుంచి రైల్వే కోడూరుకు వీరు ప్రయాణిస్తున్న సమయంలో రాత్రి ఈ ప్రమాదం చోటు చేసుకుందని అధికారులు సీఎంకు వివరించారు. మృతులంతా రైల్వేకోడూరు సెట్టిగుంట ఎస్టీ కాలనీకి చెందిన కూలీలని తెలియడంతో సీఎం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కూలీ పనులకు వెళ్లి ఇంటికి వచ్చే సమయంలో మృత్యువాత పడటం బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గాయపడిన వారికి నాణ్యమైన వైద్య చికిత్స అందించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

## తల్లికి వందనం డబ్బులు తిరిగి ఇచ్చేసిన ఓ మహిళ

**అమరావతి జూలై 14 వెలుతురు :**
పేదరికం కారణంగా ఏ విద్యార్థి చదు వుకు దూరం కాకూడదనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం తల్లి వందనం పథకాన్ని అమలు చేస్తోంది. మరింత ఉన్నతంగా ఆలోచించిన ఓ మాతృమూర్తి ఆ డబ్బుల్ని బిడ్డ చదువుతున్న పాఠశాల బాగుకే విని యోగించాలని తిరిగి ఇచ్చేశారు. ఈ ఆదర్శ ఘటన గార మండలం కళింగ పట్నం – మత్స్యలేశం ప్రభుత్వ ప్రాథమి కోన్నత పాఠశాలలో జరిగింది. గ్రామానికి చెందిన ఓ మహిళ తన కుమారుడు స్థానిక పాఠశాలలో రెండో తరగతి చదువుతున్నాడు. ఆమెకు తల్లి వందనం పథకం కింద ప్రభుత్వం రూ.13 వేలు ఇచ్చింది. ఆ మొత్తానికి మరో రూ.2 వేలు కలిపి మొత్తం రూ.15 వేలు పాఠశాల అభివృద్ధికి వినియోగించాలని తిరిగి ఇచ్చేశారు. 'ప్రభుత్వం మా అబ్బాయి చదువుకునేందుకు అన్ని సౌకర్యాలు సమ కూరుస్తోంది. ఏకరూప దుస్తులు, బూట్లు ఇచ్చింది. మధ్యాహ్నం భోజనం పెడుతు న్నారు. అవి చాలు. ఈ డబ్బులు అవ సరం లేదు. పాఠశాల అభివృద్ధికి వాటిని వినియోగించండి' అని ఈ నెల 10న పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం అనంతరం ప్రధానోపాధ్యా యుడు సుధీరకు అందజే శారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ విషయం సామాజిక మాధ్యమాల్లో చక్కెర్లు కొడుతోంది.

## మళ్లీ తెరపైకి కేబినెట్ విస్తరణ



**హైదరాబాద్, జూలై 14 వెలుతురు :**
తెలంగాణ కాంగ్రెస్ లో రాజకీయాలు నిరంతరం వేడిపుట్టిస్తూనే ఉంటాయి. మంత్రి వర్గ విస్తరణ అధినాయకత్వం ఎలాగోలా పూర్తి చేసింది. రేవంత్ రెడ్డి కేబినెల్ లో మొన్నటి వరకూ మొత్తం ఆరు పోస్టులు ఖాళీగా ఉండగా అందులో మూడింటిని మాత్రమే భర్తీ చేశారు. ఎస్సీలో మాల, మాదిగ సామాజికవర్గానికి చెందిన నేతలతో పాటు బీసీ సామాజికవర్గానికి చెందిన నేతకు ఇచ్చారు. మంత్రివర్గం విస్తరణ జరిగిన వెంటనే కొంత అసంతృప్తులు బయటకు వచ్చినప్పటికీ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్ ఛార్జి మీనాక్షినటరాజన్ లు అసంతృప్త నేతలను బుజ్జగించారు. స్థానికసంస్థల ఎన్నికల తర్వాత మిగిలిన మూడు పోస్టులను భర్తీ చేస్తామని పార్టీ హైకమాండ్ చెబుతుంది. అయితే తనకు మంత్రి పదవి దక్కని నేతలు మాత్రం పార్టీ కార్యక్రమాలకు దూరంగానే ఉంటున్నారు. తమ నియోజకవర్గానికి మాత్రమే పరిమితమవుతున్నారు. అంతే తప్ప తాము రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై వారు స్పందించడం లేదు. భవిష్యత్ లోనూ మంత్రి పదవి దక్కుతుందన్న గ్యారంటీ మాత్రం లేదని తెలిసిన తర్వాత పూర్తిగా నిరుత్సాహంలో పడిపోయారు. అందులో ప్రధానంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఒకరు. ఆయన తనకు మంత్రి పదవి తప్పకుండా వస్తుందని భావించారు. ఎన్నికలకు ముందు బీజేపీ నుంచి కాంగ్రెస్ లో చేరిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు నుంచి పోటీ చేసి విజయం సాధించారు. అయితే అనేక కారణాల వల్ల ఆయనకు మంత్రి పదవి దక్కలేదు.. తనకు మంత్రి పదవి వస్తుందని, హోంమంత్రి పదవి ఆశిస్తున్నట్లు కూడా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మీడియా చిట్ చాట్ లో అన్నారంటే ఆయన ఎంత కాన్ఫిడెన్స్ గా ఉన్నారో అర్థమవుతుంది. తనతో పాటు బీజేపీ నుంచి కాంగ్రెస్ లో చేరిన గడ్డం వివేక్ కు మంత్రి పదవి దక్కినా తనకు దక్కకపోవడానికి ప్రధాన కారణం రెడ్డి సామాజికవర్గమేనని అందరికీ తెలుసు. దీంతో పాటు జిల్లా కూడా ఒక కారణం. ఇప్పటికే నల్లగొండ జిల్లా నుంచి తన సోదరుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డితో పాటు ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ఉన్నారు. మరో పదవి ఇవ్వాలంటే ఒక కుటుంబంలో ఇద్దరికి అనేది పార్టీ హైకమాండ్ కు కూడా ఇబ్బందికరంగా మారింది. అందువల్లనే మొన్న మంత్రి వర్గ విస్తరణలో రెడ్డి సామాజికవర్గాన్ని పూర్తిగా పక్కన పెట్టేశారు.. ఇక ఇప్పుడు త్వరలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరగనుంది. మంత్రివర్గంలో ముస్లిం సామాజికవర్గానికి చెందిన వారు లేరు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత రానున్న మూడు పోస్టులు కూడా ప్రాంతాల పరంగా, సామాజికపరంగా ఇతరులకు కేటాయించే అవకాశముందన్న సమాచారం అందడంతోనే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సైలెంట్ గా ఉన్నారని తెలిసింది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల వరకూ కొంత సంయమనాన్ని పాటించి తర్వాత రాజగోపాల్ రెడ్డి తన అసంతృప్తిని బహిరంగంగా వెళ్ల గక్కే అవకాశముంది. చూస్తుంటే ఆ మూడు పోస్టులను కూడా ఇతర సామాజికవర్గాలకు, బలహీనవర్గాలకు కేటాయించి రెడ్ల వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టేయాలన్న యోచనలో హైకమాండ్ ఉన్నట్లు తెలిసింది. మొత్తం మీద మంత్రి పదవులపై ఆశలు పెట్టుకున్న రెడ్డి సామాజికవర్గం నేతలకు మాత్రం ఈసారి కూడా ఆశాభంగమే ఉంటుందన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

## మా పనుల బిల్లును చెల్లించండి

### - మన ఊరు- మన బడి కాంట్రాక్టర్లు

**హైదరాబాద్ జూలై 14 వెలుతురు :**
మన ఊరు – మన బడి పథకములో ప్రభుత్వ పాఠశాలలో చేసిన పనులకు బిల్లులు ఇవ్వలేదని మన ఊరు– మన బడి కాంట్రాక్టర్లు వాపోయారు. సోమవారం నాడు పాఠశాల విద్యా కమిసనర్ కార్యాయలం ముందు నిరసనకు దిగారు. నిరసనకారులు మాట్లటాడుతూ గత ప్రభుత్వ హయాములో 2022–23 విద్యా సంవత్సరములో మన ఊరు – మన బడి పథకము కింద, పలు రకాల అభివృద్ధి పనులు చేసాం. అదనపు తరగతి గదులు, మరుగు దొడ్లు, భోజన శాలలు, ప్రహరీ గోడలు, మంచినీటి సంపులు నిర్మించి తదితర అభివృద్ధి పనులు చేపట్టాము. రాష్ట్ర వ్యాప్తంగా చిన్న, చితక కంట్రాక్టర్ల మైన మేము వందల సంఖ్యలో పాఠశాలలను అప్పులు చేసి అభివృద్ధి పనులు చేపట్టాము. చేపట్టిన పనులు వివరాలను ఇంజనీరింగ్ అధికారులు మెజర్ మెంట్ బుక్ (%వీ.దీ%) లలో రికార్డ్ చేసి ఆన్లైన్ లో నమోదు చేశారు. ఈ ప్రభుత్వం గత రెండు సంవత్సరాల నుండి బల్లలు ఇవ్వరపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇప్పటికే పలువురు బిల్లులు రాకపోవడంతో, ఆర్థిక భారంతో ఆత్మహత్యలు చేసుకున్నారు. నిలిచి పోయిన బిల్లులను ప్రభుత్వం ద్వారా ఇప్పించాలని కోరారు.

# ప్రభుత్వ కార్యాలయాలకు సత్రాలే దిక్కా...

**మెదక్, జూలై 14 వెలుతురు :**
నిత్యం రద్దీగా ఉండే కొమురవెల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు ఆలయసత్రాలే దిక్కయ్యాయి. సిద్దిపేట జిల్లా కేంద్రానికి చేరువలో ఉండటం, రాజీవ్ రహదారిని అనుకోని రెవెన్యూ గ్రామాలు ఉండడం ఈ మండలానికి భలే డిమాండ్ ఉంటుంది. కానీ రెవెన్యూ కార్యాలయానికి భవనం నిర్మించేందుకు ప్రభుత్వ స్థలం లేదంటూ అధికారులు సాకు చెప్పడం పట్ల పలు విమర్శలు వినిపిస్తున్నాయి.కొమురవెల్లి మండలంగా ఏర్పడి 10 సంవత్సరాలు గడిచినప్పటికీ పోలీస్ స్టేషన్ కు మాత్రమే స్థలం కేటాయించి భవన నిర్మాణం జరిగింది. మండల పరిషత్ కార్యాలయం ఆలయసత్రం భవనంలోనే కొనసాగుతుండగా ప్రవేటు అద్దె భవనంలో తహసిల్దార్ కార్యాలయం కొనసాగుతుంది. తహసిల్దార్ భవనం ఖాళీ చేయాలంటూ ఓనరు ఇటీవలే ఆదేశించినట్లు తెలిసింది. అయితే మరెఎక్కడ కార్యాలయానికి సరిపడే భవనాలు లేకపోవడంతో ఆ భవనాన్ని అధికారులు ఖాళీ చేయలేకపోతున్నారు.ఇదివరకు పోలీస్ స్టేషన్ కొనసాగిన ఆలయ భవనంలోకి తహసిల్దార్ కార్యాలయాన్ని మార్చేందుకు ఆలయ అధికారులు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో ఉన్నతాధికారులకు నివేదిక పంపించారు. మండల విద్యాధికారి కార్యాలయం స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో కొనసాగుతుండగా, వ్యవసాయ శాఖ కార్యాలయం రైతు వేదికలో కాలమెల్లదిస్తుంది. ఐకెపి భవనానికి గ్రామైక్య సంఘం భవనం సరిపడింది. నిత్యం




ప్రజలకు అవసరమైన మిషన్ భగీరథ, పంచాయతీరాజ్, కార్యాలయాల ఊసే లేదు. తహసిల్దార్ కార్యాలయం కొనసాగుతున్న భవనానికి సుమారు రూ.10 లక్షలు అద్దె బకాయి ఉండటం ఖాళీ చేయడానికి ప్రధాన కారణమని స్థానికులు తెలిపారు. ఆధ్యాత్మిక రంగంలో అత్యంత పేరుగాంచిన కొమురవెల్లి రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ భూమి లేదంటూ అధికారులు చెప్పటం పట్ల పలువురు విమర్శలు చేస్తున్నారు. సామూహిక ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం కోసం సుమారు 2 ఎకరాల భూమి అవసరం ఉంటుందని అందుకు సంబంధించిన భూసేకరణ జరగకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి, నాయకుల పట్టింపులేనితనానికి నిదర్శనమని స్థానికులు మండిపడుతున్నారు. ఆలయా భవనాలలో కొనసాగుతున్న కార్యాలయాల్లో వసతులు లేమి ప్రజలకు అసౌకర్యంగా మారిందని జిల్లా అధికారులు జోక్యం చేసుకొని కార్యాలయాల ఏర్పాటుకు కృషి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. మండల కేంద్రం ఏర్పాటైనప్పటి నుండి తహసిల్దార్ కార్యాలయం ప్రైవేటు అద్దె భవనంలో కొనసాగుతుంది. అద్దె చెల్లింపులో జాప్యం అవడం వల్లనే ఓనరు ఖాళీ చేయాలని ఒత్తిడి చేస్తున్న విషయం నిజమే. ప్రస్తుతానికి కార్యాలయానికి సరిపడే భవనం మరెక్కడ లేకపోవడంతో ఇదివరకు పోలీస్ స్టేషన్ కొనసాగిన భవనాన్ని అద్దెకి ఇవ్వాలంటూ ఆలయ అధికారులకు నివేదిక పంపించాం. త్వరలోనే కార్యాలయాన్ని ఖాళీ చేసి ఆలయ సత్రంలోకి మార్చుతాం. సామూహిక ప్రభుత్వ భవనాలు నిర్మించేందుకు స్థలాన్ని పరిశీలిస్తున్నము. భూ సేకరణ చేసి జిల్లా అధికారులకు నివేదిక అందిస్తాం.

# రాజాసింగ్... లక్ష్మణ... నెక్స్ట్ ఎవరు

**హైదరాబాద్, జూలై 14 వెలుతురు :**
బీజేపీ అంటేనే క్రమశిక్షణ గల పార్టీ. అధికారం కోసం, పదవుల కోసం కాకుండా సిద్ధాంతం కోసం పనిచేసే కార్యకర్తలు ఉంటారు. కానీ, మోదీ ప్రధాని అయ్యాక దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలోకి వచ్చింది. ఇందుకోసం బీజేపీ వివిధ పార్టీల్లోని కీలక నాయకులను చేర్చుకుంది. దీంతో పార్టీ సిద్ధాంతం పక్కకుపోయింది. దీంతో పాత కొత్తల కలయిక కొన్ని రాష్ట్రాల్లో పార్టీకి ఇబ్బందిగా మారుతోంది. తెలంగాణలో కూడా అదే పరిస్థితి నెలకొంది. ఇందుకు మొన్న రాజాసింగ్, ఈ రోజు లక్ష్మణ్ చేసిన వ్యాఖ్యలే నిదర్శనం.తెలంగాణలో 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీజేపీ బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ముఖ్యమంత్రిగా చేస్తామని హామీ ఇచ్చింది. ప్రధా మోదీ స్వయంగా ప్రకటించారు. ఈ ప్రకటన రాజకీయ చర్చకు దారితీసింది. ఈ క్రమంలో తాజాగా బీజేపీ నేత కె.లక్ష్మణ్, ఇతర రాష్ట్రాల్లో బీసీలను ముఖ్యమంత్రులుగా నియమించిన చరిత్రను గుర్తు చేస్తూ, ఈ హామీని పునరుద్ఘాటించారు. అదే సమయంలో, ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా, దానిని జాతీయ నాయకత్వం ఆమోదించడం కూడా రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.బీజేపీ తెలంగాణలో బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ముఖ్యమంత్రిగా నియమిస్తామని 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రకటించింది. ఈ హామీని పునరుద్ఘాటిస్తూ, బీజేపీ నేత కె.లక్ష్మణ్, ఇతర రాష్ట్రాల్లో బీసీ నేతలను ముఖ్యమంత్రులుగా చేసిన చరిత్రను ఉదాహరణగా చూపారు. ఈ ప్రకటన తెలంగాణలో బీసీ ఓటర్లను ఆకర్షించే లక్ష్యంతో చేసిన రాజకీయ వ్యూహంగా కనిపిస్తుంది, ఎందుకంటే రాష్ట్రంలో బీసీలు జనాభాలో సగానికి పైగా ఉన్నారు. బీసీ ఓటర్లు



రాజకీయంగా నిర్ణయాత్మక శక్తిగా ఉన్నారు. బీజేపీ ఈ హామీ ద్వారా బీసీ సమాజాన్ని ఏకతాటిపైకి తెచ్చి, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలతో పోటీ పడేందుకు ప్రయత్నిస్తోంది. అయితే, ఈ హామీ నిజమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుందా లేక ఎన్నికల వ్యూహంగా మాత్రమే పరిమితమవుతుందా అనేది చర్చనీయాంశం.గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాను రాష్ట్ర బీజేపీ జాతీయ నాయకత్వానికి పంపింది, దానిని జాతీయ నాయకత్వం ఆమోదించింది. ఈ రాజీనామా బీజేపీలో అంతర్గత ఇబ్బందులను సూచిస్తుంది. రాజాసింగ్ రాజీనామా వెనుక బీసీ నాయకత్వాన్ని ప్రోత్సహించే ఉద్దేశం ఉందా లేక ఇతర రాజకీయ కారణాలు ఉన్నాయా అనేది స్పష్టంగా తెలియలేదు. ఈ రాజీనామా బీసీ సీఎం హామీతో నేరుగా సంబంధం కలిగి ఉందా అనేది ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.కె.లక్ష్మణ్, బీజేపీ ఇతర రాష్ట్రాల్లో బీసీలను ముఖ్యమంత్రులుగా నియమించిన చరిత్రను ఉదహరించారు. ఉదాహరణకు, ఉత్తరప్రదేశ్‌లో కల్యాణ్ సింగ్, బిహార్‌లో నితీష్ కుమార్ (సంబంధిత సమయంలో బీజేపీ మిత్రపక్షం) వంటి బీసీ నేతలు ముఖ్యమంత్రులుగా పనిచేశారు. తెలంగాణలో కూడా బీజేపీ గతంలో బీసీ నేతలైన చలపతిరావు, బండారు దత్తాత్రేయ, బండి సంజయ్‌లను రాష్ట్ర అధ్యక్షులుగా నియమించింది. అయితే బీఆర్ఎస్, కాంగ్రెస్ మాత్రం తాజాగా బీసీకి అధ్యక్ష పగ్గాలు అప్పగించకపోవడాన్ని తప్పు పడుతున్నాయి రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బీజేపీ బీసీలపై "మొసలి కన్నీరు" కారుస్తోందని, రాష్ట్ర అధ్యక్ష పదవిని బీసీలకు ఇవ్వలేదని ప్రశ్నించారు.ఇదిలా ఉంటే.. బీజేపీ అధ్యక్ష పగ్గాలు ఆ పార్టీలో అంతర్గత ఒత్తిడికి దారితీసినట్లు తెలుస్తోంది.గతంలో బీసీ నేతలైన ఈటల రాజేందర్, డీకే.అరుణ, ధర్మపురి అర్వింద్ వంటి వారిని ప్రముఖ పదవులకు పరిగణించినప్పటికీ, రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం బీసీ నేతను ఎంపిక చేయకపోవడం విమర్శలకు దారితీసింది. ఈ క్రమంలో బీసీ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా, తాజాగా ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్ బీసీ ముఖ్యమంత్రి అంటూ చేసిన వ్యాఖ్యలు అసలు బీజేపీలో ఏం జరుగుతోంది అన్న చర్చకు దారితీశాయి.

# మాటల మంటలు

**హైదరాబాద్, జూలై 14 వెలుతురు :**
రైతులకు ఎవరు ఏం చేశారు చర్చిద్దాం రండి అంటూ ఇటీవల తెలంగా సీఎం రేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు, బీజేపీ నేత, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి సవాల్ చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్‌ను స్వీకరించారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌కు జూలై 8న రావాలని ప్లేస్, టైం ఫిక్స్ చేశాడు. కానీ ఆరోజు రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. కేటీఆర్ వచ్చి.. సీఎంను నాలుగు మాటలు అని వెళ్లిపోయాడు. ఇక ఇప్పుడు కేసీఆర్ కూతురు, జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్యే కల్వకుంట్ల కవిత రంగంలోకి దిగారు. అన్నతో కాని పని నేను చేస్తా అన్నట్లు ఆమె కూడా సీఎం రేవంత్‌రెడ్డికే సవాల్ విసిరారు.తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని బహిరంగ చర్చకు సవాల్ చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీల అమలుపై ప్రశ్నలు సంధించారు. అంతేకాక, ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు లేఖ రాశారు. ఈ సందర్భంగా కవిత, పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో మహిళలతో వచ్చి చర్చించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు.కల్వకుంట్ల కవిత, కాంగ్రెస్ ప్రభుత్వం 2023 ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, ముఖ్యంగా మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం, ఆసరా పెన్షన్ల రెట్టింపు, ఇతర సంక్షేమ పథకాల అమలు వైఫల్యంపై సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. భద్రాద్రి జిల్లా కొత్తగూడెంలో తెలంగాణ జాగృతి



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి డైవర్షన్ రాజకీయాలు చేస్తూ, మాజీ సీఎం కేసీఆర్‌ను అసెంబ్లీకి రమ్మని అనవసరంగా రాగం తీస్తున్నారని విమర్శించారు. మహిళల హక్కుల కోసం పోరాడుతూ, కవిత పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్‌కు మహిళలతో వచ్చి హామీలపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నట్లు సవాల్ విసిరారు.కవిత, భద్రాచలం దేవస్థానం పరిధిలోని ఐదు గ్రామాలు (సుమారు 1,000 ఎకరాల ఆలయ భూములతో సహా) ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన అంశాన్ని లేవనెత్తారు. ఈ గ్రామాలను తిరిగి తెలంగాణకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, ఆమె ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుతోపాటు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖలు రాస్తున్నట్లు ప్రకటించారు. ఈ గ్రామాల విలీనం, ఆంధ్రప్రదేశ్ రీఆర్గనైజేషన్ యాక్ట్ 2014లో భాగంగా జరిగినప్పటికీ, తెలంగాణ ప్రజల స్వాభిమానంతో ముడిపడిన అంశంగా కవిత దీనిని హైలైట్ చేశారు. ఈ గ్రామాల విషయంలో కవిత డిమాండ్, తెలంగాణ సెంటిమెంట్‌ను రాజకీయంగా ఉపయోగించే ప్రయత్నంగా కనిపిస్తుంది. రాష్ట్ర విభజన తర్వాత ఆస్తులు, నీటి వనరులు, మరియు ఇతర విషయాలపై తెలంగాణ. ఆంధ్రప్రదేశ్ మధ్య వివాదాలు కొనసాగుతు న్నాయి. కవిత ఈ అంశాన్ని లేవనెత్తడం ద్వారా, తెలంగాణ ప్రజల స్వాభిమానాన్ని కాపాడే నాయకురాలిగా తన ఇమేజ్‌ను బలోపేతం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.కవిత సవాల్, ఐదు గ్రామాల డిమాండ్, బీఆర్ఎస్ రాజకీయంగా బలహీనంగా ఉన్న సమయంలో వచ్చాయి. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ చేతిలో ఓటమి తర్వాత, బీఆర్ఎస్ తన రాజకీయ ఉనికిని నిలబెట్టుకోవడానికి కృషి చేస్తోంది. కవిత తెలంగాణ జాగృతి ద్వారా సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలను చురుకుగా నిర్వహిస్తూ, ప్రజల్లో తమ పార్టీ ఇమేజ్‌ను మెరుగుపరచడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ సందర్భంగా, ఆమె రేవంత్ రెడ్డిని టార్గెట్ చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపిస్తూ, ప్రజల అసంతృప్తిని రాజకీయంగా ఉపయోగించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. రాష్ట్ర విభజన తర్వాత, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య ఆస్తుల విభజన, నీటి వనరులు, ఇతర సమస్యలపై చర్చలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో, కవిత ఐదు గ్రామాల డీమెర్జర్ డిమాండ్, రెండు రాష్ట్రాల మధ్య సమన్వయాన్ని సంక్లిష్టం చేసే అవకాశం ఉంది. సీఎంలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడు 2024 జూలై 6న హైదరాబాద్‌లో సమావేశమై, విభజన సమస్యలను పరిష్కరించడానికి రెండు కమిటీలను ఏర్పాటు చేశారు. అయితే, కవిత లేఖ ఈ చర్చలను మరింత సంక్లిష్టం చేయవచ్చు, ఎందుకంటే గ్రామాల డీమెర్జర్ అనేది చట్టపరమైన, రాజకీయంగా సున్నితమైన అంశం.

## కల్తీ కల్లు తాగిన భార్యాభర్తలకు అస్వస్థత

**హైదరాబాద్, జూలై 14 వెలుతురు :**
జీడిమెట్లలో కల్తీ కల్లు కలకలం రేపింది. నిజామాబాద్ జిల్లా భోపాల్‌కు చెందిన భార్యాభర్తలు రామ్ రెడ్డి నగర్‌లోని కల్లు దుకాణంలో కల్లు తాగి అస్వస్థతకు గురయ్యారు. లచ్చిరాం, సాక్రిభాయ్ దంపతులు రెండు రోజుల క్రితం గాజుల రామారంలో నివసిస్తున్న తమ కూతురు రేఖ దగ్గరికి వచ్చారు. కల్లు అలవాటు ఉండటంతో ఆదివారం సాయంత్రం వారు కల్లు తాగారు. కాళ్లు, చేతులు లాగడం, పిచ్చిగా ప్రవర్తించడంతో వారిని కుటుంబ సభ్యులు గాంధీకి తరలించారు.

# కుట్రలు, కుతంత్రాలే వైకాపా ధ్యేయం

**- అభివృద్ధి, సంక్షేమం మా లక్ష్యం**

**- మంత్రి గొట్టిపాటి రవి కుమార్**



**ఒంగోలు, జూలై14( వెలుతురు):**
అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. ప్రకాశం జిల్లా కనిగిరిలో మంత్రి డీబీవీ స్వామితో కలిసి పర్యటించారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. 33/1 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌కు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ.. కుట్రలు, కుతంత్రాలే ధ్యేయంగా వైకాపా వ్యవహరిస్తోందని విమర్శించారు. పల్నాడు, బంగారుపాళ్యం, గుడివాడ వంటి ఘటనలు జగన్ కుతంత్రాల్లో భాగమే అన్నారు. ఇకపోతే పేర్ని వ్యాఖ్యలు దుర్మార్గమని వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో విద్యుత్ చార్జీలు పెంచే ప్రసక్తే లేదని,ఇచ్చిన మాట ప్రకారం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. జగన్ పాలనలో విద్యుత్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని, తమ ప్రభుత్వం వచ్చాక విద్యుత్ వ్యవస్థను గాడిలో పెట్టి ప్రజలకు, రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నామని తెలిపారు. సోలార్ విద్యుత్ పరిశ్రమల ఏర్పాటు ద్వారా విద్యుత్ కొరతను అధిగమించేలా చర్యలు చేపడతామని చెప్పారు. మంత్రి డీబీవీ స్వామి మాట్లాడుతూ.. ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నారు. ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లగలిగితేనే జగన్ కుట్రలను ఛేదించగలమని చెప్పారు. అరాచకం-విధ్వంసంతో జగన్ చేసే కుట్రలను అభివృద్ధి-సంక్షేమంతో తిప్పికొడతామన్నారు.

# నిరాశా నిస్పృహల్లో జగన్, వైకాపానేతలు

**- అందుకే కారుకూతలు కూస్తున్నారు: దేవినేని**



**విజయవాడ, జూలై14( వెలుతురు):**
జగన్, వైసీపీ నేతలు తీవ్ర ఫ్రస్ట్రేషన్‌లో ఉన్నారని.. అందువల్లనే రాష్ట్రంలో గందరగోళం సృష్టించేందుకు కుట్రలు పన్నుతున్నారని మాజీ మంత్రి దేవినేని ఉమ మహేశ్వరరావు మండిపడ్డారు. ఈ మేరకు జగన్ మోహన్ రెడ్డిపై దేవినేని ఉమ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్‌మోన్ రెడ్డి, వైసీపీ నేతలకు ఏం పోయే కాలం వచ్చిందని దుయ్యబట్టారు. పల్నాడు, బంగారుపాళ్యం, గుడివాడ వంటి ఘటనలు జగన్ కుతంత్రాల్లో భాగమే అని ఆరోపించారు. అహంకారం, మదం, ఒళ్ళు బలుపుతో చంద్రబాబు నాయుడు వయస్సుపై, స్పీకర్ అయ్యన్న, కొల్లు రవీంద్రలపై పిచ్చికూతలు కూస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ నేతలకు ప్రజల్లోకి వెళ్లే దమ్ము ధైర్యం లేక పార్టీ మీటింగ్‌లు, ప్రెస్‌మీట్‌లు పెట్టి పిచ్చికూతలు కూస్తున్నారన్నారు. ఇటు-వంటి మాటలు మాట్లాడి జైల్లో పెడితే సానుభూతి పొందవచ్చు అని అనుకుంటు-న్నారన్నారు. ఇటు-వంటి వ్యాఖ్యలపై సంబంధిత శాఖల పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అమరావతిలో కొత్త బిట్స్ పిలానీ క్యాంపస్ ఏర్పాటు- శుభసూచకమన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని దేవినేని ఉమామహేశ్వరరావు స్పష్టం చేశారు.

# తిరుపతి రైల్వే యార్డులో అగ్నిప్రమాదం

**- హిసానర్ ఎక్స్‌ప్రెస్ బోగీ పూర్తిగా దగ్ధం**



**తిరుపతి, జూలై14( వెలుతురు):**
రైల్వే స్టేషన్ యార్డులో అగ్నిప్రమాదం సంభవించింది. యార్డులో ఉన్న హిసార్ ఎక్స్‌ప్రెస్‌లో మంటలు చెలరేగి బోగీ పూర్తిగా కాలిపోయింది. రాజస్థాన్‌లోని హిసార్ నుంచి వచ్చిన హిసార్ ఎక్స్‌ప్రెస్ రెండు గంటలు ఆలస్యంగా తిరుపతికి చేరుకుంది. ప్రయాణికులను రైల్వే స్టేషన్‌లో దింపిన తర్వాత ట్రైన్ యార్డులోకి వచ్చింది. ఈ క్రమంలో ఇంజిన్ వెనుకవైపు ఉన్న బోగీలో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. అక్కడ పక్కనే మరో ట్రాక్‌పై ఉన్న రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లోని జనరేటర్ బోగికి మంటలు వ్యాపించాయి. సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనస్థలికి చేరుకొని మంటలను అదుపు చేశారు. కానీ, ఆ లోపే హిస్సార్ ఎక్స్‌ప్రెస్ బోగీ పూర్తిగా కాలిపోయింది. రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లోని జనరేటర్ బోగీ పాక్షికంగా దెబ్బతింది. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. ఈ ప్రమాదం కారణంగా ఇతర రైళ్లకు ఎలాంటి నష్టం జరగలేదని రైల్వే పోలీసులు తెలిపారు. ఘటనపై మరింత దర్యాప్తు జరుగుతుందని పేర్కొన్నారు.

# 17 రోజుల్లో 30 పుణ్యక్షేత్రాలు

**హైదరాబాద్ జూలై14( వెలుతురు):**
దేశంలో ఎన్నో ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. వీటిని లైఫ్‌లో ఒక్కసారైనా కూడా చూడాలని భావిస్తారు. అయితే ఒక్కో పుణ్యక్షేత్రానికి వెళ్లడానికి కష్టం. అన్నింటిని కూడా ఒక ట్రిప్‌లో పూర్తి చేయాలని అనుకుంటారు. ముఖ్యంగా ప్రముఖ పుణ్య క్షేత్రాలైన అయోధ్యతో పాటు దాని చుట్టూ ఉన్న ఆలయాలను సందర్శించాలని భావిస్తారు.అలాంటి వారికి ఐఆర్‌సీటీసీ బెస్ట్ ప్యాకేజీని అందిస్తోంది. ఈ ప్యాకేజీలో మొత్తం 17 రోజుల్లో 30 పుణ్యక్షేత్రాలను సందర్శించవచ్చు. ఈ యాత్ర జులై 25వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. ఈ టూర్‌లో అయోధ్యతో పాటు వారణాసి, ప్రయాగ్‌రాజ్, నాసిక్, రామేశ్వరం వరకు ఈ టూర్ ఉంటుంది. మొత్తం 150 మంది ప్రయాణికులతో భారత్ గౌరవ్ డీలక్స్ ఏసీ టూరిస్ట్ ట్రైన్‌లో యాత్రకు తీసుకెళ్తారు. ఈ యాత్రకు ఒక్కో ప్రయాణికుడి నుంచి రూ.1,15,180 ఛార్జ్ చేస్తారు. ఈ ప్యాకేజీలో ఏసీ 3 టైర్‌లో హోటల్ గదుల్లో ట్రిపుల్ షేర్ అయితే రూ.1,15,180, డబుల్ షేర్ అయితే రూ.1,17,975, సింగిల్ షేర్ అయితే రూ.1,37,545 ఛార్జ్ చేస్తారు. అదే ఏసీ 2 టైర్ అయితే ట్రిపుల్ షేర్‌లో రూ.1,37,325, డబుల్ షేర్ రూ.1,40,120, సింగిల్ షేర్ అయితే రూ.1,59,690 అవుతుంది.ఏసీ 1 టైర్ అయితే రూ.1,63,585 కి ట్రిపుల్ షేర్, డబుల్ షేర్ అయితే రూ.1,66,380, సింగిల్ షేర్ అయితే రూ.1,85,950 అవుతుంది. అదే 5 ఏళ్ల నుంచి 11 ఏళ్ల పిల్లలకు టికెట్ ధర అయితే రూ.1,07,615 ఐఆర్‌సీటీసీ తీసుకుంటుంది.

# రైళ్లలో సీసీటీవీలు

**ముంబై, జూలై14( వెలుతురు):**
భారతీయ రైల్వే ప్రయాణికుల భద్రతను పెంపొందించే దిశగా ఒక అద్భుతమైన, సమగ్రమైన ప్రణాళికను ఆవిష్కరించింది. దేశవ్యాప్తంగా మొత్తం 74,000 ప్యాసింజర్ కోచ్‌లు, 15,000 సరుకు రవాణా లోకోమోటివ్‌లలో అత్యాధునిక సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు రైల్వే శాఖ తాజాగా ప్రకటించింది. అయితే రైలు 100 కిలో మీటర్ల వేగంతో వెళ్తున్నా దృశ్యాలు అత్యంత నాణ్యంగా వచ్చేలా ఇవి పని చేయబోతున్నట్లు పేర్కొంది. ఈ బృహత్తర ప్రాజెక్ట్ ప్రయాణ అనుభవాన్ని మెరుగు పరచడమే కాకుండా రైళ్లలో జరిగే నేరాలకు అడ్డుకట్ట వేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.ఈ సీసీటీవీల ఏర్పాటుకు ప్రధాన లక్ష్యం ప్రయాణికుల భద్రతను గణనీయంగా పెంచడం. రైళ్లలో జరిగే వస్తువుల దొంగతనాలను నియంత్రించడం. అలాగే అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని తక్షణమే గుర్తించి చర్యలు తీసుకోవడం. తద్వారా నేరాలను నివారించడం వంటి కీలక ఉద్దేశాలతో ఈ కెమెరాలను అమర్చుతున్నారు. రైల్వే అధికారులు ఈ చర్యల ద్వారా ప్రయాణికులు మరింత సురక్షితంగా, నిశ్చింతగా ప్రయాణించగలరని ఆశాభావం



వ్యక్తం చేస్తున్నారు.ప్రతి ప్యాసింజర్ బోగీలో ప్రయాణికుల గోప్యతకు భంగం కలగకుండా, వారి కదలికలు ఎక్కువగా ఉండే ద్వారాల వద్ద మొత్తం 4 డోమ్ సీసీటీవీ కెమెరాలను అమర్చుతారు. అంటే ప్రతి ప్రవేశ మార్గం వద్ద రెండు కెమెరాలు ఉంటాయి. అదేవిధంగా ప్రతి లోకోమోటివ్‌లో 6 సీసీటీవీ కెమెరాలను వ్యూహాత్మకంగా ఏర్పాటు చేస్తారు. లోకోమోటివ్ ముందు, వెనుక భాగాలలో ఒక్కో కెమెరా, కార్‌కు రెండు వైపులా డోమ్ టైప్ కెమెరాలతో పాటు, డ్రైవర్ క్యాబిన్‌లో డ్రైవర్ కార్యకలాపాలను పర్యవేక్షించడానికి రెండు డెస్క్ మౌంటెడ్ మైక్రోఫోన్ కెమెరాలు కూడా ఉంటాయి. ఈ సీసీటీవీ కెమెరాలన్నీ అత్యాధునిక సాంకేతికతతో, సర్టిఫికేషన్‌తో వస్తాయి. ఇది వాటి నాణ్యతకు హామీ. రైలు గంటకు 100 కిలో మీటర్ల కంటే ఎక్కువ వేగంతో ప్రయాణిస్తున్నా లేదా తక్కువ కాంతి పరిస్థితుల్లో కూడా స్పష్టమైన చిత్రాలను, వీడియోలను రికార్డు చేయగల సామర్థ్యం వీటికి ఉంది.ఈ భారీ ప్రాజెక్టును అమలు చేయడానికి ముందు ఉత్తర రైల్వే విభాగంలో ఎంపిక చేసిన ప్యాసింజర్ బోగీలు, లోకోమోటివ్‌లలో ప్రయోగాత్మకంగా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి విజయవంతంగా పరీక్షించారు. సానుకూల ఫలితాల అనంతరం రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ విస్తృత ప్రాజెక్టుకు ఆమోదం తెలిపారు. భవిష్యత్తులో సీసీటీవీ డేటాను విశ్లేషించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్సాంకేతికతను వినియోగించుకోవాలని కూడా రైల్వే మంత్రి సూచించారు. ఇండియా ఏఐ మిషన్ సహకారంతో ఈ కెమెరాల డేటాను విశ్లేషించి, అసాధారణ పరిస్థితులను గుర్తించి, భద్రతా చర్యలను మరింత సమర్థవంతంగా అమలు చేయవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఈ చర్యలన్నీ భారతీయ రైల్వేలను భద్రతలో ఒక అడుగు ముందుకు వేయిస్తాయని ఆశిస్తున్నారు.

# పవన్ వర్సెస్ ప్రకాష్ రాజ్

**బెంగళూరు, జూలై14( వెలుతురు):**
ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ లేటెస్ట్ కామెంట్స్ సోషల్ మీడియాలో ప్రకంపనలు రేపుతున్నాయి. హిందీని రాజభాష అన్న పవన్ కళ్యాణ్.. దాన్ని ఆదరిస్తే తప్పేంటని అన్నారు. పవన్ కళ్యాణ్ కామెంట్స్ పై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. కొందరు సమర్థిస్తుండగా మరికొందరు వ్యతిరేకిస్తున్నారు. నటుడు ప్రకాష్ రాజ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పవన్ కళ్యాణ్ కి ఘాటైన కౌంటర్ ఇచ్చారు.గచ్చిబౌలి స్టేడియం వేదికగా 'రాజభాష విభాగం స్వర్ణోత్సవ సమ్మేళం' జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఆయన తన ప్రసంగంలో తెలుగు భాష తల్లి అయితే%ా% హిందీ పెద్దమ్మ వంటిది. మాతృభాష ఇంట్లో కుటుంబ సభ్యులతో మాట్లాడుకోవడానికే, బయటకు వెళితే హిందీ భాష కావాలి అన్నారు. తెలుగు చిత్రాలు హిందీలో ఆదరించబడుతున్నాయి. అలాంటప్పుడు హిందీని మనం ఆదరిస్తే తప్పేంటి.. అని చెప్పుకొచ్చారు. తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాలు హిందీని నిర్బంధం చేయడాన్ని వ్యతిరేకిస్తున్న క్రమంలో పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు చర్చకు తెరలేపాయి.పవన్ కళ్యాణ్ హిందీ భాషను సమర్థిస్తూ చేసిన కామెంట్స్ పై సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. బీజేపీ పార్టీకి పూర్తి అనుకూలంగా మారిన పవన్ కళ్యాణ్.. వారిచ్చిన



స్క్రిప్ట్ ఫాలో అవుతున్నారని, గతంలో ఈయనే గో బ్యాక్ హిందీ అనే నినాదం చేశాడంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. అదే సమయంలో పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను తప్పుబట్టాల్సిన అవసరం లేదు. హిందీ నేర్చుకోవడం వలన వచ్చిన నష్టం ఏమీ లేదు. నార్త్ ఇండియాలో సౌత్ విద్యార్థులు, ఉద్యోగులు హిందీ రాక పడే బాధలు తెలిస్తే ఇలా మాట్లాడరు.. అంటూ పవన్ కళ్యాణ్ కి కొందరు మద్దతు ప్రకటిస్తున్నారు.కాగా పవన్ కళ్యాణ్ కామెంట్స్ పై నటుడు ప్రకాష్ రాజ్ స్పందించారు. ట్విట్టర్ ఎక్స్ వేదికగా పవన్ కళ్యాణ్ పై ఘాటైన విమర్శలు చేశాడు. పవన్ కళ్యాణ్ కామెంట్స్ కి సంబంధించిన వీడియో షేర్ చేసిన ప్రకాష్ రాజ్ 'మరీ ఈ రేంజ్ కి అమ్ముకోవడమా.. ఛీ ఛీ' అని కామెంట్ పోస్ట్ చేశాడు. బీజేపీ పార్టీకి పవన్ కళ్యాణ్ తొత్తుగా మారాడనే అర్థంలో ప్రకాష్ రాజ్ అసహనం వ్యక్తం చేశారు. ప్రకాష్ రాజ్ ట్వీట్ వైరల్ గా మారిందిగతంలో కూడా పలుమార్లు పవన్ కళ్యాణ్ రాజకీయ నిర్ణయాలను ప్రకాష్ రాజ్ వ్యతిరేకించారు. బీజేపీ విధానాలతో పూర్తిగా విభేదించే ప్రకాష్ రాజ్.. ఆ పార్టీతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్న పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేస్తూ ఉంటారు. ఒక శాతం ఓటు బ్యాంకు లేని బీజేపీతో పవన్ కళ్యాణ్ పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం ఏముందని గతంలో ప్రకాష్ రాజ్ విమర్శలు గుప్పించారు. ఇక తిరుమల లడ్డు వివాదంలో సైతం పవన్ కళ్యాణ్-ప్రకాష్ రాజ్ మధ్య మాటల యుద్ధం నడిచింది.

# జీతం చాలడం లేదు

**- కంగనా హాట్ కామెంట్స్**

**ముంబై జూలై14( వెలుతురు):**
రాజకీయాలు అంటేనే మన దేశంలో అదో మురికి కూపం అంటారు అందరు. ఇక నేటితరం యువత నిరుద్యోగం కారణంగా నేతల వెంట తిరుగుతూ టైంపాస్ చేస్తున్నారు. ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యేది మాత్రం సంపన్నులే. ప్రజల్లో ఇమేజ్ ఉన్నా పాకెట్‌లో మనీ లేకపోతే ఓట్లు రాలవు. ఇక ప్రజాప్రతినిధిగా ఎన్నికైతే చాలా మంది ప్రజాసేవను వదిలేసి సంపాదనే లక్ష్యంగా పనిచేస్తున్నారు. కానీ, ఎంపీ కంగనా రనౌత్ మాత్రం ప్రజాప్రతినిధి జీతం దేనికి చాలదంటున్నారు. ఇంకో ఉద్యోగం చేస్తే కానీ బతుకుబండి సాగదని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ నాయకుల ఆర్థిక సవాళ్లను, నిజాయితీతో రాజకీయాలు చేయడం వల్ల ఎదురయ్యే ఆటంకాలను ఎత్తి చూపుతున్నాయి.కంగనా రనౌత్ తన ఎంపీ జీతం 50-60 వేల రూపాయలు ఉంటుందని, అయితే నియోజకవర్గంలో పర్యటనలు, పీఏలు, పార్టీ నేతల సమావేశాలు, ఇతర ఖర్చులు లక్షల్లో



ఉంటాయని పేర్కొన్నారు. ఈ ఖర్చులను భరించడానికి ఎంపీ జీతం సరిపోదని, అందుకే అదనపు ఉద్యోగం లేదా వ్యాపారం అవసరమని స్పష్టం చేశారు. నిజాయితీతో రాజకీయాలు చేయాలనుకునే వారికి ఇది మరింత సవాలుగా ఉంటుందని అన్నారు. ఈ వ్యాఖ్యలు నాయకులు తమ నియోజకవర్గ బాధ్యతలను నిర్వహించడానికి ఎదుర్కొనే ఆర్థిక ఒత్తిడిని సూచిస్తుంది. ఆర్థిక నిజాయితీ, పారదర్శకతపై ప్రశ్నలను లేవనెత్తుతుంది. చాలా మంది ఎంపీలు వ్యాపారవేత్తలు, న్యాయవాదులు లేదా ఇతర వృత్తుల్లో ఉంటూ ఆర్థిక స్థిరత్వాన్ని పొందుతున్నారని ఆమె సూచించారు. ఈ సందర్భంలో, రాజకీయాలను పూర్తి సమయం వృత్తిగా చేయడం సామాన్య ఎంపీలకు సవాలుతో కూడుకున్న విషయంగా కనిపిస్తుంది. ఈ వాదన రాజకీయ వ్యవస్థలో ఆర్థిక సమస్యలు, వాటి పరిష్కారంపై చర్చకు దారితీస్తుంది.నియోజకవర్గంలో పర్యటనలు, సమావేశాల నిర్వహణ, సిబ్బంది నిర్వహణ, ప్రచార కార్యక్రమాలు వంటివి భారీ ఖర్చులకు దారితీస్తాయి. ఈ ఖర్చులు ఎంపీల జీతంతో సమతూకంలో ఉండవు. అందుకే అదనపు ఆదాయ వనరులు అవసరమని కంగనా వాదన. ఈ సందర్భంలో, రాజకీయ వ్యవస్థలో ఖర్చుల నిర్వహణ, పారదర్శకత, ఎంపీలకు అందించే ఆర్థిక సౌకర్యాలపై పునరాలోచన అవసరమని కంగనా వ్యాఖ్యలు సూచిస్తున్నాయి. రాజకీయాల్లో నిజాయితీతో ఉండే వారు ఎదుర్కొనే సవాళ్లను వెల్లడిస్తున్నాయి. నిజాయితీగా రాజకీయాలు చేయాలనుకునే వారికి ఆర్థిక ఒత్తిడి ప్రధాన అడ్డంకిగా ఉంటుంది. ఈ సమస్య రాజకీయ వ్యవస్థలో సంస్కరణల అవసరాన్ని సూచిస్తుంది.

# సీతారామా క్రెడిట్ ఎవరికి...,

**ఖమ్మం, జూలై14( వెలుతురు):**
గోదావరి జలాలు చెంతన పారుతున్నప్పటికీ వినియోగించుకోలేని దుస్థితి ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులది. ఈ జిల్లాలో మెజారిటీ సాగు భూములు ఇప్పటికీ నాగార్జున సాగర్ కిందనే ఉన్నాయి. నాగార్జునసాగర్ గనుక నిండితే ఆయకట్టు రైతులు వరి సాగు చేస్తారు. లేకపోతే పొలాలను బీళ్లుగా పెడతారు. వాస్తవానికి సాగర్లో నీళ్లు ఉండగానే సరిపోదు.. అవి సక్రమంగా వస్తేనే పొలాలు పారుతాయి.. లేకపోతే మధ్యలోనే ఎండిపోతాయి.. ఈ పరిస్థితి గమనించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో పరిపాలకులు దుమ్ముగూడెం టెల్ ఫాండ్ ను తెరపైకి తీసుకొచ్చారు. దీని ప్రకారం అశ్వాపురం మండలం కుమ్మరిగూడెం వద్ద దీనిని నిర్మించాలని భావించారు. కాలక్రమంలో ఆ ప్రాజెక్టు నిర్మాణానికి నోచుకోలేదు. చివరికి తెలంగాణ ఏర్పాటు కావడంతో.. భారత రాష్ట్ర సమితి అధికారంలోకి రావడంతో తెరపైకి సీతారామ ఎత్తిపోతల పథకం వచ్చింది.అనేక మార్పులు చేర్పుల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం కట్టాలి అనుకున్న కుమ్మరిగూడెం వద్ద సీతారామ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించారు. దీనిని అనేక ప్యాకేజీలుగా వర్గీకరించారు. ఈ ప్యాకేజీలవారీగా పనులు సాగుతున్నాయి. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నిర్మించి తలపెట్టిన ఈ పథకం.. కొంతమేర పూర్తయింది. ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఈ పథకం నిర్మాణం ఊపందుకుంది. సరిగ్గా గత ఏడాది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు ఈ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారు.. ఇప్పుడు మోటార్ ప్రారంభించి పొలాలకు నీటిని అందించడం మొదలుపెట్టారు. వాస్తవానికి ఈ పథకం నిర్మాణంలో మొదట క్రెడిట్ ఇవ్వాల్సింది కాంగ్రెస్ ప్రభుత్వానికి. అనివార్యంగా కృష్ణ జలాలు రాకపోతే గోదావరి జలాలతో ఉమ్మడి జిల్లా రైతుల పంట పొలాలకు సరఫరా చేయాలని నాటి ప్రభుత్వ



పెద్దలు భావించారు. ఇందులో భాగంగానే దుమ్ముగూడెం టైల్ ఫాండ్ స్కీం తెరపైకి తెచ్చారు. రాజకీయ కారణాల వల్ల ఆ పథకం కాస్త సీతారామ ఎత్తిపోతల పథకంగా మారిపోయింది. నాడు దుమ్ముగూడెం, ఇందిరా సాగర్ కోసం తీసుకొచ్చిన మోటార్లను భక్త రామదాసు ఎత్తిపోతల పథకానికి భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం వాడింది. ఆ తర్వాత సీతారామ ఎత్తిపోతల పథకాన్ని ప్యాకేజీలుగా గులాబీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు విభజించింది. అనంతరం ఈ పథకానికి సంబంధించిన పనుల విషయంలో సమస్యలు ఏర్పడ్డాయి. ఆ సమస్యలు మొత్తం ఒక కొలిక్కి రావడానికి చాలా సమయం పట్టింది. అనంతరం పనులు మొదలయ్యాయి. ఇక మొదట్లో అనుకున్న దానికంటే ఎక్కువ ప్రాంతానికి గోదావరి జలాలు ఇవ్వాలని భావించారు. ప్రస్తుతం గోదావరి జిల్లాలో తెలంగాణ సరిహద్దున ఉన్న అశ్వరావుపేట దాకా వెళ్తున్నాయి. ఇక్కడ కాల్వల నిర్మాణం కూడా పూర్తయింది . ఈ ప్రాంతంలో రైతులు కేవలం బోర్లు, వ్యవసాయ భావుల ద్వారానే పంట పొలాలు సాగు చేస్తున్నారు. కానీ ఇప్పుడు గోదావరి జలాలు రావడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇంకా కొన్ని పనులు పూర్తయితే మిగతా ప్రాంతాలకు కూడా సాగునీరు అందుతుంది.ఈ పథకానికి మొదట కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పించింది. ఆ తర్వాత భారత రాష్ట్ర సమితి ఎత్తిపోతల పథకం గా మార్చింది. చివరికి కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని పూర్తి చేసి రైతుల పొలాలకు నీరు అందించడం మొదలుపెట్టింది. ఈ ఎత్తిపోతల పథకం ద్వారా నీరు సరఫరా అవుతున్న నేపథ్యంలో ఈ గొప్పతనం మొత్తం తమకే దక్కుతుందని భారత రాష్ట్ర సమితి.. అసలు దీనికి మూలమే తాము అని.. విద్యుత్ ఖర్చు లేకుండా నీరు అందించాలని తాము అనుకుంటే.. విపరీతమైన ఖర్చుతో ఎత్తిపోతల పథకానికి సంకల్పించారని.. పనులు మధ్యలో నిలిపివేస్తే.. తదుపరి పనులు తాము పూర్తి చేసి నీరు సరఫరా చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ నాయకులు అంటున్నారు. ఏది ఏమైనప్పటికి తమ పొలాలకు సాగునీరు రావడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కరువుకాలంలో పంటలు ముమ్మరంగా సాగు చేయడానికి ఆస్కారం ఉంటుందని సంబరపడుతున్నారు.

https://epaper.velthuru.com

వెలుతురు

cinema

## హరిహరవీరమల్లు రన్‌టైమ్ ఫిక్స్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తాజా చిత్రం 'హరి హర వీరమల్లు'. ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఎ. దయాకర్ రావు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ పీరియాడికల్ డ్రామాకు ఎ.ఎం. జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకులు. ఆస్కార్ విన్నర్ ఎం ఎం కీరవాణి సంగీతం అందిన్నారు. ఇటీవల రిలీజ్ చేసిన హరిహర వీరమల్లు థియేట్రికల్ –ట్రైలర్ కు అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. ఈ నెల 24న ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతున్న ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. మొత్తం 162 నిముషాల అనగా రెండు గంటల 42నిమిషాల రన్ –టైమ్ తో యూ/ఎ సర్టిఫికెట్ తో ఫైనల్ వర్షన్ ను లాక్ చేసారని సమాచారం. సినిమా వీక్షించిన సెన్సార్ టీమ్ నుండి హరిహర టీమ్ కు ప్రశంసలు లభించాయి. చారిత్రక నేపథ్యాన్ని చక్కగా చుపించారని దర్శకుడిని అభినందించారని తెలుస్తోంది. చాలా కాలంగా పవర్ స్టార్ సినిమా కోసం ఎదురు చూస్తున్న ఆయన ఫ్యాన్స్ కు హరిహర ఒక ఫీస్ట్ లా ఉండబోతుందని యూనిట్ బలంగా నమ్ముతోంది. నేడు సెన్సార్ టీ–మ్ అభినందించడంతో వారి నమ్మకం రెట్టింపైంది. ఇదే జోష్ లో హరిహర వీరమల్లు ప్రీ రిలీజ్ ఈవెంట్ కు సన్నాహకాలు చేస్తున్నారు. అందుకోసం వైజాగ్ వేదిక కాబోతుంది. ఈ నెల 20న హరిహర ప్రీ రిలీజ్ వేడుకకు ప్లాన్ చేస్తున్నారు. ఈ వేడుకకు రాజామౌళి ముఖ్య అతిథిగా రానున్నారు.




## ప్రభాస్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడం అదృష్టం

**- కన్నప్ప బ్యూటీ నటి ప్రీతి ముకుందన్.**

ఇటీవల వచ్చిన 'కన్నప్ప'తో ప్రేక్షకులకు మరింత చేరువయ్యారు నటి ప్రీతి ముకుందన్. ఆ సినిమాలో అగ్ర కథానాయకుడు ప్రభాస్ కీలకపాత్రలో కనిపించిన సంగతి తెలిసిందే. ఆయనతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడంపై ప్రీతి తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ప్రభాస్ చాలా స్వీట్ పర్సన్ అని అన్నారు.కన్నప్ప లాంటి భారీ ప్రాజెక్ట్‌లో అనుకోకుండా అవకాశం వచ్చింది. కొన్నిసార్లు మన ప్రమేయం లేకుండా ఇలాంటి పెద్ద సినిమాలు మనల్ని వెతుక్కుంటూ వస్తాయి. సవాలుగా ఉండే పాత్రలంటే నాకు ఇష్టం. అవి కష్టంగా ఉన్నప్పటికీ గుర్తింపు తెస్తాయి. అలాంటి పాత్రలు ఉంటే ఆడిషన్ ఇవ్వడానికి సిద్ధమే. కన్నప్పలో ప్రభాస్‌తో (సశశిరశ) కలిసి నటించడం ఎప్పటికీ మర్చిపోలేని అనుభవం. ఆయన ఎక్కడ ఉంటే అక్కడ పాజిటివిటీ– ఉంటు–ంది. ఆయన ప్రత్యేకత స్క్రీన్‌పై కూడా స్పష్టంగా కనిపించింది. నిజ జీవితంలోనూ ప్రభాస్ చాలా స్వీట్ పర్సన్. ఆయన పాన్ ఇండియా స్టార్ అయినప్పటికీ సాధారణంగా ఉంటారు. ఎవరినీ చిన్నచూపు చూడరు. సెట్‌లో అందరినీ గౌరవిస్తారు' అని ప్రీతి ముకుందన్ చెప్పారు. మంచు విష్ణు హీరోగా వచ్చిన 'కన్నప్ప'లో ప్రభాస్ రుద్ర అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించారు. వీరిద్దరి మధ్య సంభాషణలు సినిమాకే హైలైట్‌గా నిలిచి ఆకట్టు–కున్న విషయం తెలిసిందే. ఇక 'ఓం భీమ్ బుష్'తో టాలీవుడ్‌కు పరిచయమైన ప్రీతి ముకుందన్ 'కన్నప్ప'తో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం 'మైనే ప్యార్ కియా'లో నటిస్తున్నారు. ఈ రొమాంటిక్ కామెడీ చిత్రం ఆగస్టు 29న విడుదల కానుంది.



## హనీతో మళ్లీ మొదలైన ప్రయాణం

### - నవీన్ చంద్ర

'అందాల రాక్షసి' తో తెలుగు తెరకు పరిచయం అయిన టాలెంటెడ్ హీరో నవీన్ చంద్ర. తన నటనతో మెప్పించినప్పటికీ, కమర్షియల్ హిట్లు– మాత్రం కొంత కాలంగా దక్కడం లేదు. అయినా కూడా, ఆయన వినూత్న కథలను ఎంచుకుంటూ తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాడు. వరుస పెట్టి థ్రిల్లింగ్ చిత్రాలతో అలరిస్తున్నారు. ఇందులో భాగంగా తాజాగా, సైకలాజికల్ థ్రిల్లర్ 'హనీ' సినిమా ద్వారా మళ్లీ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. అయితే నవీన్ సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ వైరల్ అవుతుంది. మా ప్రయాణం త్వరలో ప్రారంభం..' అంటూ ఓ ఎమోషనల్ ట్వీట్ చేశారు. దీంతో కొంతమంది నెటిజన్లు అతను కొత్తగా ప్రేమలో పడ్డ డేమోనని అనుకున్నారు. కానీ తీరా విషయం తెలిసి నవీన్ కొత్త సినిమా ప్రమోషన్ మట్టేనని తెలిసి కొంతమంది నిరాశ కూడా వ్యక్తం చేశారు. ఈ చిత్రానికి కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. 'పలాస 1978' తో విమర్శకుల ప్రశంసలు పొందిన కరుణ కుమార్, ఈసారి భావోద్వేగాలు, మానసిక సంఘర్షణ మధ్య నడిచే గాఢమైన కథతో తెరకెక్కిస్తున్నారని సమాచారం. ఈ చిత్రాన్ని ప్రముఖ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్, రవి పీతలతో కలిసి శేఖర్ స్టూడియో బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. సంగీతం అజయ్ అరసాడ అందించగా, దివ్య పిళ్ళై, దివి వడ్లమణి, రాజా రవీంద్ర, కళ్యాణి మాలిక్, బేబీ జయని తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన డబ్బింగ్ కార్యక్రమాలు ప్రారంభమైనట్లు– నవీన్ అధికారికంగా ప్రకటించారు.



## సినిమా వదిలేస్తానని ఏడ్చేశా

### - నటి ఇలియానా

'దేవదాసు' అనే సినిమాతో తెలుగు తెరకు పరిచయం అయిన ఇలియానా బ్యూటీ– తన అందంతో , నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. దాంతో ఈ మూవీ తర్వాత నుంచి ఈమెకు అదిరిపోయే రేంజ్ క్రేజీ సినిమాల్లో అవకాశాలు వచ్చాయి. కానీ ఇండస్ట్రీలో హీరోయిన్ ల కెరీర్ గురించి తెలియంది కాదు.. అవకాశాలు వచ్చినట్లే వచ్చి ఆగిపోతాయి. ఇలియాన విషయంలో కూడా ఇదే జరిగింది. దీంతో ఈ అమ్మడు బాలీవుడ్ లోకి ఎంట్రీ– ఇచ్చి అక్కడ కూడా మంచి క్రేజ్ సంపాదించుకుంది. ప్రజంట్ ఇండస్ట్రీకి దూరంగా ఉండి.. తల్లి మాతృత్వాన్ని ఆస్వాదిస్తోంది. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఇలియానా సినీ ప్రయాణంలో ఒక కీలక మలుపు గురించి పంచుకుంది.. సినీ రంగం బాహ్యంగా గ్లామరస్‌గా కనిపించినా, వాస్తవానికి చాలా ఒత్తిడులు, భావోద్వేగాలతో కూడి ఉంటుంది. ముఖ్యంగా 'దేవదాసు' సినిమా –టైమ్‌లో ఎదుర్కొన్న కష్టం ఎప్పటకి మర్చిపోలేను. ఫస్ట్ సినిమా కావడం వల్ల, సెట్స్‌లో కొత్త వాతావరణం, భాష, వర్క్ కల్చర్ వల్ల ఒత్తిడి ఎక్కువయ్యింది. దీంతో మా అమ్మకి ఫోన్ చేసి 'సినిమా వదిలేస్తానని' ఏడ్చిన.. ఆ సమయంలో తల్లి ధైర్యం చెప్పడం వల్లే ఆమె ఆ సినిమాను పూర్తి చేయగలిగాను. ఈ సంఘటన నా జీవితాన్ని మార్చేసింది. అదే సినిమా నన్ను స్టార్ గా నిలిపింది. ఒత్తిడిలోనూ ధైర్యంగా ముందుకెళ్లడం ఎంత అవసరమో,మన కుటు–ంబ సభ్యుల మద్దతు కూడా అంతే ముఖ్యం' అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ అమ్మడు మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



## అలనాటి నటి బిజ సరోజాదేవి కన్నుమూత

### తెలుగులో అగ్రహీరోలతో నటించిన సరోజ





మరో తార రాలిపోయింది. ఒక్కరోజు తేడాతో కోట జ్ఞాపకాలను మరువకుండానే నటి బి. సరోజాదేవి కన్నుమూశారు. సీనియర్ నటి, పద్మభూషణ్ గ్రహీత బి.సరోజాదేవి (87) కన్నుమూశారు. బెంగళూరులోని తన నివాసంలో సోమవారం ఉదయం ఆమె తుదిశ్వాస విడిచారు. తెలుగు, కన్నడ, తమిళ సినిమాల్లో సరోజాదేవి ఎన్టీఆర్, ఏఎన్నార్, ఎంజీఆర్‌ల వంటి దిగ్గజ నటులతో పలు సూపర్ హిట్ సినిమాల్లో నటించారు. 1938లో కర్ణాటకలో జన్మించిన సరోజాదేవి 13 ఏళ్ల వయసులోనే చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టారు. 200కు పైగా సినిమాల్లో నటించి గుర్తింపు తెచ్చుకున్నారు. తెలుగు, తమిళ, కన్నడ సినిమాలతో అభిమానులను సొంతం చేసుకొన్నారు. 1955లో 'మహాకవి కాళిదాస' అనే కన్నడ సినిమాతో చిత్రసీమలోకి అడుగుపెట్టారు సరోజాదేవి. 'పెళ్లిసందడి' (1959)లో తెలుగులో అవకాశం వచ్చింది. దీనికంటే ముందు పాండురంగ మహత్యం, భూకైలాస్ ముందుగా విడుదలై గుర్తింపునిచ్చాయి. సీతారామ కల్యాణం (1961), జగదేకవీరుని కథ (1961), శ్రీకష్ణార్జున యుద్ధం (1963), దాగుడు మూతలు (1964), ఆత్మబలం (1964), శకుంతల (1966), దానవీర శూర కర్ణ (1978), అల్లుడు దిద్దిన కాపురం (1991) వంటి పలు తెలుగు సినిమాల్లో నటించారు. 1955 నుంచి 1984 మధ్య 29 ఏళ్ల పాటు– వరుసగా 161 సినిమాల్లో లీడ్‌రోల్‌లో నటించిన ఏకైక నటిగా సరోజాదేవి చరిత్ర సృష్టించారు. సినీ రంగానికి ఆమె చేసిన సేవలకు గాను ప్రభుత్వం ఆమెను 1969లో పద్మశ్రీతో, 1992లో పద్మభూషణ్ పురస్కారాలతో సత్కరించింది.

## కొత్తపల్లిలో ఒకప్పుడు నుంచి సాంగ్ విడుదల

ప్రవీణ పరుచూరి దర్శకురాలిగా పరిచయమవుతున్న చిత్రం 'కొత్తపల్లిలో ఒకప్పుడు' ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ సినిమా జులై 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవలే విడుదలైన ఈ సినిమా –ట్రైలర్ ఆకట్టు–కుంది. తాజాగా ఈ చిత్రంలోని 'రంగనాయకి' సాంగ్ లిరికల్ వీడియో రిలీజైంది. గ్రామీణ నేపథ్యంలో చిత్రీకరించిన ఈ మెలోడీ సాంగ్ అభిమానులను అలరిస్తోంది. మణిశర్మ ఈ పాటను కంపోజ్ చేశారు. ధనుంజయ్ సీపాన ఆలపించారు. చైతన్య ప్రసాద్ లిరిక్స్ అందించారు. ఈ చిత్రంలో రవీంద్ర విజయ్, బెనర్జీ తదితరులు కీలక పాత్రలు పోషించారు.

## కోట కోసమే పుట్టిన పాత్రలు

### తెలుగు చిత్రసీమకు పెట్టని కోట..శ్రీనివాసరావు

తెలుగు చిత్రానికి పెట్టని కోట మన శ్రీనివాసరావు. తెలుగు ప్రేక్షకులను తన హాస్యంతో నవ్వించడమే గాకుండా, విలనిజంతో భయపెట్టారు. నటనతో మంత్ర ముగ్ధులను చేశారు. ఇలా పలురకాల పాత్రలను చేశారని అనడం కంటే పాత్రల కోసమే కోట పుట్టారనడం సముచితం. ఆదివారం మరణించిన కోట తెలుగు ప్రేక్షకులు చిరకాలం గుర్చుకునేలా అనేక పాత్రల్లోపరకాయ ప్రవేశం చేశారు. పాత్రలతో నవ్వించడం, ఏడిపించడం, భయపెట్టడం కేవలంకోటకు తెలిసిన విద్య మాత్రమే అనడంలో సందేహం లేదు. కోట పేరు కనిపిస్తే చాలు... భాష మురిసిపోతుంది. యాస పరవశిస్తుంది. హావభావాలు ఆహా.. అంటూ దాసోహమవుతాయి. మేనరిజమ్ అంటేనే కోట అన్నట్లుగా ఉండేది.. నటనతో ప్రతి పాత్రను పరిగెత్తించిన దిగ్గజ నటుడు కోట శ్రీనివాసరావు. నవ్విస్తూనే, కంటతడి పెట్టించిన నటుడిగా, విలన్‌గా భయ పెడుతూనే, మరోవైపు తన మార్క్ మేనరిజమ్‌తోనూ, మాట విరుపుతోనూ నవ్వించిన అరుదైన ప్రతిభ ఆయనది. ఇక తండ్రి, తాత, బాబాయ్ తరహా పాత్రలైతే తన కోసమే పుట్టాయన్నట్టుగా అందులో ఒదిగిపోయారు. తెరపైన విలన్ ఎంత బలంగా కనిపిస్తే, హీరోయిజం అంత గొప్పగా పండుతుంది! ఆ లెక్కన ఎన్నో సినిమాల్లో హీరోయిజాన్ని పండించిన ఘనత కోట శ్రీనివాసరావుది! అన్ని రకాల పాత్రలపై గొప్పగా ప్రభావం చూపించి అరుదైన నటుడాయన. ఎస్వీఆర్, రావు గోపాలరావు, –కైకాల సత్యనారాయణ తర్వాత తెలుగు సినిమా విలనిజానికి, సహ పాత్రలకీ ప్రాణం పోశారు. 'అహనా పెళ్లంట' సినిమాలో కోట పోషించిన లక్ష్మీపతి పాత్రే. పిసినారి తనానికి పరాకాష్టలా ఉంటుంది ఆ పాత్ర. కోట శ్రీనివాసరావు నటనలో ఓ కొత్త కోణాన్ని వెలికి తీసి, ఆయనకి తిరుగులేని గుర్తింపుని తీసుకొచ్చిన పాత్ర అది. కోడిని వేలాడదీసి ఒట్టన్నం తింటూ చికెన్ తింటున్నట్టుగా ఊహించుకోవడం, 'ఒరేయ్... అరగుండూ' అంటూ తన అసిస్టెంట్ పాత్రని పోషించిన బ్రహ్మానందంకు కోపం తెప్పించే సన్నివేశాలూ... ఇవన్నీ ఎప్పుడు గుర్తొచ్చినా కోట నటవిశ్వరూపం కళ్ల ముందు కదలాడుతుంది. 'ప్రతిఘటన'లో మినిస్టర్ కాశయ్య పాత్రలో 'హలో తమ్మీ... నేను మినిస్టర్ కాశయ్యను మాట్లాడతాండ' అంటూ తెలంగాణ యాసతో పాత్రని రక్తికట్టించారు. 'శత్రువు', 'గణేష్', 'రెండిళ్ల పూజారి' తదితర చిత్రాల్లోని పాత్రలే అందుకు సాక్ష్యం. థ్యాంక్స్... అనే ఊతపదం ఎక్కువగా చెబుతూ 'శత్రువు' సినిమాలో కోట పోషించిన విలన్ పాత్రలో కోట కనిపించే తీరే భయపెడుతుంది. 'గాయం' సినిమాలో గురు నారాయణగా మరోసారి తెలంగాణ యాసలో మాట్లాడుతూ అదరగొట్టారు కోట. 'శివ', 'ఆమె', 'రెడీ', 'అత్తారింటికి దారేది' సినిమాల్లో రాయలసీమ యాస మాట్లాడుతూ విలనిజం పండించారు. తెలంగాణ, రాయలసీమ, ఉత్తరాంధ్ర, గోదావరి... ఇలా ప్రతి యాస అలవోకగా, పక్కా ప్రామాణికంగా పలికి పాత్రలకి జీవం పోశారు. సాధారణమైన మాటని కూడా తనదైన విరుపుతో చెప్పడం కోట ప్రత్యేక శైలి. 'గబ్బర్‌సింగ్' సినిమాలో కథానాయిక శ్రుతిహాసన్‌కు తండ్రిగా నటించారు. మందు బాబులం... అంటూ ఇందులో పాటని స్వయంగా ఆలపించారు కోట శ్రీనివాసరావు. 'మనీ', 'మనీ మనీ' సినిమాల్లోనూ వచ్చీ రాని ఆంగ్లం మాట్లాడుతూ హాస్యం పండించారు కోట. భద్రం బీ కేర్‌ఫుల్ బ్రదరూ... అంటూ 'మనీ' సినిమాలో ఆడిపాడారు కోట. తెలుగు చిత్రసీమలో ఎంతో మంది అగ్రతారలతో కలిసి పని చేసిన కోట శ్రీనివాసరావు.. ప్రముఖ నటుడు ఎన్టీఆర్‌తో ఒక్కసారి కూడా కలిసి నటించలేక పోయారు. అది తన దురదృష్టమని ఎన్నో సందర్భాల్లో వాపోయారు కోట. ఎన్టీఆర్ చివరి చిత్రం 'మేజర్ చంద్రకాంత్'లో నటించే అవకాశం వచ్చినప్పటికీ అనివార్య కారణాల వల్ల అది చేజారిపోయినట్లు– ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు.సినిమా రంగంలో కొన్ని కలయికలకు ఉండే క్రేజే వేరు. అలాంటి కలయికే కోట శ్రీనివాసరావు – బాబూ మోహన్‌లది. వీళ్లు ఇద్దరూ కలిసి తెరపై కనిపించారంటే ఆ సినిమా హిట్టే అని నమ్మేంతగా ఈ కలయిక ప్రభావం చూపించింది. 'బొబ్బిలిరాజా', 'మామగారు' నుంచి ఈ జోడీ విజృంభించింది. కోట శ్రీనివాసరావు తెలుగుతోపాటు–, హిందీ, తమిళ, కన్నడ, మలయాళం భాషల్లోనూ నటించారు.



# వెలుతురు

రాష్ట్రీయం । జాతీయం

https://epaper.velthuru.com

మంగళవారం 15 జూలై 2025


## ఢిల్లీలోని పలు పాఠశాలలకు బాంబు బెదిరింపులు

**- అప్రమత్తమైన పోలీసులు తనిఖీలు**



**న్యూఢిల్లీ,జూలై14( వెలుతురు):**
దేశంలో బాంబు బెదిరింపులు తమాషాగా మారాయి. ఢిల్లీలోని పలు పాఠశాలలకు సోమవారం ఉదయం ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఆయా పాఠశాలల్లో తనిఖీలు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఢిల్లీలోని చాణక్యపురిలో గల నేవీ స్కూల్, ద్వారక ప్రాంతంలోని సీఆర్‌పీఎఫ్ పాఠశాలకు సోమవారం ఉదయం బాంబు బెదిరింపులు వచ్చాయి. రెండు పాఠశాలలకు ఫోన్ చేసిన ఆగంతకులు స్కూల్స్ ఆవరణలో బాంబులు పెట్టినట్లు- బెదిరించారు. దీంతో అప్రమత్తమైన పాఠశాలల యాజమాన్యాలు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన ఢిల్లీ పోలీసులు రెండు పాఠశాలల్లోనూ తనిఖీలు చేపట్టారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సాయంతో క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు- పోలీసులు వెల్లడించారు

## హాస్టల్ బిల్డింగ్ నుంచి దూకి విద్యార్థి ఆత్మహత్య



**యాదాద్రి భువనగిరి,జూలై14( వెలుతురు):**
బిసి బాలికల హాస్టల్ బిల్డింగ్ పై నుండి దూకి ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలో చోటు చేసుకుంది. మహబూబ్‌నగర్‌కు చెందిన సంధ్యను ఆమె తల్లిదండ్రులు.. ఆదివారం తూప్రాన్‌పేటలోని జ్యోతిబాపూలే హాస్టల్‌లో చేర్పించారు. విద్యార్థినికి హాస్టల్‌లో ఉండటం ఇష్టంలేకపోయిన సర్దిచెప్పి బలవంతంగా హాస్టల్‌లో చేర్పించి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. దీంతో హాస్టల్ నాలుగో అంతస్తు నుండి దూకి సంధ్య ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. ప్రస్తుతం సంధ్య ఐదవ తరగతి చదువుతున్నట్లు తెలుస్తోంది. సమాచార అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్లలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు ఆరా తీస్తున్నారు.

## సినిమా షూటింగ్‌లో అపశృతి


**- స్టంట్ మాస్టర్ రాజు మృతి**



**చెన్నై,జూలై14( వెలుతురు):**
తమిళ సినీ పరిశ్రమలో విషాదం చోటు- చేసుకుంది. ఓ సినిమా షూటింగ్‌లో భాగంగా భారీ యాక్షన్ సీన్ చిత్రీకరణలో స్టంట్ మ్యాన్ ఎస్ఎమ్ రాజు ప్రాణాలు కోల్పోయారు. పా రంజిత్ దర్శకత్వంలో ఆర్య నటిస్తున్న 'వెట్టువమ్' సినిమా షూటింగ్‌లో ఈ ప్రమాదం జరిగింది. ఆదివారం కారు స్టంట్ చేస్తున్న సమయంలో రాజు గుండెపోటుకు గురయ్యారు. వెంటనే రాజుని వెంటనే ఆస్పత్రికి తరలించారు. కానీ, అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. రాజు మృతికి తమిళ చిత్ర పరిశ్రమలోని పలువురు నటులు సంతాపం తెలియజేశారు. ఆయనతో కలిసి పలు చిత్రాల్లో కలిసి పని చేసిన హీరో విశాల్.. రాజు మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాజు కుటుంబానికి తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మరో స్టంట్ మాస్టర్ సిల్వ కూడా రాజు మరణానికి సానుభూతి తెలియజేశారు. కారు జంపింగ్ స్టంట్స్ చేయడంలో రాజు తర్వాతే ఎవరైనా అని.. ఆయన మరణం స్టంట్ యూనియన్‌తో పాటు- చిత్ర పరిశ్రమకు తీరని లోటని అన్నారు.

## పాతబస్తీ పాడుబడ్డ ఇంట్లో అస్థిపంజరం కలకలం

**- దర్యాప్తు చేపట్టన పోలీసులు**



**హైదరాబాద్,జూలై14( వెలుతురు):**
నగరంలోని ఓ ఇంట్లో మనిషి అస్థిపంజరం ఉండటం కలకలం రేపింది. హబీబ్‌నగర్ పీఎస్ పరిధిలోని నాంపల్లి మార్కెట్ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇంటి నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో సౌత్ వెస్ట్‌జోన్ డీసీపీ చంద్రమోహన్ ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. ఏడేళ్లుగా ఆ ఇంటిలో ఎవరూ లేరని.. యజమాని విదేశాల్లో ఉన్నారని స్థానికులు తెలిపారు. అస్థిపంజరం ఎవరిదనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. క్లూస్‌టీమ్ అక్కడికి చేరుకుని ఆధారాలు సేకరించింది. ఇటీవల ఓ యువకుడు శిథిలావస్థలో ఉన్న ఆ ఇంటిలోకి వెళ్లినట్లు సమాచారం. లోపల అస్థిపంజరాన్ని వీడియోలో రికార్డు చేశాడని.. అది వైరల్ కావడంతో యువకుడిని పోలీసులు విచారించినట్లు తెలిసింది. క్రికెట్ బాల్ ఆ ఇంట్లో పడటంతో తీసుకునేందుకు వెళ్లానని యువకుడు తెలిపినట్లు సమాచారం.

# చంద్రబాబు వయసుపై పేర్ని వ్యాఖ్యల దుమారం

**- తీవ్ర అసహనంలో వైకాపా నేతలు**

**- రాజకీయ దురుద్దేశ్యంతో కూడుకున్నవి**

**- కుట్రలు చేసే కు సంస్కృతి వారిది**

**- మాజీమంత్రి యనమల రామకృష్ణుడు విమర్శలు**

**అమరావతి,జూలై14( వెలుతురు):**
సీఎం చంద్రబాబునాయుడపై పై వైసీపీ నేతలు చేసిన వ్యాఖ్యల వెనుక కుట్ర ఉందని టీడీపీ సీనియర్ నేత యనమల రామకృష్ణుడు ఆరోపించారు. చంద్రబాబు సీఎంగా ఉన్నంత కాలం తాను అధికారంలోకి రాలేనని జగన్ ఆందోళనగా ఉన్నారని పేర్కొన్నారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి , వైసీపీ నేతల వ్యాఖ్యలపై యనమల తీవ్రస్థాయిలో మండిపడ్డారు. చంద్రబాబు వయస్సు 76 సంవత్సరాలు అని.. ఆయన ఎన్ని రోజులు బతుకుతారని.. ఎన్ని రోజులు సీఎంగా కొనసాగుతారంటూ మాజీ మంత్రి పేర్ని నాని చేసిన వ్యాఖ్యలపై యనమల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో జగన్, వైసీపీ నేతలు తీవ్ర అసహనంలో ఉన్నారని తెలుస్తోందని అన్నారు. అందువల్లనే రాష్ట్రంలో గందరగోళం సృష్టించేందుకు చంద్రబాబు లేదా



టీడీపీ నేతలపై వైసీపీ శ్రేణులు దాడులకు ప్రయత్నించే అవకాశం అనుమానం వ్యక్తం చేశారు. రాజకీయ ప్రత్యర్థులను తొలగించడం వైఎస్ కుటుంబానికి కొత్త కాదని తెలిపారు. తనకు సీఎం పదవి ఇవ్వలేదన్న అక్కసుతో రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి హయాంలలో జగన్ క్రూర రాజకీయాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. అధికారం కోసం వైఎస్ కూడా తన హయాంలో హైదరాబాద్ పాతబస్తీలో కల్లోలం సృష్టించారని గుర్తుచేశారు. కాంగ్రెస్ నేతలు పీవీ నరసింహారావు, నేదురుమల్లి, విజయభాస్కర్ రెడ్డి వంటి వారిని వైఎస్ రాజకీయ వేధింపులకు గురి చేశారని ఆరోపించారు. వైఎస్, జగన్ రాజకీయాల కోసం, అధికార పీఠం కోసం రాష్ట్రాన్ని నాశనం చేశారని మండిపడ్డారు. తనపై ఉన్న 11 క్రిమినల్ కేసులతో జైలులో ఉన్న సమయంలో సహాయం చేసిన తల్లి విజయమ్మ, సోదరి షర్మిలను కూడా జగన్ రాజకీయంగా అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు. తల్లి, చెల్లిని కూడా రాజకీయంగా తొలగించాలన్న కుట్రలకు పాల్పడుతున్నారని విమర్శించారు. జగన్ జైలులో ఉన్న సమయంలో అతని కోసం కష్టపడినప్పటికీ వారికి వ్యతిరేకంగా తన స్వప్రయోజనాల కోసం జగన్ ఎంతకైనా తెగిస్తారని యనమల రామకృష్ణుడు దుయ్యబట్టారు. వైకాపా నేతలు చేసిన వ్యాఖ్యలు అమానుషమైనవి, నేరపూరితమైనవి. రాజకీయంగా తీవ్ర నిరాశలో ఉన్న ఆ పార్టీ నేతలు ఈ తరహా వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాడలేకే ఆ పార్టీ దాడులకు ప్రేరేపిస్తూ.. అశాంతి సృష్టించేందుకు ప్రయత్నాలు చేస్తోందని యనమల మండిపడ్డారు.

# కాలంకాదు..కాంగ్రెస్ కాటేస్తోంది

**- కాళేశ్వరం ఎత్తిపోతలపై తీవ్రనిర్లక్ష్యం**

**- రైతులు ప్రశ్నిస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం**

**- ఎక్స్ వేదికగా కెటిఆర్ ఘాట విమర్శలు**

**హైదరాబాద్,జూలై14( వెలుతురు):**
కాళేశ్వరం నీళ్లను ఎత్తిపోయకుండా చేసిన సర్కార్ నిర్లక్ష్యం వల్ల కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు పారుతున్నాయని బిఆర్ఎస్ నేత కెటిఆర్ మండిపడ్డారు. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో వ్యవసాయాన్ని దండగ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో వచ్చిన నీళ్లు.. కాంగ్రెస్ పాలనలో ఎందుకు రావడం లేదని రైతులే ప్రశ్నిస్తున్నారన్నారు. రైతులకు కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని కేటీఆర్ ట్వీట్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై మరోసారి కేటీఆర్ ఫైర్ అయ్యారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా మాజీ మంత్రి స్పందిస్తూ.. 'కాలం కాటేయడం లేదు.. కాంగ్రెస్ ప్రభుత్వం కాటేస్తున్నది. కరువు కాటేయడం లేదు.. కాలువల్లో నీళ్లు వారించకుండా కాంగ్రెస్ కాటేస్తున్నది. కాళేశ్వరం నీళ్లను ఎత్తిపోయకుండా కక్షగట్టిన సర్కార్ నిర్లక్షయం మూలంగా



కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు పారుతున్నాయి. అద్దాలమేడలో ఊరేగుతున్న అబద్దాల కాంగ్రెస్ మూలంగా అంధకారంలో తెలంగాణ రైతన్న ఆందోళన చెందుతున్నాడు. దశాబ్దాల పాలనలో దండగ చేసిన వ్యవసాయాన్ని దశాబ్ద బీఆర్ఎస్ పాలనలో పండగ చేస్తే .. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో తిరిగి దండగ చేశారు. కానీ పండగల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఊరేగుతున్నది. బీఆర్ఎస్ పాలనలో వచ్చిన కాళేశ్వరం నీళ్లు.. కాంగ్రెస్ పాలనలో ఎందుకు రావడం లేదని రైతన్నలు ప్రశ్నిస్తున్నారు. దాదాపు ఆరువందల మీటర్ల ఎత్తున ఎగిసిన కాళేశ్వరం నీళ్లు సుమారు 450 కిలోమీటర్ల దూరం ప్రయాణించి సూర్యాపేట జిల్లాలోని పెన్‌పహాడ్ మండలంలో రావిచెరువు వరకు చేరి రైతుల పొలాలను తడిపిన నీళ్లు నేడెందుకు పారడం లేదని రైతన్నలు ప్రశ్నిస్తున్నారు. శ్రీరాంసాగర్ కింద 2001లో పూర్తయిన కాకతీయ వరద కాలువ 22 ఏళ్ల తర్వాత కాళేశ్వరం ఎత్తిపోతల మూలంగా 153 కిలోమీటర్లు ప్రయాణించి చివరి ఆయకట్టు-కు చేరాయి. కానీ నేడు మేడిగడ్డ మరమ్మతులు చేయకుండా, కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి నీళ్లు ఎత్తిపోసి సాగునీరు ఇచ్చే అవకాశం ఉన్నా, కాంగ్రెస్ సర్కార్ ఉద్దేశపూర్వక నిర్లక్ష్యంతో అటువైపు కన్నెత్తి చూడడం లేదు. వ్యవసాయంపై కక్షగట్టిన కాంగ్రెస్ సర్కార్ రైతన్నలకు శిక్ష వేస్తున్నది. కాంగ్రెస్ కుట్రలను చేధిస్తాం. తెలంగాణ రైతన్నలను కాపాడుకునేందుకు నిరంతరం పోరాడతాం' అంటూ కేటీఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# ఇంజనీరింగ్ కార్మికుల రాష్ట్ర వ్యాప్త సమ్మె

**- సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్**

**గుంటూరు,జూలై14( వెలుతురు):**
ఇంజనీరింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం సానుభూతి మాటలతో గందరగోళపరుస్తుందని వెంటనే సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం స్పందించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కే ఉమా మహేశ్వర రావు అన్నారు. ఇంజనీరింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా సోమవారం మంగళగిరి కార్పొరేషన్ ఎదుట గల సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ దృష్టికి అనేక పర్యాయములు తీసుకువెళ్లడం జరిగిందని అన్నారు. సమ్మె ప్రారంభించగానే పరిష్కరిస్తామని మాటలు చెప్పడం కాదని వెంటనే ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కొన్ని చోట్ల అధికారులు ఇంజనీరింగ్ కార్మికులను బెదిరిస్తున్నారని, బెదిరిస్తే బెదిరిపోయే కార్మికులు కాదని ఆయన అన్నారు. బెదిరింపులు ఆపేసి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని కోరారు. గత ప్రభుత్వంలో, కూటమి ప్రభుత్వ హయాంలో అనేకసార్లు శాంతియుతంగా నిరసనలు తెలియజేసి, ధర్నాల రూపంలో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని అన్నారు. అయినా



ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రావడంలేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు చేస్తున్న సమ్మెకు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని అన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పినప్పటికీ అమలు చేయడం లేదని విమర్శించారు. నెలకు 13 వేల రూపాయలతో ఎలా జీవనం కొనసాగిస్తారని అన్నారు. వెంటనే ప్రభుత్వం వేతనాలు పెంచడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య మాట్లాడుతూ సంక్షేమ పథకాలన్నీ ఇంజనీరింగ్ కార్మికులకు వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళగిరిలో కార్మికులను బెదిరిస్తే చూస్తూ ఊరుకోమని సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదుట ప్లే కార్డులు పట్టు-కొని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మంగళగిరి పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ కార్పొరేషన్ కార్యాలయం నుండి ప్రారంభమై దేవస్థానం రోడ్డు, గాలిగోపురం మీదగా మెయిన్ బజార్, మిద్ది సెంటర్, అన్నపూర్ణ థియేటర్ మీదుగా గౌతమ్ బుద్ధ రోడ్డుకు చేరుకొని అక్కడనుండి మరల కార్పొరేషన్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. కాగా ర్యాలీని సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు వివి జవహర్లాల్, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ, ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంఎ÷-లాయిస్ యూనియన్ ఫెడరేషన్ నాయకులు ఎం శ్రీనివాసరావు, కే శ్రీనివాసరావు, వి శ్రీనివాసరావు, కే సాంబశివరావు, ఎస్ నాగరాజు, పి రాము, కేదార్నాథ్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మామిడికాయల లారీ బోల్తా

**- తొమ్మది మంది దుర్మరణం**

**- గటనపై చంద్రబాబు దిగ్భ్రాంతి**

**అన్నమయ్య జిల్లా,జూలై14( వెలుతురు):**
అన్నమయ్య జిల్లాలో అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ బోల్తా పడి తొమ్మిది మంది మృతిచెందారు. ఈ ఘటన అన్నమయ్య జిల్లాలోని రెడ్డిపల్లె చెరువుకట్టపై చోటుచేసుకుంది. రాజంపేట నుంచి రైల్వేకోడూరు మార్కెట్‌కు మామిడికాయల లోడుతో వెళ్తున్న లారీ అదుపు తప్పి చెరవుకట్టపై బోల్తా పడింది. లారీ బోల్తా పడటంతో 10 మంది కూలీలకు తీవ్రగాయాలు అయ్యాయి. క్షతగాత్రులని తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. ఆస్పత్రిలో వైద్యులు వారి పరిస్థితిని సమీక్షించి చికిత్స అందిస్తున్నారు. తొమ్మిదిమంది మృతుల్లో ఐదుగురు మహిళలు, నలుగురు పురుషులు ఉన్నారు. మృతులు సబ్బరత్న(45), చిట్టె-(25), గజ్జల లక్ష్మీదేవి (36), రాధ (39), వెంకట సుబ్బ(37) గజ్జల రమ(42), మణిచం(38), గజ్జల దర్గ(32), గజ్జల శీను(33) గుర్తించారు. మృతులు రైల్వేకోడూరు మండలం సెట్టిగుంట వాసులుగా గుర్తించారు. ఈ ఘటనతో ఆ ప్రాంతం మొత్తం విషాదకరంగా మారింది. సమాచారం అందగానే ప్రమాద



స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం అందించారు. ఈ విషయం తెలియడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం అన్నమయ్య జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అన్నమయ్య జిల్లాలో ఆదివారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పుల్లంపేట మండలం రెడ్డి చెరువు కట్టపై మామిడి లోడుతో వెళ్తున్న లారీ బోల్తా పడి 9 మంది మృత్యువాత పడటంపై విచారం వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో 9 మంది చనిపోయారని, గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందిస్తున్నామని అధికారులు సీఎంకు తెలిపారు. రాజంపేట నుంచి రైల్వే కోడూరుకు వీరు ప్రయాణిస్తున్న సమయంలో రాత్రి ఈ ప్రమాదం చోటు- చేసుకుందని అధికారులు సీఎంచంద్రబాబుకు వివరించారు. మృతులంతా రైల్వేకోడూరు సెట్టిగుంట ఎస్టీ కాలనీకి చెందిన కూలీలని తెలియడంతో సీఎం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కూలీ పనులకు వెళ్లి ఇంటికి వచ్చే సమయంలో మృత్యువాత పడటం బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గాయపడిన వారికి నాణ్యమైన వైద్య చికిత్స అందించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.


Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com